నమ్మలేని నిజాలు

భూకల్ప వృక్షం
పేదల తాళసవం
నీరా పానీయం.

జనం నేతాజీ
ఆజాద్ హింద్ దళ నేత
జైహింద్ ప్రదాత.

పాటల అల
లాహిరి లో మనసు
సంగీత వైద్యం.

పోరాట చిహ్నం
విప్లవ చేగువేరా
ఐక్యత శక్తి

తేనె మాటలు
సొరకాయ కోతలు
జిహ్వ క్రీడలు

- రేడియమ్
సెల్: 9291527757

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

తీవ్రంగా నష్టపోయి
అదానీ షేర్ల పతనం !
అదానీ గ్రూపు అభివృద్ధి
ఎటూ ఈ కథాకథనం !

ప్రపంచ కుబేరుల్లోకరు
చేసినట్టి అదానీని !
చూద్దామా చేసేస్తే
మన దేశపు ప్రధానినీ !

శ్రీనీజాలు

- కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

హైదరాబాద్ | గురువారం 16-2-2023 | RNI No.52865/93-Postal No.HQ/SD/258/2021-2023 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :29 | సంచిక: 147 | పేజీలు:6 | వెల: రూ.1/-

కొండగట్టు అంజన్నకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక పూజలు

కొండగట్టు, ఫిబ్రవరి 15: జగిత్యాల జిల్లాలోని కొండగట్టుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చేరుకున్నారు. అంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్.. కొండగట్టు సమీపంలోని నాచుపల్లి జేఎన్టీయూకు చేరుకున్నారు. అక్కడ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సీఎం కేసీఆర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అటునుంచి రోడ్డుమార్గంలో అంజన్న క్షేత్రానికి చేరుకున్నారు. ఆలయం వద్ద సీఎం కేసీఆర్‌కు పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వేదాశీర్వచనం అందించారు. అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి కొండగట్టుపై ఉన్న కోనేరు, కొత్త మ్మణి, బేతాళస్వామి ఆలయం, సీతమ్మ కన్నీటిధార, కొండలరాయుడి గుట్ట తదితర స్థలాలను పరిశీలించారు.

అనంతరం జేఎన్టీయూ సమావేశ మందిరంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఆగమశాస్త్రం ప్రకారం ఆలయంలో చేయాల్సిన మార్పులు-చేర్పులపై సమాలోచనలు జరుపుతారు. భక్తుల సౌకర్యాల పెంపు, అభివృద్ధి పనులపై ఓ నిర్ణయానికి రానున్నారు. ఇప్పటికే కొండగట్టు అభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ.100 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే.

న్యూజిలాండ్‌లో భారీ భూకంపం..!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:న్యూజిలాండ్‌కు ప్రకృతి సవాల్ విసురుతోంది. కొన్ని రోజులుగా గాబ్రియెల్ తుపానుతో న్యూజిలాండ్ గజగజ వణుకుతుంటోంది. ఇప్పుడు భూకంపం ఆ దేశాన్ని తట్టింది. బుధవారం వెల్లింగ్టన్‌లో భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై భూకంప తీవ్రత 6.1గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. పరపరము పట్టణానికి 50 కిలోమీటర్ల దూరంలో.. 76 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం గుర్తించినట్టు తెలిపారు. భూకంపం ధాటికి వెల్లింగ్టన్‌లో కొన్ని సెకన్లపాటు బలమైన ప్రకంపనలు సంభవించినట్టు పేర్కొన్నారు.

మరోవైపు న్యూజిలాండ్‌ను గత కొన్నిరోజులుగా గాబ్రియెల్ తుఫాను వణికిస్తోంది. నార్త్ ఐలాండ్, ఆక్లాండ్‌లో గాబ్రియెల్ తుఫాన్ బీభత్సం సృష్టిస్తోంది. దేశ పర్వతాలకు భారీ వర్షాలు కురుస్తున్నాయి. తుఫాను ధాటికి భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలమట్టమయ్యాయి. వేలాది ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు రికార్డుస్థాయిలో కురుస్తున్న వర్షాలు, వరదలతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. వరద ఉధృతికి ఓ బ్రిడ్జి కొట్టుకుపోయింది. జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. దీంతో న్యూజిలాండ్ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది.

బస్తీ దవాఖానలు కావవి.. దోస్తీ దవాఖానలు : మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, ఫిబ్రవరి 15: ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానలు స్థానికులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని రాష్ట్ర ఆర్థిక, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రజలకు అందుబాటులో నెలకొల్పిన బస్తీ దవాఖానలు నేడు దోస్తీ దవాఖానలుగా మారాయని అభివర్ణించారు. సిద్దిపేట పట్టణం16వ వార్డ్ ఇందిరమ్మ కాలనీలో బుధవారం బస్తీ దవాఖాన ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. సిద్దిపేటలో పాలియేటివ్ కేర్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. బస్తీ దవాఖానాల వల్ల పేద ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. ఈ దవాఖానాలలో 158రకాల మందులు ఇచ్చి, 57 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని వెల్లడించారు. త్వరలోనే 137 రకాల పరీక్షలు కూడా నిర్వహిస్తారని తెలిపారు. వైద్యుల సలహా మేరకు మందులు వాడితే దీర్ఘకాలిక రోగాల బారిన పడకుండా ఉండవచ్చని సూచించారు. హైదరాబాద్ లో 354 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. సిద్దిపేట లో 5 బస్తీ దవాఖాన లు ఉన్నాయని అన్నారు. పేదలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోవద్దని , ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీపీ,షుగర్ రోగులకు ఎన్ సీడీ కిట్ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జడ్పీ చైర్మన్ రోజా శర్మ తదితరులు పాల్గొన్నారు.

కూకట్ పల్లిలో క్రిప్టో కరెన్సీ పేరుతో భారీ మోసం

హైదరాబాద్, ఫిబ్రవరి 15:క్రిప్టో కరెన్సీ పేరుతో హైదరాబాద్ కూకట్ పల్లిలో జరిగింది. XCSPL పేరుతో వెలిసిన కంపెనీ కోట్లాది రూపాయలు దండుకుంది. లక్ష పెట్టుబడితో 3 నెలల్లో 4 లక్షల లాభం అంటూ ఎరవేసి డబ్బులు తీసుకుంది. నాలుగు రెట్లు లాభమంటూ ఒక్కొక్కరి నుంచి లక్ష నుంచి 10 లక్షల వరకు వసూలు చేసింది. అప్పు చేసి, లోన్ తీసుకొని, క్రెడిట్ కార్డులు వాడి బాధితులు పెట్టుబడి పెట్టారు. అయితే రోజులు గడుస్తున్నా లాభాలు రాకపోవడంతో బాధితుల్లో అనుమానం మొదలైంది. ఇదిగో అదిగో అంటూ నెట్టుకొస్తుండడంతో నిలదీశారు. దీంతో గొడవ పెద్దదైంది. మీడియా చెవిన పడింది. దీనిపై వివరాలు అడిగితే XCSPL కంపెనీ నిర్వాహకులు సరిగ్గా స్పందించడం లేదు.

కేసు ఫైల్ అయిందని తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఉద్యోగాల పేరుతో ముందు వల వేశారు. కొందరు నిరుద్యోగులను చేర్చుకున్నారు. వారి చేత పెట్టుబడి పెట్టించారు. పనిచేస్తున్న కంపెనీ కావడం.. డబ్బులు నాలుగు రెట్లు ఇస్తామని చెప్పడంతో ఇన్వెస్ట్ చేశారు ఉద్యోగులు. అక్కడి నుంచి వారికి పరిచయం ఉన్న వారి చేత కూడా పెట్టుబడి పెట్టించారు. తమ ఉద్యోగానికి ఏం ఇబ్బంది వస్తుందోనని నిర్వాహకులు చెప్పినట్టే వారికి తెలిసిన వారి చేత డబ్బులు ఇప్పించారు. కానీ, ఎంతకీ డబ్బులు తిరిగి రాకపోవడంతో మోసపోయామని గ్రహించి మీడియా ముందుకొచ్చారు బాధితులు. ఈ ఘటనను చూస్తుంటే అచ్చం స్టాలిన్ సినిమాలో ఉన్నట్లు కనిపిస్తోంది. నువ్వో ముగ్గురికి సాయం చేయి.. వాళ్లని తలా ముగ్గురికి హెల్ప్ చేయమని చెప్పు.. స్టాలిన్ సినిమాకు సంబంధించిన ఈ ఐడియా అప్పట్లో కొత్తగా అనిపించింది. సినిమా యావరేజ్ గా ఆడినా.. కాన్సెప్ట్ కు అంతా కనెక్ట్ అయ్యారు. అయితే.. కొందరు కేటుగాళ్లు దీన్నే స్ఫూర్తిగా తీసుకుని ఇలా మోసాలకు పాల్పడుతున్నారు.

రైతుల వృద్ధికి డీలర్లు కృషి చేయాలి : పెద్దపల్లి కలెక్టర్ సంగీత

కరీంనగర్, ఫిబ్రవరి 15: (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో ఉన్న విత్తన, ఎరువుల, క్రిమి సంహారక డీలర్లు రైతులకు నాణ్యమైన సలహాలందించి వారి వృద్ధి కోసం తమవంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్ డీలర్స్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి డీఏఈఎస్ఐ కోర్సును లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డీఏఈఎస్ఐ కోర్సులో కనీసం 10 ప్రామాణిక పరీక్షలకు హాజరైన ప్రాక్టీస్ చేసే ఇన్‌పుట్ డీలర్‌లందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లాలోని 341 మంది డీలర్లలో 170 మంది డిప్లొమా కోర్సు కోసం దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ప్రస్తుత సంవత్సరం 80 మంది డీలర్లను ఎంపిక చేసి 48 వారాలపాటు ప్రత్యేక శిక్షణ అందిస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులను పారా ఎక్స్‌టెన్షన్ నిపుణులుగా మార్చడం ద్వారా క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న రోజువారీ సమస్యలను పరిష్కరించడమే కార్యక్రమ ఉద్దేశ్యమన్నారు. 2022-23 సంవత్సరానికి జిల్లాలో 80 మంది ఇన్‌పుట్ డీలర్లకు శిక్షణ ఇచ్చే కార్యక్రమంలో ఏటీ-ఎంఏ, పెద్దపల్లి, కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా నోడల్ అధికారులుగా ఉంటారన్నారు.

పరీక్షా కేంద్రాల్లో చాట్‌జీపీటీ వాడితే కఠిన చర్యలు: విద్యార్థులకు సీబీఎస్ఈ వార్నింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: ప్రస్తుతం జరుగుతున్న పది, పన్నెండో తరగతి పరీక్షల్లో ఏఐ ఆధారిత చాట్‌జీపీటీని వాడితే కఠిన చర్యలు చేపడతామని విద్యార్థులను సీబీఎస్ఈ హెచ్చరించింది. ఈ వైరల్ చాట్‌బాట్ సంక్లిష్ట ప్రశ్నలకు సైతం క్షణాల్లో సమాధానాలు ఇస్తోంది. ఏఐ ఆధారిత చాట్‌జీపీటీ కూడా గణాంక సమస్యలను ఇట్టే పరిష్కరిస్తోంది. పది, పన్నెండో తరగతి విద్యార్థులకు సీబీఎస్ఈ బోర్డు పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాల వాడకాన్ని బోర్డు ఇప్పటికే నిషేధించింది. తాజాగా పరీక్షా కేంద్రాల్లో చాట్‌జీపీటీ వాడకాన్ని నిషేధించింది. సీబీఎస్ఈ నిర్వహించే పది, పన్నెండో తరగతి పరీక్షల్లో కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే చాట్‌జీపీటీని నిషేధించామని సీబీఎస్ఈ అధికారులు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్, చాట్‌జీపీటీ, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని బోర్డు ఓ ప్రకటనలో పేర్కొంది.

బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయం: మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్గొండ, ఫిబ్రవరి 15: తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగాయని వెల్లడించారు.

దేశం,రాష్ట్రాలలో నెలకొన్న తాజా పరిస్థితిపై సీఎం కేసీఆర్ చేసిన ప్రసంగం సామాన్య ప్రజలకు అర్థం అయ్యే విధంగా ఉందని వివరించారు.దేశ ఆర్థిక పరిస్థితులు బాగుపడాలి. వ్యవసాయ రంగం పునర్జీవం పొందాలని లక్ష్యంతో ముందుకుసాగుతున్న కేసీఆర్ వెంట దేశ ప్రజలు నడవాలని భావిస్తున్నారని అన్నారు. తెలంగాణ భవిష్యత్ మొత్తం కేసీఆర్, బీఆర్ఎస్ చేతిలో మాత్రమే సురక్షితంగా ఉంటుందని తెలిపారు.

తెలంగాణలో ముందస్తు ఎన్నికలు రావని రాజకీయ అనుభవంతో చెబుతున్నానని మండలి చైర్మన్ వెల్లడించారు. మునుగోడు ఉప ఎన్నికల మాదిరిగానే భవిష్యత్తులోనూ వామపక్షాలతో పొత్తు ఉంటుందని భావిస్తున్నానని స్పష్టం చేశారు.పార్టీ నిర్ణయం ప్రకారమే కుమారుడు గుత్తా అమిత్ పొలిటికల్ స్టెప్ ఉంటుందని తేల్చి చెప్పారు.టికెట్ల కేటాయింపు లో సర్వేల ప్రకారమే కేసీఅర్ నిర్ణయం ఉండొచ్చని అభిప్రాయ పడ్డారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పనిచేస్తుంది తప్పా సామాన్య ప్రజలకు ఒరిగబెట్టిందేమి లేదని విమర్శించారు.

'ఆదాని లాంటి వారు ప్రభుత్వ సంస్థలను ముంచుతున్నారు. ఇది దేశానికి మంచిది కాదు.బీబీసీ లాంటి అంతర్జాతీయ మీడియా సంస్థపైన ఐటీ దాడులు దేశ ప్రతిష్టకు మంచిది కాదని' అన్నారు.గతంలోనూ భోఫోర్స్, రాఫెల్ లాంటి కుంభకోణాలు జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థలే బయట పెట్టాయి. మీడియాపై కుట్రలు, కుతంత్రాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వెల్లడించారు. బండి సంజయ్ చేసిన దండుపాళ్యం వ్యాఖ్యలు వారికే వర్తిస్తాయని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎప్పుడూ ఏం మాట్లాడుతాడో ఆయనకే తెలియదని, ఆయన వ్యాఖ్యలు పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.హాంగ్ వస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

తెలంగాణ 'పది' విద్యార్థులకు శుభవార్త.. నేటి నుంచి స్నాక్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 15:తెలంగాణలోని టెన్త్ విద్యార్థులకు అదిరిపోయే శుభవార్త చెప్పింది కేసీఆర్ ప్రభుత్వం. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతూ స్పెషల్ క్లాసులకు హాజరవుతున్న విద్యార్థులకు స్నాక్స్ అందించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఇవాళ్టి నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు వాటిని ఇచ్చేందుకు ఏకంగా రూ.10 కోట్లు మంజూరు చేసింది విద్యాశాఖ. ఉదయం 8 గంటలకు స్కూలుకు వచ్చి ఇళ్లకు వెళ్లేసరికి విద్యార్థులకు రాత్రి 7 గంటల నుంచి 8 గంటలు అవుతున్న నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం అందుతుంది. ఇక ఈ స్నాక్స్ కోసం? ఒక విద్యార్థికి 15 రూపాయల చొప్పున ఖర్చు చేస్తుంది ప్రభుత్వం.

సాహిత్యంతోనే సామాజిక పరివర్తన- టీఎస్‌పీఎస్సీ చైర్మన్ బి. జనార్ధన్ రెడ్డి

తెలుగు వర్సిటీ సాహితీ పురస్కార గ్రహీతలతో టీఎస్‌పీఎస్ చైర్మన్ బి. జనార్ధన్ రెడ్డి, ఆచార్య తంగెడ కిషన్‌రావు తదితరులు.

వ్యక్తిగత, సామాజిక పరివర్తనకు సాహిత్యం ప్రేరణగా నిలుస్తుందని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (టీఎస్‌పీఎస్సీ) చైర్మన్ బి. జనార్ధన్ రెడ్డి అన్నారు. సాహిత్యానికి ప్రజలు బ్రహ్మరథం పట్టే రోజులు త్వరలోనే వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం జరిగిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2020 సాహితీ పురస్కారాల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వర్సిటీ వీసీ తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పురస్కారానికి ఎంపికైన 11 మందిని సత్కరించారు. కుంతీపురం కౌండిన్య తిలక్ (పద్యకవిత), వద్దె ముద్దంగుల ఎల్లన్న (గేయ కవిత), పుప్పాల కృష్ణమూర్తి (బాలసాహిత్యం), జి. వెంకటకృష్ణ (కథ), నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్ (నవల), సంగిశెట్టి శ్రీనివాస్ (సాహిత్య విమర్శ), అద్దేపల్లి భరత్ కుమార్ (నాటకం), ఎఎం అయోధ్యా రెడ్డి (అనువాదం), పి. భాస్కరయోగి (వచన రచన), మందరపు హైమావతి (రచయిత్రి ఉత్తమ గ్రంథం), తెలుగు వర్సిటీ సాహితీ పురస్కారం-2020 స్వీకరించారు.



విదేశీ విద్యాలయాలకు ఎంట్రీ ప్రమాదకరం

(సి హెచ్ ప్రతాప్ ,95508 51075)

దేశంలో పలు విశ్వవిద్యాలయాలలో ఉన్నత స్థాయి ప్రమాణాలు పాటించేవి వున్నాయి. ఇక్కడి నుండి డిగ్రీ, పి జి చేసినవారు ప్రపంచవ్యాప్తంగా పలు ప్రఖ్యాత సంస్థలలో ప్రధాన కార్యనిర్వహణాధికారులుగా నియమితులు అవుతూనే ఉన్నారు. ఈ రోజున అమెరికాలోని ప్రముఖ ఐ టి సంస్థలలో అత్యున్నత స్థానాలలో మన భారతీయులే వున్నారు. అయితే మన విశ్వవిద్యాలయాలలో అధిక సాతం మార్కులు, పెర్సెంటీజిలపైనే దృష్టి కేంద్రీకరిస్తూ, ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత ఉద్యోగాలను అందిపుచ్చుకునే స్థాయికి సరిపడిన విద్యా ప్రమాణాలను నెలకొల్పకపోవడం వలన ఉన్నత విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులలో 75 శాతం విదేశీ విద్య మీద మక్కువ పడుతున్నారు. ప్రమాణాలను పెంచడంతోపాటు పోటీతత్వం పెంపొందించడంలో మన విద్యాలయాలు విఫలమయ్యాయని, నేడు లక్షల సంఖ్యలో ఉద్యోగావకాశాలను సృష్టిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, మెషిన్ లెర్నింగ్, కోడింగ్ వంటి అంశాల్లో మన విద్యాలయాలలో అధమ స్థాయి ప్రమాణాలు వున్నాయని భారతీయ పరిశ్రమల సమాఖ్య ఇటీవల స్వయంగా ప్రకటించింది.

పాఠ్య ప్రణాళికలు మార్కెట్‌కు అనుగుణంగా తీర్చి దిద్దకుండా దేశంలో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు విదేశీ సంస్థలను నేరుగా అనుమతిస్తే పోతుంది కదా అన్న ఆలోచన కోణం ఆత్మహత్యా సదృశ్యం అని స్వయంగా విద్యావేత్తలే ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం 2014 వ సంవత్సరంలో విదేశీ విద్యకు గేటు బార్లా తెరిచిన తర్వాత కొన్ని విదేశీ విశ్వ విద్యాలయాలు మన దేశంలోకి ప్రవేశించి ఇప్పటికే పాక్షికంగా మనదేశంలో పని చేయడం ప్రారంభించాయి. ఇవి మన విశ్వవిద్యాలయాలతో అనుసంధానం చేసుకొని కొంతకాలం మన దేశంలోనూ, మరికొంతకాలం విదేశాల్లోనూ చదివితే విదేశీ విశ్వ విద్యాలయంలో చదివినట్టే లెక్క కింద పరిగణిస్తున్నాయి. కొత్తగా రూపొందించిన నిబంధనల ప్రకారం విదేశీ విశ్వవిద్యాలయాలు మన విశ్వవిద్యాలయాలతో సంబంధం పెట్టుకోకుండా నేరుగా తమ శాఖలే ఏర్పాటు చేసుకోవచ్చు. యు.జి.సి రూపొందించిన ముసాయిదా నిబంధనలను త్వరలో పార్లమెంటులో ప్రతిపాదించి ఆమోదం పొందితే అది చట్టం అవుతుంది. విదేశీ విశ్వవిద్యాలయాల్లో ఎవరిని చేర్చుకోవాలి, ఎంత ఫీజు వసూలు చేయాలి, ఒక వేళ ఉపకార వేతనాలు ఏమైనా అందజేయాలనుకుంటే ఆ మొత్తం ఎంత అన్న విషయాన్ని నిర్ణయించడానికి విదేశీ విశ్వవిద్యాలయాలకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. సకల వ్యవహారాల్లో మన నిబంధనలు దాదాపుగా విదేశీ విశ్వవిద్యాలయాలకు వర్తించవు. అధ్యాపకుల నియామకానికి సైతం ఈ విదేశీ సంస్థలు తమ కొలమానాలను నిర్ణయించుకోవచ్చు. ఆ అధ్యాపకుల విద్యార్హత, వేతనాలు, వారి పనిపరిస్థితులు మొదలైనవి కూడా ఆ విశ్వవిద్యాలయాల ఇష్టానుసారంగానే సాగుతాయి. ఇప్పటికే విద్య వ్యాపారం అయిపోయింది. ఉన్నత విద్య లాభార్జనకు అనువైంది కనుక విదేశీ విశ్వవిద్యాలయాలు మనదేశంలో శాఖలు ఏర్పాటు చేయడానికి ఉత్సాహం చూపు తున్నాయి. విదేశీ విద్యాసంస్థలలో రిజర్వేషన్లు, సామాజిక న్యాయం అన్న అంశాలకు స్థానం వుండదు.

నూతన జాతీయ విద్యా విధానం-2020 సిఫార్సులకు అనుగుణంగా దేశాన్ని విశ్వవిద్యాలయాల కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ఈ ముసాయిదా ప్రతిపాదనలు రూపొందించినప్పటికీ, ఇది అంతిమంగా సంపన్న వర్గాల లబ్ధికే దోహదపడుతుందని అంచనా వేయవచ్చు. అంతేకాకుండా ఏటా విదేశీ విద్య అభ్యసించడానికి భారత్ నుంచి ఐదు లక్షల మంది విదేశాలకు వెళ్తున్నారని, అందుకే దేశంలోనే విదేశీ విద్యాలయాలు ఏర్పాటైతే వారికి నివాస వ్యయం, ట్యూషన్ ఫీజు తగ్గి మరింత తక్కువ ఖర్చుతో విదేశీ విద్యని అభ్యసించగలుగుతారనే వాదన ముందుకు తెచ్చారు. అయితే వీటి ఏర్పాటులో విదేశీ విద్యా ప్రమాణాలను దేశంలో ఏర్పరిచే విద్యాసంస్థలలో ఎలా ఏర్పరుస్తారని మిలియన్ డాలర్ల ప్రశ్న. అంతేకాకుండా వీటిని ఏర్పాటు చేస్తే విద్య మరింత వ్యయంతో కూడుకున్నదిగా మారి బలహీన వర్గాలకు విద్య అందని ద్రాక్షగా పరిణమించే ప్రమాదాన్ని గుర్తించడం లేదు

15 బోగీలతో సికింద్రాబాద్ చేరిన గోదావరి ఎక్స్‌ప్రెస్

హైదరాబాద్, ఫిబ్రవరి 15: హైదరాబాద్ శివార్లలోని బీబీనగర్-ఘట్‌కేసర్ మధ్య పట్టాలు తప్పిన గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రా బాద్ చేరుకున్నది. విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వస్తున్న గోదావరి ఎక్స్‌ప్రెస్ ఘట్‌కేసర్ మండలంలోని అంకుషాపూర్ వద్ద పట్టాలు తప్పింది. రైలులోని ఎస్ 1, ఎస్ 2, ఎస్3, ఎస్4 బోగీలు పట్టాల నుంచి పక్కకు జరిగాయి. అయితే ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎలాంటి హానీ జరుగలేదు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. పట్టాలు తప్పిన బోగీలను రైలు నుంచి వేరుచేశారు. మిగిలిన 15 బోగీలతో రైలు సికింద్రాబాద్ చేరుకున్నది. సిబ్బంది మరమ్మతులు చేస్తున్నారు. బోగీలను పట్టాలపైకి ఎక్కించడానికి ప్రయత్నిస్తున్నారు.

కాగా, రైలు పట్టాలు తప్పడట ంతో పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. విశాఖప ట్నం-మహ బూబ్‌నగర్ ప్రత్యేక రైలును బీబీనగర్ స్టేషన్‌లో నిలిపివేశారు. తిరుపతి-పూర్ణా (నాందేడ్) స్పెషల్ ట్రైన్‌ను భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి రైల్వేస్టేషన్‌లో, దిబ్రూగఢ్-సికింద్రాబాద్ ప్రత్యేక రైలును భూవనగిరిలో నిలిపివేశారు.

రైలు కింద పడి ఒకరు మృతి

అమరావతి, ఫిబ్రవరి 15:రైలు కింద పడి ఒకరు మృతిచెందిన ఘటన కర్నూలు జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని మద్దికేర మండలంలోని ఎం అగ్రహారం గ్రామ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి చెందాడు. అయితే అతడు ఆత్మహత్య చేసుకున్నాడా, లేక ప్రమాదవశాత్తు మరణించాడా అనే విషయం రైల్వే పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

(ఫిబ్రవరి 16 మయాంక్ అగర్వాల్ పుట్టిన రోజు...)



-రాధశ్రీ
సెల్:9494481210

నేటినిజం
సాహితీ కెరటాలు
website: www.netinijam.com
2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 16-2-2023

నానీలు

అమ్మ మీది రాతలన్నీ
అద్భుతాలు
కదలలేని రోజుల్లో
ఆదుకుంటే చాలు.

బొడ్డుకోత
తల్లిబిడ్డను వేరు చేసినా
మనసును కోయలేదు
మట్టిలో కలిసినా.

తన మాంసపు ముద్దను
ముద్దు బిడ్డగా చెక్కుకున్న
మహా శిల్పి
అమ్మ.

-మాయకుంట్ల నారాయణరెడ్డి
9989686603

ఘంటారావం

నీడైనా నిన్ను అనుసరించేది
వెలుగు ఉన్నంతవరకే
నీనవాడైనా నిన్ను ఆశ్రయించేది
వెలుగుతూ ఉన్నవత వరకే.

నలుగురి నిందలకు మించిన
నరకమేముంది?
పదిమంది ప్రశంసలకు మించిన
పుణ్యలోకమెక్కడుంది.

అధర్మపరుడెంతటివాడైనా
ఎదిరించినవాడే మేరువు
దశకంఠుడైన రావణుడిని
ఢీకొట్టిన దిట్ట జటాయువు.



-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

వైభవంగా జరిగిన గుర్రం జాషువా స్మారక కవితల పోటీ బహుమతి ప్రదానోత్సవం

సభలో పాల్గొన్న అతిథులు.

ఈ నెల 11 వ తేదీన శనివారం ఉదయం పది గంటలకు ప్రారంభమైన సభ మధ్యాహ్నం 2.30 గం.ల వరకూ కొనసాగి ఏకబిగిన నాలుగు గంటల పైగా జరిగి సాహితీ లోకంలో ఒక మెరుపు లాంటి మరపురాని అనుభూతిని మిగిలించిన విమల సాహితీ సమితి - పాలపిట్ట నిర్వహించిన పద్మ భూషణ్ గుర్రం జాషువా గారి స్మారక కవితల పోటీ విజేతల బహుమతి ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. సభా ప్రారంభం కావించి కీలకోపన్యాసం గావించిన శ్రీ నిఖిలేశ్వర్, ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య కొలకలూరి ఇనాక్, సభాధ్యక్షత వహించిన శ్రీ బిక్కి కృష్ణ తమ సందేశంలో కవులు సమాజంలో జరిగే పరిణామాలను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలించి గమనించాలన్నారు. కవిత్వంలో పీడిత ప్రజల సానుభూతి ఉండాలని వారు సూచించారు. తమ అద్భుత ప్రసంగాలతో అతిథులు డా ఏనుగు నర్సింహా రెడ్డి, శ్రీమతి శైలజామిత్ర, ప్రొఫెసర్ కోయి కోటేశ్వరరావు, ప్రొఫెసర్ గల్లా వెంకట రత్నాకర్, శ్రీమతి కృష్ణవేణి పరాంకుశం సభికులను విశషంగా ఆకట్టుకున్నారు. ఈ సభలో ఇంకా కవి సమ్మేళనం నిర్వహించిన శ్రీ అనుముల ప్రభాకరా చారి, సభకు స్వాగతం పలికిన శ్రీ పెద్దూరి వెంకట దాసు, శుభాకాంక్షలు తెలిపిన శ్రీ రూప్ కుమార్ డబ్బీకార్ తదితరులు పాల్గొన్నారు. సభ కిక్కిరిసి నిండిపోవడం వలన కొంతమంది ప్రేక్షకులు బయట నిల్చోని సభా కార్యక్రమాలను ఉత్సాహంగా వీక్షించారు. జాషువా గారి స్మృతిలో ఏర్పాటు చేసిన ఈ సభ ఆయన ఆశయాలను పాటించాలని సమాజానికి మరోసారి సమష్టిగా పిలుపునిచ్చింది.

ఫిబ్రవరి 9 గురువారం రవీంద్రభారతిలో వంశీ ఆర్ట్ థియేటర్-శుభోదయ గ్రూప్ నిర్వహణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డా॥ కె.వి. రమణాచారిగారి 71వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రముఖ గేయ రచయిత జాతీయ కవి డా॥ సుద్దాల అశోక్‌తేజ దంపతులకు డా॥ కె.వి. రమణ జాతీయ జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేస్తున్న హైకోర్టు జడ్జి జస్టిస్ డా॥ శ్రీమతి జి. రాధారాణి, డా॥కె.వి. రమణ దంపతులు, వంశీ రామరాజు, ఆచార్య టి. కిషన్‌రావు తదితరులు.

నీవు సల్లగుండాలె

(వచన కథా కావ్యం-6)



బలిసినోనికి
పుట్టిన రోజు - సచ్చిన రోజూ పండుగనే.
పెండ్లికే కాదు,
మరుసటి రోజు విందుకు,
కార్యం రోజు పసందుకూ
కరెన్సీ కట్టలు హారతి కర్పూరంగా మారిపోతాయి.
పోతే పోనీ,
మనం పండుగ చేసుకోక పోయినా
రోజులు రోజులు గాకపోతయా?!
వాటి పని అవి చేసుకోవడం మానేస్తయా?
పైసలు లేవని బారసాల జెయ్యకుంటేనేం?
నీ ప్రేమ నింపుకున్న కోకను
బిడ్డ ఒడిగా చేసి, వాసానికి యాలాడగట్టు
దాన్ని మించిన ఉయ్యాల ఏముంటది?
సక్కగ ఊగితే సాలు!
అది వెండిదైనా, బంగారుదైనా, కట్టేదైనా
ఒకటే కదా!
పిల్లకు మన్ను పెల్ల - బంగారం తేడా తెలుస్తదా?
మెత్తగా ఊగితే మత్తుగా నిద్ర వోతది !
తెలిసిన నలుగురు మనుసులను పిలిసి
నోరు తీపి జెయ్యి.
వెయ్యిరూపాల తీపి పదార్థం బెట్టినా
తియ్యదనం లేకుంటే ఏమి లాభం?
ప్రేమతో ఒక్క బెల్లం తునుక వెట్టినా
అది కొండంత ఆనందం.
'కలిగున్నంతలో కార్యం గానిచ్చేసెయ్యి...
నేను లేనా బిడ్డా !
ఎనుకా ముందు జూసుకున్నీకె'
అంటున్న అత్తమ్మను జూసి దంగయ్యింది సరయు!
ఆనాడు కృష్ణుడు అర్జునునికి ఏం జెప్పిండో!
అది ఈనాడు ఎంత మందికి అర్థమయ్యిందో !
అర్థమైనోళ్ళు ఏ తీరుగ వాడుకుంటున్నరో...
అత్తమ్మ మాత్రం
గుత్తంగా మనసుకు వట్టిచ్చింది. తొలుసూరు బిడ్డకు
తెలిసినంతలో మంచిగ జెయ్యాలె...
తన దోస్తు ఇచ్చిన పైసలున్నయి గద!
ఇంకొగరికి చేయి సాపకుండా,
ఆపైసలే అప్పుగ దీసుకోని,
తర్వాత మిత్తితోని ముట్టజెపుత అనుకోని,
కావలసిన దినుసులన్నీ దెమ్మని
పెనిమిటికి జెపుతుంటే ఎక్కడ లేని ఆనందం
ఆమె కండ్ల నిండా ఒలికింది.
'అత్తమ్మా నీవు సల్లంగుండాలె' అని
ఎన్ని సార్లనుకున్నదో ... లెక్కలేదు?

-దోరవేటి
సెల్:9866251679

లాల్ నీల్ ఐక్యతే ఆయుధంగా ఉద్యమించాలి

అరసం 19వ రాష్ట్ర మహాసభలో డాక్టర్ కత్తి పద్మారావు

హిందూ సామ్రాజ్యవాదం, కార్పొరేట్ శక్తులు కలిసి సాగుతున్న రోజుల్లో అభ్యుదయ రచయితల సంఘం (అరసం), మరింత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలని సుప్రసిద్ధ అభ్యుదయ కవి, సాహితీవేత్త డాక్టర్ కత్తి పద్మారావు అభిప్రాయపడ్డారు. సామాజిక భావనలను, లౌకిక తత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని అణచి వేస్తూ, మను స్మృతిని పునస్థాపితం చేస్తున్న దశలో ఆ శక్తులకు వ్యతిరేకంగా లాల్ నీల్ ఐక్యత ఆయుధంగా ఉద్యమించాలని కోరారు. ప్రతి ఒకరిని సభ్యులుగా చేసుకుని, అద్భుతమైన సాహిత్యాన్ని సృష్టించాలని, సెక్యులర్ సమాజం సృష్టికి కలంధారులై గళం విప్పాలని పిలుపునిచ్చారు. అరసం 19వ రాష్ట్ర మహాసభలు, 80వ వార్షికోత్సవాలు ఆ సంస్థ ఆవిర్భవించిన గుంటూరు జిల్లా తెనాలిలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.

అరసం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ రాచపాళెం చంద్రశేఖర రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కత్తి పద్మారావు మాట్లాడుతూ కారల్ మార్క్స్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌తో పాటు జ్యోతిబాపూలేను కూడా ఆదర్శంగా తీసుకుని అభ్యుదయ, విప్లవ, సామాజిక మహోజ్వల విప్లవంగా అరసం ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ సుఖదేవ్‌సింగ్ సిర్సా మాట్లాడుతూ అభ్యుదయం గురించి ఎలుగెత్తిన గొంతులను అర్బన్ నక్సలైట్ పేరుతో నొక్కివేసే ప్రయత్నం దేశంలో జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డాక్టర్ సాయిమాధవ్ బుర్రా తన ప్రసంగంలో యువతరం రచనలను అరసం ప్రచురిస్తుందన్న భరోసా నివ్వాలని కోరారు. చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ పాలకులు అనుసరించే ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్, గౌరవాధ్యక్షురాలు డాక్టర్ పి. సంజీవమ్మ, జాతీయ కార్యదర్శి వినీత్ తివారి, ఏపీ ప్రజా నాట్యమండలి అధ్యక్షుడు పి. చంద్రానాయక్, తెలుగు యూనివర్సిటీ పూర్వ ఉప కులపతి ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, అరసం జిల్లా అధ్యక్షుడు చెరుకుమల్లి సింగారావు, ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి పాల్గొన్నారు.

సభలో ప్రసంగిస్తున్న కత్తిపద్మారావు. వేదికపై ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, చంద్రశేఖర రెడ్డి, సుఖదేవ్‌సింగ్ తదితరులు.

కత్తిపద్మారావును సత్కరిస్తున్న అతిథులు.

సమాజంలో మాతృమూర్తి స్థానం అత్యున్నతమైనది

-ఆచార్య కొలకలూరి ఇనాక్

బహుమతి గ్రహీతలతో పొత్తూరి జయలక్ష్మి, బైస దేవదాసు, కొలకలూరి ఇనాక్, వంశీరామరాజు, పొత్తూరి సుబ్బారావు, పెద్దూరి వెంకటదాసు, ఆర్.దమయంతి

సమాజంలో మాతృమూర్తి స్థానం అత్యున్నతమైనదని అటువంటి మాతృమూర్తి పేరుతో కథా రచయిత్రి ఆర్.దమయంతి సాహితీకిరణం ద్వారా కథలపోటీ నిర్వహించడం ముదావహమని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ పూర్వ ఉపాధ్యక్షులు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. ముట్లూరి కమలమ్మ ఫౌండేషన్ సాహితీకిరణం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్న కథల పోటీ విజేతలకు హైదరాబాద్ విజయనగర్ నగర్‌లోని శ్రీ శారద మ్యూజిక్ అకాడమీ హాలులో బహుమతి ప్రదానం జరిగింది. సాహితీకిరణం ద్వారా కథలపోటీ నిర్వహించి ఎంపికైన కథలన్నిటితోటి ఒక పుస్తకం ప్రచురించటం జరిగిందని ఆ పుస్తకాన్ని అప్పటి వైస్ ప్రెసిడెంట్ వెంకయ్యానాయుడుకూడా ప్రశంసించారని తన ప్రసంగంలో పేర్కొన్నారు.

సభను ప్రారంభించిన పొత్తూరి సుబ్బారావు తన ప్రసంగంలో ఈ సభలో ఉన్నవారంతా తమ మాతృమూర్తులను ఎంతగానో ఆదరించారని, ముఖ్యంగా ఆచార్య కొలకలూరి ఇనాక్ అమ్మ పేరుతో ఒక నవలను రచించారనీ, బైస దేవదాసు అమ్మ పేరుతో ఒక కవితాసంకలనాన్ని వెలువరించారని పేర్కొన్నారు.

ముట్లూరి కమలమ్మ ఫౌండేషన్ నేపధ్యం గురించి వివరిస్తున్న నిర్వాహకురాలు, గాయని ఆర్. దమయంతి, కథల విశ్లేషణ చేస్తున్న పొత్తూరి జయలక్ష్మి. వేదికపై బైస దేవదాసు, కొలకలూరి ఇనాక్

ఆచార్య కొలకలూరి ఇనాక్ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసి కథలపోటీ విజేతలను ప్రశంసించారు. సభకు అధ్యక్షత వహించిన నేటి నిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాసు తన ప్రసంగంలో మాతృ మూర్తికి ఎంత సేవ చేసినప్పటికీ అది తక్కువే అనీ, ఈ రోజుల్లో అనేక చోట్ల అమ్మను వీధుల్లోనూ వదిలిపెట్టి వెళ్ళేసంఘటనలు ఎన్నో జరుగుతున్నాయని, ఇటువంటి తరుణంలో ఆర్.దమయంతి మాతృమూర్తిని ఈ విధంగా గౌరవించటం సముచితంగా ఉందని పేర్కొన్నారు. వంశీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా॥వంశీ రామరాజు తన సంస్థ 50 సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంగా పొత్తూరి జయలక్ష్మి బహుమతి పొందిన కథలన్నిటినీ విశ్లేషించారు. పెద్దూరి వెంకటదాసు సభకు స్వాగతం పలుకగా, ఆర్.దమయంతి సభను విజయవంతం చేసిన వారందికీ ధన్యవాదాలు తెలియ జేశారు. సభకు ముందు 'అమ్మకు ఇష్టమైన పాటలు' అనే శీర్షికతో నిర్వహించిన 'సినీగాన లహరి' పలువురు గాయనీగాయకులు తమ గానాన్ని వినిపించారు.

కథల పోటీ విజేతలు డి.మహబూబ్‌బాషా, తటవర్తి నాగేశ్వరి, వాణిశ్రీ, బి. కళాగోపాల్, శింగరాజు శ్రీనివాస్‌రావు, యం. బాల గంగా ధరయ్య. ఆచంట హైమవతిలకు బహుమతులు ప్రదానం జరిగింది.

సీనియర్ పాత్రికేయుడు రామచంద్రమూర్తికి జీవన సాఫల్య పురస్కారం
కుప్పిలి పద్మకు విశిష్ట సాహితీ పురస్కారం

లోపాలను ప్రశ్నించిన వ్యక్తి.. అరుణ్‌సాగర్

విశిష్ట పురస్కారాల ప్రదాన సభలో వక్తలు

ఎప్పుడైనా, ఎక్కడైనా తన అభిప్రాయాలను నిక్కచ్చిగా చెప్పి, వ్యవస్థలోని లోపాలను ప్రశ్నించే తత్వం ఉన్న వ్యక్తి అరుణ్‌సాగర్ అని పలువురు సీనియర్ పాత్రికేయులు చెప్పారు. అరుణ్‌షాగర్ ట్రస్ట్ అధ్వర్యంలో అరుణ్‌సాగర్ విశిష్ట పురస్కారాల ప్రదాన కార్యక్రమం ఆదివారం భద్రాచలంలో జరిగింది. మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు ఎ. రామచంద్రమూర్తికి జీవన సాఫల్య పురస్కారం, ప్రముఖ కవయిత్రి, రచయిత్రి కుప్పిలి పద్మకు విశిష్ట సాహితీ పురస్కారాలను ప్రదానం చేశారు.. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ మరణం తర్వాత జీవించి ఉన్న అరుదైన వ్యక్తుల్లో అరుణ్‌సాగర్ ఒకరని, ఏడేళ్లుగా ఆయనను తలచుకుంటూనే ఉన్నామన్నారు. సీనియర్ జర్నలిస్టులకు గురువులాంటి వ్యక్తి రామచంద్రమూర్తిని అరుణ్‌సాగర్ అవార్డుతో సన్మానించుకోవడం గర్వంగా ఉందని చెప్పారు. ఆధునిక రచన, కవితా శైలికి కుప్పిలి పద్మ ఉదాహరణ అని పేర్కొన్నారు.

సీనియర్ పాత్రికేయుడు కె.రామచంద్రమూర్తి దంపతులకు, రచయిత్రి కుప్పిలి పద్మకు విశిష్ట సాహితీ పురస్కారం అందజేస్తున్న కె. శ్రీనివాస్, జూలూరి గౌరీశంకర్, కె. శ్రీనివాస్, అల్లం నారాయణ, ప్రసన్న తదితరులు

కవిత్వంలో తన తరం వాళ్లకంటే ముందే..

సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ అల్లూరి, కొమురం భీమ్ తరహాలో గిరిజన ప్రాంతమైన భద్రాచలం నుంచి వచ్చిన అరుణ్‌సాగర్ నిర్వాసిత గిరిజనుల జీవితాన్ని తన రచనల్లో చూపారనీ చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ఎదిరించేతత్వం ఈ గడ్డ నుంచే మొదలైందని, ఆనాడు భక్త రామదాసు తానీషాను ఎదిరించి రాముడిగుడి నిర్మించాడని గుర్తు చేశారు. ఈ గడ్డపై పుట్టిన అరుణ్‌సాగర్‌ది కూడా ఎదిరించి నిలిచే తత్వమని గుర్తు చేసుకున్నారు. అనంతరం సాక్షి మీడియా గ్రూప్ ఎడిటర్ వర్ధెల్లి మురళి మాట్లాడుతూ.. తన తరం జర్నలిస్టుల్లో అరుణ్‌సాగర్ అత్యంత ప్రతిభావంతుడని, అదే విధంగా కవిత్వంలో తన తరం వాళ్లకంటే ఎంతో ముందుండే వారని కొనియాడారు. తెలుగు పత్రికా రంగాన్ని ప్రజల పక్షం చేయడంలో ఏబీకే ప్రసాద్ తర్వాత పేర్కొనదగిన వ్యక్తి కె. రామచంద్ర మూర్తి అని అన్నా రు.

సాహిత్య రంగానికి కుప్పిలి పద్మ ఎంతో సేవ చేశారని చెప్పారు.

ఈ పురస్కారాన్ని స్వీకరిస్తున్న సందర్భంగా అరుణ్‌సాగర్ జ్ఞాపకాలను మరోసారి గుర్తు తెచ్చుకున్నామని రామచంద్రమూర్తి అన్నారు. అరుణ్‌షాగర్ కవితలు తన తరం, ఆ తర్వాత వారికి దిశానిర్దేశం చేస్తాయని కుప్పలి పద్మ చెప్పారు.

కార్యక్రమంలో టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మన్ ఘంటా చక్రపాణి, ఎమ్మెల్సీ, కవి గోరటి వెంకన్న సంపాదకుడు కె. శ్రీనివాస్, ముప్వా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యువత పట్టుదలతో ఏదైనా సాధించొచ్చు

డా॥ కె.విరమణాచారిని సత్కరిస్తున్న అతిథులు.

పట్టుదల, దీక్ష ఉంటే యువత ఏదైనా సాధించవచ్చునని ప్రభుత్వ సలహాదారు డా॥ కే.వీ.రమణాచారి అన్నారు. రేషన్‌కార్డు కోసం వెళ్లి ఉద్యోగి ప్రవర్తన చూసి తానే కార్డు ఇచ్చే స్థాయికి రావాలని చదివి ఐఏఎస్ సాధించానన్నారు. జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం త్యాగరాయ గానసభలో తన పేరిట ఏర్పాటు చేసిన ప్రతిభా పురస్కారాలను సాహితీవేత్త పొత్తూరి సుబ్బారావు, కళా పోషకుడు రాఘవరెడ్డి, నాట్య గురువు సజనికి ప్రదానం చేశారు. అనంతరం రమణాచారి మాట్లాడుతూ సీఎంల వద్ద పని చేసి మెప్పు పొందటం సులువు కాదన్నారు. చిల్ల రాజశేఖర రెడ్డి అధ్యక్షత వహించిన సభలో రామకృష్ణ, రామరాజు శ్రీనివాసరావు, టీవీ న్యూస్ రీడర్ విజయచంద్రిక, పొత్తూరి సుబ్బారావు నిర్వాహకులు గుదిబండి వెంకట రెడ్డి, కవి వెంకటదాసు పాల్గొన్నారు.

'మనం ముసలొవుతే"

ఫస్ట్ పీరియడ్ మొదలైంది. హాజరు తీసికొని, మాస్టారు పాఠం ప్రారంభించారు కూడా. అంతలోనే "సార్ మే ఐ కం సార్" అని పల్లవి అడిగింది.

అది విని విసుక్కుంటూ "ఏంటి మేడం ఇంత లేటొచ్చారు? రోజూ ఇదే కథా!" అడిగాడు మాష్టారు.

ఆ మాటతో జవాబు ఇవ్వక అలాగే డోర్ దగ్గర నిలబడింది, బిక్క మొఖం వేసుకుని చంకనున్న పుస్తకాల సంచి కింద పెడ్తూ

ఒక నిమిషం ఏదో ఆలోచించి సరేలే తప్పుతుందా అన్నట్టు విసుగ్గా "సరే రా తల్లీ రా, వచ్చిలాస్ట్ బెంచీ మీద రెండు పీరియడ్స్ అలాగే నిలబడు నీకిదే శిక్ష..." అని సార్ చెప్పారు.

'సర్ ఈ రోజుకు క్షమించండి సార్, రేపటి నుండి లేటు రాను సార్" అని ధీనంగా బతిమాలుకొంటోంది పల్లవి.

"అవును తల్లీ! ఏ రెండు రోజులైనా వరుసగా ప్రేయరుకు హాజరయ్యావా; ఎప్పుడూ ఇంతే.." కాస్త గట్టిగా చెప్పాడు మాష్టారు.

"సార్ రేపటి.." పల్లవి మాట పూర్తవకుండానే

"ఏయ్ గప్ చుప్‌గా వెళ్లి నిలబడు పో..." అని గద్దించి పెట్టాడు సార్.

ఆ గద్దింపుతో కిక్కురు మనకుండా వెళ్లి లాస్ట్ బెంచినెక్కి నిలబడింది పల్లవి.

ఏదైతేనేమి ఆ ఫస్ట్ పీరియడ్ ఎలాగో అయిపోయి రెండో పీరియడ్ మొదలైంది. రెండో పీరియడ్ సార్ క్లాస్‌కు రాగానే పిల్లలందరూ లేచి నిలబడి "గుడ్ మార్నింగ్ సార్" అని చెప్పారు.

"వెరీ గుడ్‌మార్నింగ్, పిల్లలూ సిట్ డౌన్" అని ఆ మాష్టారు చెప్పగానే పిల్లలందరూ కూచున్నారు. కాని పల్లవి మాత్రం కూచొక బెంచీ మీద అలాగే నిలబడి ఉంది.

ఇది గమనించిన సారు " ఏంటీ పల్లవీ! నీకు ప్రత్యేకంగా చెప్పాలా ఏవంటీ! కూర్చో" అన్నాడు.

అంతలోనే ఆమె పక్కనున్న తులసి కలిగించుకుంటు "ఆమె రోజు లేటు వస్తున్నదని, విసుగుపడి సారే రెండు పిరియడులు బెంజీ మీద నిలబడమని చెప్పాడు సర్" అని చెప్పింది.

ఆమాట విని "అలాగా! పల్లవి ఇలా రా" అని ఆ సారు పిలవగానే అంతవరకూ ఓపికతో దుఃఖాన్ని బిగపట్టుకొని నిలబడ్డ పల్లవికి దుఃఖం ఒక్కసారిగా పైకొచ్చేసి బావురుమని ఏడ్వడం ప్రారంభించింది.

ఇది గమనించిన ఆ సారు "బేబీ ఇటు రారా! నిన్నే మనను.." అని కాస్త ఓదార్పుతో పిలువగానే కళ్ళు తుడుసుకుంటు సార్ దగ్గరికి వెళ్ళింది.

"ఎందుకమ్మా! ఎందుకేడుస్తున్నావ్, నేనే మననులే, కారణమేమిటో తెలుసుకుందామని పిలిచా అంతే, ఏడవకమ్మా! ఏడవకు ఊరుకో" అన్నాడు సార్.

"సార్ మా ఇంట్లో మా నానమ్మ తొంబదేండ్ల పండు ముసలమ్మ ఉంది. ఆమె స్వయాన లేవలేదు. సరిగా కళ్ళు కనబడవు.." చెప్పడం ఆపి మళ్లీ ఏడ్వడం మొదలు పెట్టింది.

"ఊరుకో తల్లీ! అయితే నీవేమి చేశావు.." అని అడిగాడు.

"సార్ మా అమ్మా నాన్నలు ఇద్దరూ నేను లేచీ లేవకముందే పొలం పనులకు కూలీలుగా వెళ్తారు. వాళ్ళు వెళ్ళగానే మా ముసలవ్వకు కావాల్సిన పనులన్నీ నేనే చేసి పెడ్తా.."అంది ఏడుస్తూనే..

"అంటే ఏం పనులు?.. చేస్తావు? అని ప్రశ్నించాడు".

"దొడ్డికి తీసుకెళ్తా, తల దువ్వుతా, బువ్వ పెడతా, అప్పుడప్పుడు స్నానం కూడా చేయిస్తా. ఆమె బట్టలు కూడా నేనే ఉతికేస్తా. ఇవ్వాళ్ళ తలంటు స్నానం స్నానం చేయించా అందుకే లేట య్యింది సార్' అంది బాధపడుతు.

"అయ్యో అలాగా! మరి ఈ విషయం సార్‌తో చెప్పకూడదా?

"ఎక్కడ సార్, నన్ను మాట్లాడనిస్తే కదా! ఏయ్ గప్ చుప్ బేంచీ ఎక్కు" అని గద్దించి పెట్టాడు సార్ "వెక్కి వెక్కి ఏడుస్తూనే అందుకే నేను చెప్పలేదు సార్" అంది.

"అవునూ నీ విలాగే రోజూ లేటుగా వస్తే విసుక్కోడా మరి" సార్ అలా అడగగానే క్లాసంతా ఓ నిమిషం పాటు నిశ్శబ్దం. మళ్లీ సార్ కలిగించుకొని "సరే లేవమ్మా! నేను మీ సారుకు సర్ది చెపుతాలే. రేపటి నుండి నీకేం అనడులే. వెళ్ల వెళ్లి నీ ప్లేస్‌లో కూచోవమ్మా!" అన్నాడు.

"సార్ వయోవృద్ధులకు సేవ చేయడం తప్పా? రేపు మీరూ నేనూ మన మందరం కూడా ముసలై పోతాం కదా! అపుడు మనకెవరు చేసి పెడతారు?' క్లాస్‌లోని మరో అమ్మాయి లేచి అడిగింది.

"అవును సార్ ఇలాగైతే ముసలోల్లంతా ఏమైపోవాలి..?" మరో అమ్మాయి భార్గవి అడిగింది.

"సరే మీరందరూ చెప్పేది నిజమే. మన అమ్మా నాన్నలు తామెన్నో బాధలను దిగమింగుతూ మన కోసం ఎంతో చేస్తారు. వయస్సు ఉడిగి శరీరం క్షీణించిపో తారు, అటు వంటప్పుడు మన కనీస ధర్మంగా వారికి సేవ చేయడం ఎంతైనా అవసరమే. అలాంటి సేవ చేస్తూ కూడా ప్రతి రోజు పల్లవి బడికి రావడం ఎంతో గొప్ప. ఇంతటి సేవా గుణమున్న పల్లవి గ్రేట్" అని సార్ చెప్తుంటే

క్లాస్‌లోని పిల్లలందరూ లేచి నిలబడి చప్పట్లు కొడుతుండగనే

"మనకు మరో మదర్‌థెరిస్సా మన ఈ పల్లవి" అని సార్ తన దగ్గరికి పల్లవిని తీసుకొని ఆమె తల నిమురుతూ "శేహబాస్ బేబీ" అని అంటున్నంతలో ఇంటర్ వెల్ బెల్ మోగగానే పిల్లలందరూ బయటికి వెళ్లారు సంతోషంతో..

నీతి: వయోవృద్ధులకు సేవ చేయుటం బాల్యం నుండే అలవర్చుకోవటం ప్రతి పిల్లల్లో కలిగించాలి.

-దారం గంగాధర్
సెల్:9848384777

వృక్ష వేదం..!!

విత్తు ఏదైనా..
మొలకెత్తునది ఎక్కడైనా..

బతికినంతవరకూ
పరోపకారమే తన విధి..!!
ప్రాణికోటికి పహారా కాయమని
ఆనతిచ్చాడేమో ఆ విధి..!!

నేర్చుకో నరుడా..
వృక్షమ్మ చెప్పే జీవనవేదమిది..!!

కాలిగిట్టలతో
తనను తొక్కినా..
పశువులకు సైతం
ఆహారాన్నిస్తుంది.
ఉపకారానికి
ప్రతిరూపమై నిలుస్తుంది..

గాలి వాన ఎండలకు
ఏనాడూ తలవంచదు
నిబ్బరానికి తాను
నిలువెత్తు రూపమవుతుంది..!!

కాలానికి తగినట్టుగా
మోడవుతుంది.. చిగురిస్తుంది..
పుష్పిస్తుంది.. ఫలిస్తుంది..
కాలంతోపాటే
కలిసి నడవాలని ఉద్బోధిస్తుంది..!!

ఎదుగుతున్నకొద్దీ
ఎక్కువ నీడను పంచుతుంది..
ఎదిగేకొద్దీ ఎక్కువమందికి
సాయమందించాలని
నేర్పుతుంది..!!

నవమాసాలు మోసి
ప్రాణంపోసి కన్నది అమ్మ..
ఆ ప్రాణానికి నూరేండ్ల
శ్వాసనిస్తున్నది వృక్షమ్మ..!!

ప్రాణవాయువుతో
ఆయువుపోస్తున్న వృక్షమ్మను
రక్షించుకుందాం..
రేపటి తరాలకు
స్వచ్ఛమైన ఊపిరినిద్దాం..!!

తనను కాపాడమని
వేడుకునేందుకు
నోరుకూడాలేని వృక్షమ్మకు
కన్నబిడ్డలమై
మనమంతా
చేయిచేయి కలుపుదాం..!!

పచ్చదనాలు
ఆకాశాన్ని అందుకునేలా
కృషిచేద్దాం..!!

-పేరిశెట్టిబాబు
9247170800

అంతిమ విజయం మూలవాసులదే

అంకెలు ఆకాశమంతా పరచుకున్నాయి
నేలలో విత్తనాలకు
లండన్ నుండి విసిరి వేయబడ్డ
నేరస్తుడు
సిడ్నీలో మహానగరం కట్టుకున్నాడు
ఖండాలు, దేశాలు
అన్నీ రూపొందించబడ్డవే.
కత్తి ఉన్నవాడు, నోరున్నవాడు
వేళ్ళు తునుముకుంటూ
విషవాయువులు చిమ్ముకుంటూ
వెళ్లాడు
నిజమే!
కొల్లేరుకు ఖండాంతరాల నుండి
పక్షులు వస్తున్నాయి
రంగురంగుల రెక్కలతో,
ముక్కులతో అవి నీటి బుగ్గల
విశ్వజనీనతను చాటుతున్నాయి
కొరమేనులు, పులసలు,
ఇంగిలాయిలు జనం జీవనానికి
ఊపిరి పోస్తున్నాయి
దోపిడీదారుల వలసలే
జన సంస్కృతిని
విధ్వంసం చేస్తున్నాయి
ఒరిస్సాకు కరువొచ్చిన నాడు
ఉప్పర్లు, దళితులు
కొల్లేరులో ఆవాసితులైనారు
నదీ నాగరికతకు
మళ్లీ ఆయువులు పోశారు
సింధూ నాగరికతను
శతాబ్దాల శ్రమతో
వారు అప్పుడు నిర్మించారు
ఆర్య దుండగులు ద్వేషంతో
దాన్ని అప్పుడు విధ్వంసం చేశారు.
ఇప్పుడు చీరాల నుండి
ఒంగోలు దాకా
ప్రాచీన బౌద్ధ ఆరామాలు
త్రవ్వకాలలో బయటపడ్డాయి
వీర వైష్ణవం, వీర శైవం
తునుమాడిన తలల పుర్రెలు
ఇంకా బౌద్ధ కథలు చెబుతున్నాయి
ఆ పబ్బుల్లో
ఆ సెలబ్రిటీల కుమార్తెలు
సీసాలు పగలగొట్టి
నెత్తి మీద
ఆల్కహాల్ పోసుకుంటున్నారు
ఆ హాస్టల్లో పిల్లలు
విషాహారం తిని
ఆసుపత్రి పాలయ్యారు
వాళ్లు వివస్త్రలు అవుతున్నారు.
ఈ విద్యార్థులకు వస్త్రాలే లేవు.
ఆ మహానటుడు
మందు సీసాతో
వీర నృత్యం చేస్తున్నాడు
నృత్యాన్ని, కళను నాశనం చేస్తున్న
వికృతికే కాసుల వర్షం
ఆ మహానగరంలో
పరగణాలు పరగణాలు ఆక్రమించి
ఇంద్ర భవనాలు నిర్మించుకుంటున్నారు
పేదవాడి గుడిసె మీదకు
బుల్డోజర్లతో దాడి
అడవులు నరికి
అవినీతి బొక్కసాలు
నింపుకుంటున్నారు
సామాన్యుడి గుడిసెకు
వెదురు బొంగు కరువై
తగరం పాకలు వేసుకుంటున్నాడు
అమృతత్వం అంతా
నినాదాల్లో ఉంది
ఆత్మ నిర్భరత అంటే
జీవన వ్యవస్థల విధ్వంసమా?
అదానీకి ఆర్థిక బానిసత్వమా?
విగ్రహాలకు తెప్పోత్సవాలు!
ఆకలితో మరణించిన వారిని
పాతివేయడానికి చారెడు నేల లేదు
ఆ వలస కూలి పరందా ఎక్కి
ఏడంతస్తుల మేడ నుంచి పడ్డాడు
శవ పంచాయితీకి అడ్రస్ లేదు
అవును! పాలకుల
మాటలు కోటలు దాటుతున్నాయి
రాజ్యాంగం రచించిన వాడు
అందరూ పౌరులే అన్నాడు
మళ్లీ త్రై వర్ణాలే
మోరలెత్తుతున్నాయి
బ్రహ్మ ముఖం నుండి విషవాయువులు
దేశాన్ని నిర్మించిన వారు
మేల్కొంటున్నారు
దేశం మాదని తెలుసుకుంటున్నారు
ఇదొక అంబేద్కర్ సైన్యం
తరతరాల అణిచివేతను
ఎదిరించిన యుద్ధ వీరులు వీరు
ఎందరో పాలకుల
కర్కశ కరవాలాలను
ప్రతిఘటించిన సాహసులు వీరు
ఉత్పత్తి సాధనాలు సృష్టించిన
సాంకేతికులు వీరు
తత్వ శాస్త్రాన్ని కనిపెట్టిన
తత్వజ్ఞులు వీరు
అంకెలను సృష్టించిన
గణితజ్ఞులు వీరు
అక్షరాన్ని సృష్టించిన
చిత్రలిపి కర్తలు వీరు
వీరి ఆయుధం ఆత్మ గౌరవం
అంతిమ విజయం
ఈ మూలవాసులదే.



- డా.కత్తి పద్మారావు
సెల్: 9849741695

మువ్వన్నెల పతాకమా!

ఓ మువ్వన్నెల పతాకమా!
మదించిన ఏనుగులు వలెవున్న
బ్రిటిష్ దుష్టులను
భయపెట్టిన అంకుశానివి.

యుద్ధ భూమిలో
పోరాడుతున్న సోదరులకు
అండగ నిలిచిన ఆయుధానివి
స్వాతంత్ర్య పోరాటంలో
ముందు నడిచిన తేజానివి
స్వాతంత్ర్యం నా జన్మహక్కని
గర్జించిన మేఘానివి
సత్యాల ప్రతిరూపానివి
పరాక్రమ కాంతితో
వెలిగే అఖండ దీపానివి
మూడు రంగులు కలిగిన దానివి
అశోక చక్రంలో నిలిచిన దానివి.

కష్టంతో స్నేహం కలిపావు
బాధకు స్వస్తి పలికావు
సంతోషానికై పరిశ్రమించావు
కల్పతరువులను ఒడిలో పెంచావు
రంగుల ప్రపంచాన్ని సృష్టించినావు
కాలమే నిన్ను చూసి
నాట్యం చేసింది

పంజరంలోనుండి విముక్తి పొందిన
ఖగమ్ములు కూడా
నిన్ను చూసి గర్వించాయి
చరిత్రనే నీకు జేజేలు పలికింది
మూడు రంగులలో మెరిసిన దానివి
అందరి హృదయాలలో
దేశ భక్తిని నింపిన దానివి
అలాంటి నీకుఈ
అఖండ దేశమంతా ఒకటై
నేడు నీకు నమస్కరిస్తుంది

-బి.భూపాల్
9వ తరగతి
జి.ప.ఉ.ప. రంగంపేట

గవ్వలు

ఇంటికి వెలుగు
ఇల్లాలు
మరి ఇల్లాలు వెలుగుకు..కార్తీక దీపం

కాలాలెన్నైనా
సూర్యుడొక్కడే
ఋతువులందు..పుణ్యఋతువులు
వేరయ్యా!

బారువైన్ షాపులలో
అనేక ఖాళీలు..
రేపోమాపో.. ఉద్యోగ ప్రకటన.

మనస్సు సాఫ్ట్వేర్
దేహం మానిటర్
నీ చేతిలో నా చేతిలో లేదు.. మౌస్

నిన్న డబ్బులు చెల్లిస్తే
ఈ రోజే పట్టా
రేపటి నుండి మనోడు..గౌరవ డాక్టరేటు

శరీరమంతా
ప్రకటనల హోరు
తర్వాత సంగతి..పరుగుల జోరు

పబ్బులలో
డ్రగ్స్ ఉంటాయా?
ఎంత ఆశ్చర్యం..ధనవంతుల
ఆనవాళ్లు తప్పా!

ఆయుష్షు
రోజు కొంత తరుగుతోంది
తుది ఫలితాలు..ప్రతిజన్మదినం రోజు

ఆ చెట్టు
ఎర్రని పూలు పూస్తోంది
వనమాలి..అమరవీరున్ని పెంచిన తల్లి

- జిందం అశోక్
సెల్: 8978532225

సామాజిక మణిపూసలు

మాట తప్పితే తప్పు
బాట తప్పితే ముప్పు
ఆలోచించి అడుగేసి..
మెసులుకుంటే మెప్పు.

పరువు పోతే రాదు
కీర్తి వస్తే పోదు
నమ్మకంగా ఉంటే
నడిసి వచ్చేది కాదు.

మనిషి కాదు విగ్రహం
మనసుకు లేదు నిగ్రహం
నిలదీయకనే వ్యవస్థ
చూపుతుంది ఆగ్రహం.

పరాజయమే కన్న
పరాభవమే మిన్న
అనుభవంతో చేసే
మంచి హృదయం వెన్న.

జీవితం ఓ ప్రయాణం
గడిచి పోవాలి గమనం
ఒడిదుడుకులు లేకుండా
సాగిపోవాలి జీవనం

-డాక్టర్ పగిడిపల్లి సురేందరు
8074846063

నాన్నకు అక్షర నీరాజనం-పృథ్వి 'నాన్నపదధ్వని'



"నాన్నగారు మాకిచ్చిన ఆస్తి ఎంతో విలువైంది. నీతి, నిజాయితీ, సేవాగుణం, అందరినీ ప్రేమించడం, కష్టాన్ని సుఖాన్ని సమంగా స్వీకరించడం, మంచితనం, వినయం, చదువు సంస్కారం, మానవత్వం. వీటిని మాకు తెలియకుండానే మాలో నింపారు. అదే ఆయన గొప్పతనం" అంటారు. కవి, రచయిత ఎస్.ఆర్. పృథ్వి, తన రచన 'నాన్న పదధ్వని'లో తండ్రి శతజయంతి సందర్భంగా ఆయనకు స్మృత్యంజలి ఘటించే ఉద్దేశ్యం ఈ చిరు కథనం రచనకు ప్రేరణ అయితే, తండ్రి కష్టపడేతత్వం, నిజాయితీ, మంచితనం, నిరాడంబర జీవనతత్వం సమాజంలోని కుటుంబ పెద్దలకు మార్గదర్శకమైతే ఆకుటుంబం ద్వారా, సమాజానికి ఎంతగా మేలు, శ్రేయస్సు, నైతిక పటిష్టత సమకూరుతాయో, పరోక్షంగా, రచయిత 'పృథ్వి', ధ్వనింప చేసారు. వ్యాపార సంస్థలలో పద్దులు రాసే అతి సామాన్య వృత్తి, అత్యంత గౌరవప్రదంగా, అంకిత భావంతో నిర్వర్తిస్తూ కష్టపడి ఆదర్శవంతంగా కుటుంబాన్ని , వృద్ధిలోకి తీసుకువచ్చిన, కుటుంబ పెద్దగా 'పృథ్వి వెంకట రాజు' జీవిత కథనం ఆసక్తికరంగా ఎన్నో కుటుంబాలకు

స్ఫూర్తివంతంగా వుంది. స్వాతంత్ర్యానంతర దశకాలలో, సామాజిక నేపథ్యం కారణంగా ఎన్నో గ్రామీణ కుటుంబాలలో, ముఖ్యంగా కులవృత్తులు కనుమరుగై కుటుంబ పోషణ భారమైనప్పటికీ, కుటుంబ పెద్దలు పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి ఎంతో శ్రమ పడవలసి వచ్చేది.. ఒక సామాన్య కుటుంబ పెద్దగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ పిల్లలకు చదువులు, పెళ్లిళ్ళు, బంధు మిత్రులతో సత్సంబంధ బాంధవ్యాలు నిర్వర్తించడం, కష్టసుఖాలను సమానంగా స్వీకరించడం సఫలత సాధించిన జీవన సౌభాగ్యంగా భావించవలసి వుంటుంది. తల్లిదండ్రులు ఏ దారిలో వెళ్తే పిల్లలు అలాగనే పయనిస్తారు. వాళ్ళ ప్రభావం పిల్లలపై పడకతప్పదు. వాళ్ళు వ్యసన పరులయితే కుటుంబాలు కృంగి కృశించిన కథనాలు ఎన్నో ఉన్నాయి. ఎస్.ఆర్. పృథ్వి 'నాన్న పదధ్వని' ఆదర్శప్రాయుడైన ఒక తండ్రి గాథగా అభినందనీయంగా చదివింప చేస్తోంది. 'నాన్నకి జయహో' 'నాన్నగా రంటే.. నాన్నగారే', సోదరుల స్పందనలు పదధ్వని చరితకు నిండు చేకూ ర్చాయి. పృథ్వి కుటుంబ సభ్యులకు తండ్రిపట్ల వున్న ఆత్మీయ అనురాగా లకు పుస్తకం అద్దం పట్టింది.

ప్రతులకు:శ్రీమతి పి. ఉషారాణి
104-6-140, ఎమ్.జి. స్ట్రీట్, రామకృష్ణానగర్, రాజమహేంద్ర వరం-533 101సెల్: 99892 23245



-జయసూర్య
9014948336
9394775088

డా॥ త్రివేణి-ఉత్తమ సాహితీ వ్యాస సంపుటి-అలుగు



తెలంగాణ ప్రాచీన కవిత్వం, ఆధునిక కవిత్వం వచన సాహిత్యాలకు చెందిన 9 వ్యాసాలను డా॥ వి. త్రివేణి, 'అలుగు' శీర్షికగా ప్రచురింప చేసారు. తొలి వ్యాసం, పాల్కురికి సోమనాదుని, తెలుగు పద్య కృతి 'అను భవసారం', శుద్ధభక్తి మార్గాన్ని గురుభక్తి, గురు మహిమ, భక్తి స్వరూపం, శివపూజా విధానం, జంగమ సేవా ఫలితాలు వంటి అంశాలలో పద్య సోదాహరణంగా, విమర్శనాత్మకంగా విశదీకరించారు. 'పోతన కవిత్వం- సంవిధాన శిల్పం' వ్యాసంలో, భాగవత కథనాలలోని భక్తి పారవశ్యం, పోతన కథా నిర్మాణ కౌశలం, కవితా శైలి, రసపోషణ, సుమధుర పద సంపద, అలంకార కవితా వైభవాన్ని కళ్ళకు కట్టించారు. ఆధార గ్రంథాల అధ్యయనంతో పాల్కురికి, బమ్మెరల కవిత్వ ప్రతిభా విశేషాలను దర్శింప చేసిన రచయిత్రి, పరిశోధనాత్మక సాహితీ సత్కృషి ప్రశంసనీయం. పుప్పొడి, పుత్తడి, భవంతి, భనంతి, పొత్తిలి, భాషిక మూడు అక్షరాల ముద్దు పేర్లతో ఆరు వ్యాస సంపుటాలు ప్రచురించిన డా॥ వి. త్రివేణి విద్యార్థులకు, సాహిత్యకారులకు, అధ్యయనాసక్తి పెంపొందింపచేసే త్రివేణి-7 సంపుటిగా 'అలుగు'ను సంపుటీకరించడం అభినందించ విషయం. 'దాస సాహిత్యం- స్వరూప స్వభావాలు' మరొక వ్యాసంలో భక్త రామదాసు, కీర్తనల దాస సాహిత్ ఔన్నత్య ప్రభావం, యితర వాగ్గేయకారుల ప్రతిభా విశేషాలను సమగ్రంగా పద్యాలు, కీర్తనలను ఉదహరిస్తూ వివరించారు. ఆధునికతకు సంబంధించి రచయిత్రి 'పొట్లపల్లి రామారావు -చుక్కలు' వ్యాసంలో కవి, తాత్త్విక నేపథ్యంగా, సామ్యవాద భావాలు, ఆధునిక సంప్రదాయ ధోరణి చదువరులకు ఆసక్తి కలిగి స్తోంది. కపిలవాయి లింగమూర్తి 'అచల తత్త్వ పరిష్కరణలు', ఉత్తమ ఆధ్యాత్మిక మార్గ అన్వేషిగా విపు లంగా చర్చించారు. 'సినారె కవి త్వం-ప్రతీ కాత్మ కత', కవితా వైభ వానికి అద్దం పడ్డింది. డాక్టర్ తిరు మల శ్రీనివాసాచార్య జీవిత చరిత్రకర్తగా విపులీకరించిన వ్యాసంలో దాశరథి, వానమామలై వంటి లబ్ద ప్రతిష్టులైన సాహితీవేత్తల జీవిత విశేషాలు ప్రతిభావంతంగా ఆవిష్కరించారు. తెలంగాణ జన వ్యవహారంలో వున్న పదాలను, శీ ర్షికలుగా వినియోగించడం ఒక వినూత్న విశేషాంశంగా కొనసాగి స్తున్న డా॥ త్రివేణి అభినందనీయులు. కేంద్ర మానవ వనరుల శాఖ యువ సాహితీ పురస్కార గ్రహీత డా॥వి. త్రివేణి 'అలుగు'లోని వ్యాసాలు రచయిత్రి ప్రతిభా విశేషాలకు దర్పణంగా వున్నాయి.

ప్రతులకు:డా॥ వి. త్రివేణి
అసిస్టెంట్ ప్రొఫెసర్
తెలుగు అధ్యయనశాఖ
తెలంగాణ విశ్వవిద్యాలయం
నిజామాబాద్-503 322
సెల్: 09951 444803

-జయసూర్య
9014948336

పుస్తక సమీక్షలు

విద్యార్థులారా...!!

స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా
ఇంకా మన దేశం
అభివృద్ధి చెందుతున్న దేశమేనట
ఎందుకట ఇలా
అభివృద్ధి చెందిన దేశం అని
ఎప్పుడు చెప్తారట
దానికి కారణం మనం కాదా
మనం చేసే అవినీతి కాదా.

విద్యార్థులారా ఆలోచించండి
మనమేమైనా
అవినీతి పనులు చేస్తున్నామా.
లేదనే కదా చెప్తామ్
మనమేమైనా అధికారంలో ఉన్నామా
లంచాలు తీసుకుని
అవినీతికి పాల్పడడానికి
అంతే కదా మన సమాధానం.

ఒక్కసారి మనసు పెట్టి ఆలోచించండి
రేపటి పౌరులుగా
మనం చేస్తున్నదేమిటి
మన బాధ్యత మనం
సక్రమంగా నిర్వహిస్తున్నామా
సరిగ్గా చదువుకుంటున్నామా
పెద్దలను
ఉపాధ్యాయులను గౌరవిస్తున్నామా
మీరే ఆలోచించండి
దేశానికి బలం బలగం మనమే కదా.

పరీక్షల్లో పక్కవాడి పేపరో
లేదంటే పట్టుకెళ్లిన స్లిప్పులో
చూసి రాసే ప్రయత్నాలు అవినీతి కాదా
సహకరించని ఇన్విజిలేటర్లపై
దాడులు చేయడం కూడా అదే కాదా.

అమ్మ మనల్ని తొమ్మిది నెలలే
తన కడుపులో మోసి జీవం పోసి పెంచింది
బంగారం లాంటి మనకి బతుకునిచ్చింది.
పదవతరగతిలో బడి మనల్ని
పది నెలలు మోసింది కదా
మరి మన బంగారు భవిష్యత్తుకు
మనం దారులు వేసుకోలేమా
ఒక్క క్షణం మీరే ఆలోచించండి.

భయం భయంగా చీటింగ్ కొట్టేకంటే
నిర్భయంగా రోజుకు కాసేపు
చదివితే చాలు కదా
పరీక్ష హాలులో
పక్కకు తలకాయ తిప్పేకంటే
పైన ఉన్న రూఫ్ వంక చూస్తే చాలు
మన మాస్టారు చెప్పిన పాఠం
కళ్ళముందు కదలాడదా.

పాఠాలు శ్రద్ధగా వినండి
ఎక్కువసేపు బాగా చదవండి
కాపీ కొట్టడానికి స్వస్తి పలకండి
నిజాయితీకి శ్రీకారం చుట్టండి
మిమ్మల్ని కన్న అమ్మా నాన్నలకి
మీకు విద్య నేర్పిన గురువులకు
తలవంపులు తెచ్చే పనులు
ఏనాటికి చేయకండి.

ఒక్క క్షణం మీరు సరిగ్గా ఆలోచిస్తే
మీ బతుకంతా బంగారు బాటేలే
లేదంటే నీవు నడిచే దారంతా
గతుకుల గుంతలే
నీతిగా నిజాయితీగా పరీక్షలు రాసి
శబాష్ అనిపించుకోవాలి
తల్లిదండ్రులు
తలయెత్తుకునేలా బతకాలి
మీకు అంతా మంచే జరగాలి
ఆయురారోగ్యాలతో
కలకాలం మీరు చల్లగుండాలి
మన దేశ భవిషత్తు
మీ చేతుల్లో మొలకెత్తి
మహా వృక్షమైఎదగాలి



-దేవలపల్లి సునంద
9291599562

సాంఘిక మాధ్యమంలో ఫేస్బుక్ చమక్కులు

కాలానుగుణంగా నామరూపాలను మార్చుకుంటూ సాగుతున్న ఆధునిక కవిత్వంలో మినీ కవిత కూడా ఒకటి. పాదానికి మూడు పాదాలు మించకుండా నాలుగు పాదాల లఘు కవితా ప్రక్రియలో గత నాలుగేళ్లుగా ఫేస్ బుక్‌లో అద్దేపల్లి భరత్ కుమార్ వ్రాసిన కవిత్వం సాంఘిక మాధ్యమంలో ప్రఖ్యాతి పొందింది. ఆ కవితా రూపాలను కేవలం పాఠక జనాదరణ కోసం మాత్రమే కాక, సమాజానికి చెప్పవలసిన విషయా లను చెప్పడం కవి , రచయితగా తన బాధ్యత గా మన ముందుంచారు అద్దేపల్లి భరత్ కుమార్‌గారు. ఆలోచన రేకెత్తించే అనేకానేక విషయాలను చమత్కారంగా..., చిన్ని నా బొజ్జకు శ్రీరామరక్ష అనుకుంటూ ఉండే మనుషులు వైఖరిని విమర్శించడానికి , నేడు వ్యవస్థలో వచ్చిన విపరీత పోకడలకు చురుకు పుట్టడానికి, ఏమీ పట్టని తనంతో కాలం గడిపే రికామీల వెన్ను చరచడానికి ఫేస్ బుక్‌లో రోజూ వ్రాసిన మినీ కవితలను "ఫేస్ బుక్ చమక్కులు" పేరుతో పుస్తకంగా తీసుకుని వచ్చారు భరత్ కుమార్ గారు.

చూపుడు వేలుకు
అదేం పాడు బుద్దో
ఎప్పుడు ఎదుటోణ్ణే
చూపిస్తుంటుంది!

ఇవాళ అధిక శాతం మంది ఇలాగే ఉన్నారు కదా తనని తాను చూసుకోవడం మరిచిపోయి , ఎప్పుడు ఎదుటి వాళ్ళ తప్పుల్ని చూపడానికి, చూడడానికే అలవాటు పడిపోయారు. అలాంటి వాళ్ళకు ఎంత చమత్కారంగా చూపుడు వేలును అడ్డుపెట్టి ఎలా చురక పెట్టారో చూడండి.



పాదరక్షలతోనే
జ్యోతి ప్రజ్వలనం
సభల్లో
కొత్త సంప్రదాయం!

మిగిలిన సభల్లో ఏమో కానీ సంస్కృతి ,సంప్రదాయాలను నిలబెట్టవలసిన సాహిత్య, కళా రంగాలకు సంబంధించిన సభలలో సైతం నేడు ,చాలా చోట్ల జ్యోతి ప్రకాశనం చేసే సమయంలో పాదరక్షలు విడువక పోవడం కొందరైతే ప్రార్థన పాడే సమయాలలోనూ వాటిని ధరిస్తుండడం బాధ కలిగిస్తున్న అంశం. మొక్కుబడిగా దీపం పెట్టడం కాదు మొక్కుతూ పెట్టండి అనే సందేశాన్నిస్తూనే కొత్త సంప్రదాయాలు తేవద్దని గట్టిగా చెప్తారు కవి.

భాషా దినోత్సవం
నిన్నటితో పూర్తి
నేటి నుంచి యధావిధిగా
ఆంగ్లమే మనకు స్ఫూర్తి!!

భాషాపరిరక్షణ పేరుతో సభలు ఏడాదికి రెండు, మూడు సార్లు భారీగా జరగడం , పత్రికల్లోనూ, సాంఘిక మాధ్యమాల్లోను... సభల్లోనూ..., ఉద్ఘోషలు ఉపన్యాసాలు కొల్లలుగా జరగడం ఆ మరుసటి నాటి నుంచి యధావిధిగా ఆంగ్ల నామ జపం సాధారణంగా జరుగుతున్నదని. ... కవి మనలోని భాషా ప్రేమ ఇంతేననే వాస్తవాన్ని చెపుతారు.

తెల్లారితే ...
అన్నీ చావు కబుర్లే
కాటి కాపరుల కన్నా ..
ఖాకీలకే పని ఎక్కువైంది!

చమత్కారంగా అనిపించినా ఎంతటి వాస్తవం దాగుంది ఈ చమక్కులో ! ఉదయాన్నే వార్తా పత్రిక చూడాలంటే భయం. ప్రతి పేజీలోను హత్యలో ,ఆత్మహత్యలో, ప్రమాదాలో, దురాచారాలో...మరొకటో. నిజమే కాటి కాపరుల కన్నా ఖాకీలకే పని ఎక్కువవుతోంది.

శుభ్రం చేసుకోవడం
తప్పనిసరి
పండక్కి ముందు ఇల్లు
పండగెళ్ళాక సెల్లు

స్మార్ట్ ఫోన్ల వినియోగం ఎక్కువైన ఈ రోజులలో ప్రతిరోజూ వాట్సాప్ లలో గుడ్ మార్నింగ్, గుడ్ నైట్ ఇమేజీలతో చచ్చేచావు. అయితే పండుగ రోజులలో వివిధ వీడియోలు, ఫోటోలతో హోరెత్తిస్తుంటారు అందరూనూ. దాంతో ఫోన్ మెమరీ మొత్తం నిండి పోతూ ఉంటుంది. ఈ విషయాన్ని కవి చాలా చమత్కారంగా పండగ ముందు ఇల్లు పండగ తర్వాత సెల్లు శుభ్రం చేయాల్సిందే అంటారు.

రాను రాను
మనలో మార్పు
రాను రాను
అంటోంది

-అంటారు భరత్ కుమార్ చాలా ఆవేదనగా ఒక చమక్కులో! నిజమే, ఎందరు ఎన్ని చెప్పినా... మనలో మార్పు రావడం లేదు. మారాలి, మనిషిలా మారాలి. మనుషిలా బ్రతకాలి. సమాజాన్ని పరిశీలించాలి.

సాహిత్యాన్ని ఆదరించాలి , వంట పట్టించుకోవాలి. ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ధైర్యాన్ని ప్రోది చేసుకోవాలి. తప్పుని ఒప్పుకోగలగాలి, నిగ్గదీయగలగాలి. తల వంచే వినయం కావాలి. ధర్మానికి తల ఒగ్గాలి. నాలుగున్నర దశాబ్దాలుగా దృశ్య,శ్రవ్య, హాస్య నాటకరచయితగా , దూరదర్శన్ ధారావాహిక ల రచయితగా మూడు కవితా సంకలనాలు వెలువరించిన కవిగా లబ్ద ప్రతిష్టులైన అద్దేపల్లి భరత్ కుమార్ ఫేస్బుక్ చమక్కులు పుస్తకం వర్తమాన సామాజిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులను అద్దంలా చూపుతుం దనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కొన్ని చమక్కులు మనసును మెలిపెడతాయి, చాలా చమక్కులు ఆలోచింపజేస్తాయి, జడమైన మనసులను జాగృతం చేస్తాయి.

ప్రతులకు: అద్దేపల్లి భరత్ కుమార్ , 101 లక్కీ హోమ్స్,
శ్రీ సాయి కృష్ణ కాలనీ
రోడ్ నెంబర్ 2 ప్రగతి నగర్,
హైదరాబాద్ 5 0 0 09 0
ఫోన్: 99123 94163



-సుభాషిణి ప్రత్తిపాటి
8099305303

మనమంతా మనుషులమే

మున్ను మతమన్నదిలబుట్టె ముక్తి కొరకు
పిదప మారినదది భుక్తి పెంపు కొరకు
గతము నెన్నియో ఘోరాలు సతము జరిగె
నేడు మారణ హోమాల తోడు మతమె.

మతమొక వ్యసనపుమారి మత్తుమందు
మనల మార్చి మనసులను మాయ జేయు
మతముతోడు కులము గూడ మనకు కలిపి
ఒక్క జాతిని జేసిరి ముక్కలుగను.

మతము నిజమైన నేర్వాలి హితము జనుల
కొన్ని మతముల పద్ధతి యెన్నదగును
సకల జనుల సుఖము గోరి శాంతి పథము
జూపు మతమున్నచోనది శుభమె మనకు

పుట్టుకన కుల మతముల పోల్చరాదు
తక్కువనుచు చెప్పుదువేల యెక్కువనుచు
కులమతముల కంపుగలిగి కుళ్ళ నేల
విద్యలున్నచో విజ్ఞాన వేత్త వాడె
మనిషి కలమెత్తిన మలమెత్తిన మనిషియె

-రాఘవ మాస్టారు

అక్షరశిల్పికి అక్షర నీరాజనం

కాశీనాథుని సుబ్రహ్మణ్యం ,
సరస్వతమ్మల పుత్రుడు విశ్వనాథుడు
అనేక పురస్కారాలందుకొని
అందనంత ఎత్తుకు ఎదిగిన కళాతపస్వి.

రికార్డిస్టుగా సినీ జీవితాన్నిమొదలెట్టి
దర్శకుడిగా, నటుడిగా
భారతీయ సంస్కృతీ, సంప్రదాయాల వైభవాన్ని
భవితకందించిన దర్శకరత్న.

సంగీత, సాహిత్యాలకు పట్టం కట్టి
ప్రజల మనసులో స్థానం సంపాదించిన సినీరేడు
సృజనే సౌజన్యంగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా
ఎందరో నటీనటులకు సినీ జీవితాన్నందించి,
అనుబంధం, ఆత్మీయతలే జీవితానికి పరమార్థమని
భవితకు తెలిపిన భాగ్యశీలి.
ఆత్మగౌరవపు అడుగులతో సిరులొలికే సిరిసిరిమువ్వలతో
స్వర్ణకమలాలందుకొని స్వాతిముత్యపు సందడులతో
స్వయంకృషితో ఎదగాలని
సామాజిక విలువలే ప్రగతికి మార్గమని
తన చిత్రాలలో చూపిన
చిర యశస్వి విశ్వనాథ్.

-డా.బండారి సుజాత
9959771228

వికసిస్తున్న "బాల సాహిత్యం"

-యాదవరం చంద్ర కాంత్ గౌడ్
9441762105

బాలల సాహిత్యాన్ని నిర్వచించడం చాల కష్టమైన పని. ఎందుకంటే 2 -16 సంవత్సరాల వారిని బాలల కింద పరిగణిస్తారు. భిన్న వయస్సు కల బాలలు భిన్న రకాలైన పుస్తకాలను చదువుతారు. ఉదాహరణకి 2 సంవత్సరాల పిల్లలు చిత్రపటాలు చూస్తూ భాషను నేర్చుకోవడానికి ప్రయత్నం చేస్తారు. కానీ టీనేజి పిల్లలు కాల్పనిక సాహిత్యాన్ని చదవడానికి ఆసక్తి చూపుతారు. సాధారణంగా బాలల కోసం వ్రాయబడిన, ప్రచురితమైన సాహిత్యాన్ని బాల సాహిత్యంగా నిర్వచించవచ్చు.

బాలసాహిత్యం ఎంత విరివిగా ఉంటే అంతగా బాలల మనో వికాసానికి దోహదపడుతుంది. ఒకప్పుడు చందమామ, బాలమిత్ర, బాలజ్యోతి వంటి బాలల పత్రికలు పిల్లలను అలరించాయి. వారి విజ్ఞాన వికాస ప్రగతికి ఎంతో దోహదపడ్డాయి. మరి బాల సాహిత్యం అంటే ఏమిటి అని మనం ప్రశ్నించుకుంటే పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించినటువంటి కథలు, నవలలు, నాటికలు గేయాలు మొదలగు వాటిని బాలసాహిత్యం అంటారు.

ఆధునికంగా మర్యాదరామన్న కథలు అక్బర్ బీర్బల్ కథలు మొదలైన కథల పుస్తకాలు బహుళ ప్రచారంలో ఉన్నాయి.

బాలల యొక్క మనస్తత్వాన్ని బాలల యొక్క అభిరుచులను, ఆసక్తులను దృష్టిలో పెట్టుకొని ఈ బాల సాహిత్య రచన చేయడం జరుగుతోంది. నేటి తరం పిల్లలకు తాతల కాలం నాటి కథలు చెబితే బుద్ధిగా వినేసి 'ఊఁ' కొడతారా? సూర్యగ్రహణం, చంద్ర గ్రహణం ఏర్పడటం మీద అమ్మమ్మ, తాతయ్య మనకు చెప్పిన కథలనే వాళ్లకు చెబితే నమ్ముతారా? గూగుల్లో వెతికి సూర్య, చంద్ర గ్రహణాలు ఏర్పడే విధానం మనకు అప్పజెబుతారు. నేటి పిల్లలకి ప్రతిదీ శాస్త్రీయంగా రుజువులతో చెబితేగాని నమ్మరు.

తెలుగుభాషలో బాలసాహిత్యం

పాల్కురికి సోమనాథుని బసవ పురాణంలోని బాల్యం వర్ణనను బాలసాహిత్యంగా చెప్పవచ్చు. నాచన సోమనాథుడు, శ్రీనాథుడు, మొదలైన కవులు కూడా తమ రచనల్లో పిల్లల ఆటలు, పాటలు వర్ణించారు. సుమతి శతకం, వేమన శతకం తదితర శతకాలలో కూడా బాల సాహిత్య ఛాయలు కనిపిస్తాయి.

మహాభారతం, రామాయణం, బసవపురాణం, కేయూర బాహు చరిత్ర. పోతన భాగవతం మొదలైన గ్రంథాలలో బాలసాహిత్యం వికాసదశలు మనకు కనిపిస్తాయి. ఆధునిక తెలుగు బాల సాహిత్యానికి మూలం కాశీ మజిలీ కథలు, పంచతంత్ర కథలు. ఆధునిక యుగంలో బాల సాహిత్యం ఎన్నెన్నో మార్పులు సంతరించుకున్నది. బాలసాహిత్యం పురోగతి సాధించినది. గేయ, పద్య, గద్య, రూపాలలో బాల సాహిత్యం కన్పిస్తున్నది. చిన్నయ సూరి నీతిచంద్రికలో కథలుగా వ్రాశాడు. కందుకూరి వీరేశలింగం, వెంకటరత్నం పార్వతీశ కవులు బాలసాహిత్యాన్ని వెలువరించారు. నీతి దీపిక, నీతి కథ మంజరి, బాల గీతావళి ఆ కోవలోకే వస్తాయి.

తెలంగాణ సాహిత్యంలో 12వ శతాబ్దానికి చెందిన ప్రసిద్ధ కవి పాల్కురికి సోమన తొలిసారిగా జోలపాటలను మన కందించాడు. 'జోసరచుచు సన్ను తిబాడు' అంటూ జోలపాటను పేర్కొన్నాడు. రాగుంజు పోగుంజులాట, కుందెన గుడి, చప్పట్లు, గుడిగుడి గుంజం గుంజారాగం, సిట్లపొట్లాట, దాగుడు మూతలను తొలిసారిగా మనకందించాడు. ప్రాచీన బాల సాహిత్యం అధికంగా గేయరూపంలో ఉండేదని చెప్పవచ్చు.

పాల్కురికి సోమన అనంతరం అనంతామాత్యుని భోజరాజీయం, కొరవిగోపరాజు సింహాసన ద్వాత్రిశక మొదలైన గ్రంథాల్లో బాలసాహిత్యం సందర్భానుసారంగా ప్రస్తావించబడింది. పోతన భాగవతంలో బాల కృష్ణుని ఆటలను వర్ణిస్తూ రాసిన గేయాలు ప్రముఖమైనవి. మడికిసింగన రాసిన 'సకలనీతి సమ్మతం', వెలిగందుల కందనామాత్యుడు రాసిన 'నీతి తారావళి', వెలిగందుల నారాయణ రాసిన 'మహా భాగవత ఏకాదశ ద్వాదశ స్కంధాలు', వేములవాడ భీమకవి చాటు పద్యాలు, చరికొండ ధర్మన 'చిత్రభారతం' శరబాంక కవి 'శరబాంక లింగ శతకం', శేషప్ప నరసింహ శతకాలు మొదలైనవి నీతిని ప్రబోధిస్తాయి.

ఆధునికంగా మర్యాదరామన్న కథలు అక్బర్ బీర్బల్ కథలు మొదలైన కథల పుస్తకాలు బహుళ ప్రచారంలో ఉన్నాయి.

అప్పటి సాహిత్యం నేటి పిల్లలకు సరిపోదు. పంచతంత్ర కథలు, జాతక కథలు, ఈసపు కథలు, కాశీ మజిలీ కథలు, అల్లావుద్దీన్ అద్భుత దీపం కథలు, సింద్‌బాద్ సాహసయాత్రలు మాత్రమే చాలవు. విలువలతో కూడిన విద్య, ఉల్లాసం కలిగించే కథలు, ఊహాల్లోకి తీసుకువెళ్లే కల్పనా సాహిత్యం అవసరమే కానీ ఇవాళ్టి స్పీడు యుగానికి సరిపడే కొత్త పంథాలో వ్రాసిన రచనలు కావాలి.

ఈ విషయాన్ని కొన్ని పత్రికలు ముందే గుర్తించాయి. గృహలక్ష్మి పత్రిక 1930 సెప్టెంబర్ నుంచి ప్రత్యేకంగా పిల్లల కోసం 'బాల విజ్ఞాన శాఖ' అనే కొత్త శీర్షిక ప్రారంభించింది. తొక్కు పల్కులు, చిక్కు ప్రశ్నలు, పొడుపు కథలు, వినోద కథలు, చిట్టి కథలు, నీతి కథలు, పిట్టకథలు, విజ్ఞాన విశేషాలు, పిన్ని లేఖలు, కొన్నేళ్ల పాటు ప్రచురించింది.

తరువాత కాలంలో బాల సాహిత్యాన్ని కొత్త పుంతలు తొక్కించింది మాత్రం భారతి, బాలకేసరి, బాల తదితర పత్రికలు. అదే ఒరవడిని నేటి పత్రికలూ కొనసాగిస్తున్నాయి. పిల్లల కోసం ఓ పేజీని ప్రత్యేకంగా కేటాయించి వారిపట్ల తమకున్న ప్రేమను, బాధ్యతను నిరూపించుకుంటున్నాయి.

పిల్లలకు వినోదం, విజ్ఞానం, వికాసం అందించడంలో భాగంగా పద వినోదం, గడి-నుడి, గణితంలో గమ్మత్తులు, తేడాలను గుర్తించడం, లెక్కలతో చిక్కులు, విడ్డూరం, పదవ్యూహం, దారి కనుక్కోండి, విడదీసి కనుక్కోండి, ఇచ్చిన తెలుగు అక్షరాలతో ఇంగ్లీషు పదం కనుక్కోండి, జంతర్ మంతర్ , డైలీ సుడోకు, చుక్కలు కలపండి, పొడుపు ? విడుపు, మీకు తెలుసా?, చిలిపి ప్రశ్న, మెదడుకు మేత, బొమ్మలతో ప్రశ్నలు, సైన్సు సంగతులు మొదలైనవి ఉన్నాయి. అయితే ఈ ప్రయత్నం ఎంతమాత్రం సరిపోదు.

ఆధునిక బాలసాహిత్యం గద్య, పద్య, గేయ రూపంలో విస్తృతంగా వ్యాప్తిలోకి వచ్చింది. పిల్లలకు సరళమైన భాషలో రచనలు చేసి బాల సాహిత్యాన్ని ఎక్కువగా వెలుగులోకి తెచ్చింది ఈ కాలంలోనే. రామాయణ, మహాభారత, భాగవత కథలను పిల్లలకు అర్థమయ్యే విధంగా ఎందరో రచయితలు సులభ శైలిలో రచించి అందించారు. ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల తెలుగులో అనేక బాలసాహిత్య రూపాలు వెలుగులోకి వచ్చాయి. వీటిని ప్రాచుర్యంలోకి తెచ్చాయి ఆనాటి బాలల పత్రికలు. బాల సాహిత్య వికాసానికి, ప్రచారా నికి బాలల పత్రికలు తమదైన పాత్రను పోషించాయి. ఆధునిక బాల సాహిత్యంలో గేయాలు, కథలు, నాటికలు, నీతి శతకాలు, 'బుర్ర' కథలు, నవలికలు, నృత్యరూపకాలు, నృత్యగేయ నాటికలు, బాల విజ్ఞాన సర్వస్వాలు, జీవిత చరిత్రలు ప్రముఖమైనవి.

తెలంగాణలో ప్రసిద్ధులైన కవిపండితులు డా.సి.నారాయణ రెడ్డి, దాశరథి, పి.యశోదారెడ్డి, డా॥కపిల వాయి లింగమూర్తి, గడియారం రామకృష్ణ శర్మ మొదలైనవారు బాలలకోసం అనేక పద్యాలను, గేయాలను, నీతికథలను, నాటికలను, నవలలను, జీవిత చరిత్రలను రచించారు. ఆచార్య బిరుదురాజు రామరాజు 'తెలంగాణ' పిల్లల పాటలు, త్రివేణి పిల్లల పాటల పేర్లతో పుస్తకాలను వెలువరించారు. గడియారం రామకృష్ణశర్మ 'వీరగాథలు' అనే బాల వీరుల కథలను మనింకోడు రామయ్య 'తాతయ్య కథలు', 'ఆశా లువ' నవల, దీక్ష, ఆహుతి, పాకాల యశోదారెడ్డి నక్కబావ, బడిపెద్ద, బుచ్చిగాడు వంటి చాలా కథలను రచించింది. ఆచార్య ఎన్వీ రామారావు 'శ్రీ సత్యసాయి అవతారం దశావతార గాథలు'లను రచించాడు.

గాదిరాజు సత్యనారాయణరాజు 'బాల విజ్ఞానలహరి'ను రచించాడు. డి.ఎస్.బాబుదేవిదాస్‌రావు 'నెహ్రూజీ వ్యక్తిత్వం మీద జీవిత చరిత్రను వెలువరించాడు. డాక్టర్ ఎం.రాములు చిన్నారుల కథలు, సిసింద్రుల కథలు, రామ భాషితంను రచించారు. గుర్రాల లక్ష్మారెడ్డి 'వెన్నెల జల్లులు' అనే గేయ సంపుటిని వెలువరించాడు. లక్కరాజు నిర్మల 'అక్షరమాల' అనే పిల్లల గేయ సంపుటిని, ఆచార్య జన్ను రాఘవులు 'బాలగేయాలు'ను, జి.సురేందర్ 'బాలకథాలహరి' కె.పుష్పలత 'పసిడి హృదయాలు' అనే గేయ సంపుటాలను వెలువరించారు. వెంకటేశ్వర్ రెడ్డి 'గుణనిధి చేసిన తప్పు' బాల కథలను వెలువరించాడు. బి.పద్మయాచార్య 'వెన్నెల్లో కప్పలు' నృత్య రూపకాన్ని రచించింది. డాక్టర్ మలయశ్రీ 'బంగారు బొమ్మలు, తేనె చినుకులు, చుక్కల కోసం, పల్లెసీమ' అనే బాలల గేయా లను, రేగులపాటి కిషన్‌రావు 'ప్రగతి పాటలు కొత్త పాటలు', 'మల్లె మొగ్గలు' రేగులపాటి విజయలక్ష్మి 'పరిష్కారం', 'అంతరించిన ఆచారాలు', గర్షికుర్తి రాజేంద్ర 'బాల సాహిత్య గేయమాల', డా॥ వడ్డేపల్లి కృష్ణ 'చిరుగజ్జెలు' ను, టి.వేదాంతసూరి బాలల కోసం 16 పుస్తకాలను రచించారు. డా॥జె.బాపు రెడ్డి 'ఆటలు పాటలు, ప్రగతి పాటతోట, బాలహేల' గ్రంథాలను వెలువరించారు. వాసాల నర్సయ్య 'వాసాల బాలగేయ సుమాలు, తపాల ప్రపంచం' మొ॥ పుస్తకాలను రచించారు. గరిపెల్లి అశోక్ గారు ఎంకటి కథలు, బడిపిల్లల కథలు, ఆవు పులి కథ, పుస్తకాలు వెలువ రించారు. డా. నలిమెల భాస్కర్ 'ఈత రం పాటలు' పుస్తకాన్ని వెలువరిం చారు.

ప్రసిద్ధ బాల రచయిత రెడ్డి రాఘవయ్య 50కి పైగా బాల సాహిత్య రచనలు చేశారు. గేయాలు, గేయ కథలు, నవలలు, విజ్ఞాన విషయాలు జీవిత చరిత్రలను రచించారు. 'బాల సాహిత్య నిర్మాతలు' 'నేతాజి సుభాష్ చంద్రబోస్ కథ'లను రచించారు. ఐతా చంద్రయ్య 'పొట్టి శ్రీరాములు, రాణి రుద్రమదేవి, కందుకూరి వీరేశలింగం', టంగుటూరి ప్రకాశం, చందమామ పదాలు' మొదలైన బాల సాహిత్య రచనలు చేశారు. డా॥ బి.దామోదరరావు 'కథలు కథలుగా'య 'ఈ సామెత మీకు తెలుసా?' అనే పుస్తకాలను రచించాడు. ఇంకా వావిలాల భూపతి రెడ్డి, డాక్టర్ పత్తిపాక మోహన్, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, అమ్మిన శ్రీనివాస రాజు, మేకల మధుమోహన రావు, అమ్మన చంద్రారెడ్డి, బోయ జంగయ్య, కందేపేరాణి ప్రసాద్, ఎన్నవెల్లి రాజమౌళి, వారాల ఆనంద్, గుమడాల చక్రవర్తి గౌడ్, డా॥సి.వి. జయ వీరరాజు, పుప్పాల కృష్ణమూర్తి, పానుగంటి మల్లేశం, దూడం నాంపల్లి, వీధుల రాంబాబు, వాసరవేణి పరశురాం, మేరెడ్డి యాదగిరిరెడ్డి, రాకు మార, డా॥ ఎర్రోజు ఆదినారాయణ, పైడిమర్రి రామకృష్ణ, భూపాల్, గరిశకుర్తి శ్యామల, గంధం సరసయ్య, వాసాల వెంకటేశ్వర్లు, మాడిశెట్టి గోపాల్, సూరారం శంకర్, నాగుల చిన్నయ్య, తోకల రాజేశం, పుల్లూరు జగదీశ్వర రావు, నామని సుజాత దేవి, బొబ్బిలి జోసెఫ్ , ఉండ్రాళ్ల రాజే శం, యాదవరం చంద్రకాంత్, వర్కొలు లక్ష్మయ్య ,బైతిదుర్గయ్య, కాంతి కృష్ణ, వెల్పుల రాజు, సామలేటి లింగమూర్తి, పెండెం వెంకటేశ్వర్లు, కోణం పరశురాములు, బసవరాజ్ కుమార్, గంగా శ్రీనివాస్, ఆరుమాళ్ల చిరంజీవి మొదలగువారు బాల సాహిత్య సృజన చేస్తున్నారు. నేటి బాలలు వ్యక్తిత్వ వికాసానికి అవసరమయ్యే సాహిత్యం రావాల్సి ఉంది. కథలు, గేయాలు, కవితలు, వ్యాసాలు, కార్టూన్లు ఇలా ఏ రూపంలో వచ్చినా పిల్లల బాలసాహిత్యాన్ని సుసంపన్నం చేయాల్సిన అవసరం ఉంది. పిల్లల శ్రేయస్సు కోరి ఎన్ని మంచి పుస్తకాలు వచ్చినా మానవత్వం, పరోపకారం, పెద్దలను గౌరవించడం వంటి విషయాలు చెబుతూనే మిగతా వాటిపైనా వారి అవగాహనకు తగిన రీతిలో చెప్పాలి. అప్పుడే సమాజానికి మంచి బాల సాహిత్యం ఇచ్చినట్లవుతుంది.

> "పిల్లల శ్రేయస్సు కోరి ఎన్ని మంచి పుస్తకాలు వచ్చినా మానవత్వం, పరోపకారం, పెద్దలను గౌరవించడం వంటి విషయాలు చెబుతూనే మిగతావాటిపైనా వారి అవగాహనకు తగిన రీతిలో చెప్పాలి. అప్పుడే సమాజానికి మంచి బాల సాహిత్యం ఇచ్చినట్లవుతుంది."

> "అప్పటి సాహిత్యం నేటి పిల్లలకు సరిపోదు. పంచతంత్ర కథలు, జాతక కథలు, ఈసపు కథలు, కాశీ మజిలీ కథలు, అల్లావుద్దీన్ అద్భుత దీపం కథలు, సింద్‌బాద్ సాహసయాత్రలు మాత్రమే చాలవు."

అమ్మ మాట

అమ్మ మాట వినాలి
పాల బువ్వ తినాలి.

తాత కథలు వినాలి
అవ్వ కబుర్లు వినాలి.

పిన్ని పాట నేర్వాలి
అత్తతో ఆటలాడాలి.

బడికి చక్కగా వెళ్ళాలి
క్రమశిక్షణతో మెలగాలి.

ఉల్లాసంగా గడపాలి
ఐక్యతగా ఉండాలి.

ఆరోగ్యం పాటించాలి
చదువులు బాగా చదవాలి.

అందరి మన్నన పొందాలి
ఉన్నతులుగా ఎదగాలి

-కయ్యూరు బాలసుబ్రమణ్యం
9441791239

మారుతున్నబంధాలు

రక్తసంబంధాలు రకరకాలు
భార్యా భర్తల సంబంధాలు
తండ్రి కొడుకుల అనుబంధాలు
తల్లికూతుళ్ళ ప్రేమానురాగాలు
అన్నాతమ్ముల రక్తసంబంధాలు
గొంతెమ్మ కోర్కెల విషవలయాల
సుడిగుండాల మధ్య చిక్కుకొని
హత్యలకు ఆత్మహత్యలకు దారులు
వేసుకుంటూ దేనికి వెనుకాడటంలేదు
శారీరకోర్కెల కోసం పేగుబంధాలసహితం
క్షణికోన్మాదాలకు బలిచేసుకుంటున్న వైనం
వ్యసనాలకు బానసలై జన్మనిచ్చి
పెంచి పోషించినవారినే చంపుకుంటున్నారు
కామ కోర్కెలకు వావివరుసలలెక్కచేయక
శిషువుల వృద్దులను మృగాలై బలిచేస్తున్నారు
పాలివాండ్లు అవసరాన్కి ఆదుకొమ్మంటారు
స్నేహితుల్లా నటిస్తు అవసరాలు తీర్చుకుంటారు
స్నేహితుడు కష్టాల్లో ఉంటె అందరు దూరమే
నేటి మానవసంబంధాలు వ్యాపారమయమే
ఎవరికి మౌతారని వైరాగ్యంలో బంధుజనం
జగమేమాయని వేదాలలోని సారమింతేననే
మనసులే నియంత్రపు మానవ లోకమిపుడు
విస్తరిస్తున్న వింతప్రపంచపు పోకడలు
వేళ్ళూనుకుంటున్నాయంతట.

- సుదర్శనం వేణుశ్రీ
సెల్: 8328067855

దేదీప్య హిందూ ద్వీపకల్పం?!

భారతి నాగరికత అతి పురాతనం
బహుభాషల సుందర గళ హారం
కుల మతాల పరిమళ ఐకమత్యం
భిన్నత్వ లక్షణమేగా నా భారతం
విభిన్న సంస్కృతుల సమ్మిళితం
ఆర్యుల వేద సుగంధ హిందూస్థానం
దేదీప్యమాన హిందూ ద్వీపకల్పం
స్వర్ణ భారతి సుశీల సౌందర్యం !

హిమగిరులే పెట్టని అభేద్య కంచెలు
బంగాళాఖాత భారీ భద్రతల అలలు
అరేబియా సాగర సురక్ష సరిహద్దులు
గంగా సింధూ దక్కన్ మైదాన సిరులు
వింధ్యా పర్వత ఔషధ వన వనరులు
దక్కన్ పీఠభూమి దివ్య ధగధగలు !

జీవ నదులే దేశ దేహ జల నాళాలు
విశ్వ తేజోమయ ప్రజాస్వామ్య జ్యోతులు
ప్రపంచానికే ఆదర్శ మేధో వితరణలు
సమస్త మానవాళికే దీప స్తంభాలు
ఈర్ష్య జనక వారసత్వ సంపదలు
అమృత భారతి వజ్రోత్సవ సంబరాలు !

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

అక్షర నేత్రాలు

చీకటి పరుచుకున్న నేలపై
తెల్లారని జీవిత చక్రాల అడుగుల
కనుల పొరల్లో అక్షరానికి నోచుకోని
పల్లె రొట్టె దుఃఖపు రెక్కలే మిగిలాయి
అందుకోలేనంత
అక్షరాలకు దూరంగా.. !

సామాన్యుల బతుకులకు వెలుగులా
సామాజిక చైతన్యానికి దిక్సూచిలా
ప్రతి పాళీ మస్తిష్కపు పొరను తొలిచి
నిలిచే హృది విస్ఫోట పుష్పాలు.

నిత్యం నిలదీసే ఆయుధంగా
సత్యం ప్రకటించే సాధనంగా
దేనికి తలవంచక ధిక్కార అక్షరమై
ప్రశ్నలను సంధించే ఆయుధంగా
జనహృదయాలను గెలిచే
గీటురాయి ఆనవాళ్లు.

మలినమైన వ్యవస్థ లోటుపాట్లను
వ్యాధుల్లా పాకుతున్న స్వార్థాలను
చీకటి అకృత్యపు ఆనవాళ్లను
కూకటి వేళ్లతో ఛేదించి
శస్త్రచికిత్సలు చేసే
ప్రత్యక్ష క్రాంతి ప్రేరేపకాలు.

గాయాలై నేల తాకిన
దుఃఖాలై నదిలా పారిన
రక్తసిక్తమై రోడ్డుపై పారిన
ఆనాధ శవాలై కనపడిన
అందరికీ వార్తా స్రవంతిలా
తొలి పొద్దు కూతలా
భావుకతను నెమరు వేసి
మనసును తట్టిలేపే ఉత్ప్రేరకాలు.

జవాబుదారితనం లేని వాళ్ళను
అబద్దాలను పలికే వాళ్ళను
అన్యాయాలను చేసే వాళ్ళను
దుర్మార్గపు పనులను
ఆచరించే వాళ్ళను ఖండిస్తూ
లిప్తపాటు కాలమున
ఆలోచన మెతుకునకూ
స్పందించే అగ్నికణపు
సాయుధ జ్ఞాన క్షేత్రాలు.

బతుకు తెరువుకు దారిచూపి
నీ మీద నీకు భరోసా పెంచే
ఆశకు ఆశయాలకూ
ఆత్మ విశ్వాసాన్ని కల్గించే
మనోధైర్యాన్ని పెంచి
శిథిలమైన అంతరంగ నవచైతన్యాన్ని
ఉవ్వెత్తున నిద్రలేపి
శత్రువు పై సంధించే తూటాలు.

మత్తడి దుంకి అలుగు పారినట్టు
గరిక మెలచీ పచ్చదనం కనబడినట్టు
వడబోసిన కిటికీలోంచి
నిజానిజాలు వొలకబోసినట్టు
జ్ఞానదోయాన్ని పెంచే
స్మరణీయా చరిత్రగ్రంథాలు
అక్షర నేత్రాలు

-డాక్టర్ పగిడిపల్లి సురేందరు
8074846063

నవలోకం !

...
నమ్మకానికి నైరాశ్యం పట్టినా
పట్టుదలకు నైవేద్యం పెట్టినా
కోరికలకు గొళ్ళెం ఊడినా
ఆలోచనలకు కళ్ళెం తెగినా
జీవితం నడుమంత్రంగానే
నమిలి మింగేస్తుంది !

అనుకోకుండా జీవితంలో
అనుభవమైనవి కొన్ని అన్వయిస్తే ,
సృష్టిలో ఎవరి చరిత్రలోనైనా
సంతోషాల మెరుపులు స్వల్పంగా,
బాధలే అధికంగా గుర్తుంటాయి !
మామూలు అర్థాన్నిచ్చే ఈ చిన్న
పదాలు చదవడానికి పెదాలకంత
సమయం పట్టక పోవచ్చేమోగాని ...
అర్థం చేసుకోవడానికి మాత్రం
అనుకోనంత కాలమే పట్టొచ్చు !
జీవితకాలం కూడా పట్టొచ్చు !
ఒక్కో సారి అర్థంకాకుండానే
జీవితం ముగిసి పోవచ్చునేమో !
అందుకే ,
స్నేహమైనా , ప్రేమైనా
ఎంచుకున్న మనసుకు
బాధలను వడగట్టె గుండె ,
కన్నీళ్ళను పసిగట్టె నేర్పు
మౌనాన్ని చదివే ఓర్పు
మైమరపించే మనోవికాసమున్న
మనసెరిగిన స్వచ్ఛమైన స్నేహంతో
అర్థం చేసుకునే ఆత్మబంధంతో
ఆవేదన పారదర్శకంగా పంచుకుంటే
ఆత్మఘోష అమాంతం ఆవిరైతుంది
మనసు మరో నవలోకాన్ని చూస్తుంది
ఆ నమ్మకమే మనసుకిచ్చే విలువ !
ఆ వ్యక్తిత్వమే స్నేహానికి వేసే శాలువ !

- రాజేశ్
9440460490

చిగురించిన వసంతం

పడిపోయానని అల ఎప్పుడూ
లేవడమాప లేదు!
అడుగులు తడబడుతున్నాయని
పసి పాపలు నడకనాపలేదు!
అమావాస్య చీకటి ఆవహించిందని
తారకలు నిదురించలేదు!
రాలిపడిన పండు నుండి
విత్తనం మొలకెత్తడం మానలేదు!

ఆకులు రాలి మోడైన చెట్టు
వసంతంలో కొత్త చిగురులు వేసి
పునర్వైభవాన్ని తెచ్చుకోవడమాపలేదు!

ఏదీ ఆగలేదు
మరి నువ్వెందుకాగడం!

ఓటమి గెలుపును పొందే
కొత్త పాఠమని మరిచి...
మృత్యువును కౌగిలించుకుంటే ఎలా...
కన్నవారి
ఆశా జ్యోతులనార్పివేస్తే ఎలా...
ఓడిన చోటును
గెలుపుతో పూరించవచ్చు!

ఆత్మ విశ్వాసంతో ముందడుగేస్తే
బతుకున వసంతం చిగురించదా!

-వెగ్గలం ఉషశ్రీ
9440370066

సార్థకత

ఏమి లేవని బాధపడకు...
అన్నీ ఉన్నాయని గర్వపడకు!
ఏది ఎప్పుడు ఉంటుందో?
ఏది ఎప్పుడు పోతుందో
ఎవరికి తెలియదు!
శాశ్వతం కాని వాటి కొరకు
ఆరాటాలు వలదు.,
ఎవరికి ఏది దక్కాలో
అదే దక్కుతుంది.!
దక్కకుండ పోయేదేదో
దక్కకనే పోతుంది.!!
ఆశల వెంట ఆరాటపడుతూ
నిండైన జీవితాన్ని బుగ్గి పాలు చేసుకోకు.!
డబ్బు,దాంభికాలు ఎప్పటికి శాశ్వతం కావు,
అధికారం, హోదా అంతకన్నా కాదు!

శాశ్వతం అనేది మంచితనం
అని తెలుసుకో.,
ఎప్పటికైనా పేరు ఒక్కటే
శాశ్వతం అని గ్రహించుకో!
జీవిత గమనంలో
మంచి పేరును సంపాదించుకో..
జీవితానికి సార్థకతను
ప్రసాదించుకో..!!

-ఎన్.. రాజేష్
9849335757

రాయాలనిపిస్తే రాసేయ్ .

రాయాలనిపిస్తే రాసేయ్ ...
మదమెక్కిన మృగాళ్ళరాక్షసత్వం పై
నానా గడ్డితినే రాజకీయనాయకులపై.

రాయాలనిపిస్తే రాసేయ్ ...
గృహ హింస పెట్టే ఖూనికోరులపై
అవినీతికి పాల్పడే అధికారులపై.

రాయాలనిపిస్తే రాసేయ్ ....
భ్రూణహత్యలకు పాల్పడే భ్రష్టులపై
వృద్ధ తల్లి,దండ్రులను చూడని త్రాష్టులపై.

రాయాలనిపిస్తే రాసేయ్ ....
నమ్మకాన్ని సొమ్ము చేసే చిట్ ఫండ్లవాళ్ళపై
రైతుల కష్టాన్ని దోచుకునే దగా దళారులపై.

రాయాలనిపిస్తే రాసేయ్ ....
కల్తీ సరుకులమ్మి దోచుకునే వ్యాపారులపై
నోట్లకు కక్కుర్తిపడి ఓట్లమ్ముకునే ఓటర్ల పై
రాయాలనిపిస్తే రాసేయ్ ...
ధనాన్ని దోచుకునే కార్పోరేట్ ఆసుపత్రుల పై
తీసుకున్న జీతానికి న్యాయంచేయని ఉద్యోగులపై.

రాయాలనిపిస్తే రాసేయ్ ...
కరెన్సీ కోసం న్యాయాన్ని చంపేసే లాయర్లపై
అమ్యామ్యాలకోసం చట్టాన్ని చుట్టేసే పోలీసులపై.

రాయాలనిపిస్తే రాసేయ్ ....
దేశసమగ్రతను దెబ్బతీసే ఉగ్రవాద ముష్కరులపై
సుపరిపాలన అందించని ప్రజాపాలకులపై.

రాయాలనిపిస్తే రాసేయ్ ....
విద్యను వ్యాపారంచేసే కార్పోరేట్ కళాశాలలపై
ఓర్వలేక బురదచల్లే కుహనాకవులపై.

రాయాలనిపిస్తే రాసేయ్ ....
రాసేస్తే పోయేదేమిలేదు బానిస సంకెళ్ళు తప్ప

-కయ్యూరు బాలసుబ్రమణ్యం
9441791239

నాతో నేను.

ఏకాంతం ఎప్పుడు ఒంటరి కాదు.
ఒక్కోసారి ఒంటరి ఆలోచనలన్నీ..
నన్ను నేను ప్రశ్నించుకునేలా చేస్తాయి.
కాలం విసురుతున్న ప్రశ్నలకు..
సమాధానం కోసం నన్ననేనే వెతుక్కుంటాను.
మదిలో మొదలైన సందేహాల నివృత్తికి..
నేను... నా ఆలోచనలు మిత్రులమై సాగిపోతాం.
నాతో నేను ఒంటరిగా ప్రయాణిస్తాను.
రేపటి జీవితకాలాన్ని కలగంటు.

శూన్యపు ప్రపంచంలో విహరించినవాన్ని.
ఒంటరి పక్షినై నింగిఅంచులను ముద్దాడాలని
ప్రయత్నంలో ఒడిపోని సైనికుడినై..
సాగిపోయిన నిస్సహాయపు అమాయక జీవాన్ని.
రంగుల సీతాకోకచిలుక నాలాగే ఒంటరిగా
ఎగురుతుంది.
తన రంగులన్ని నా దోసిట్లో పోసి.
తుమ్మెద మకరందాన్ని జుర్రుకొని ఒంటరిగా
నా దగ్గరకు వచ్చింది.
నోటిలో తీపితనపు చక్కెరలో నను తడుపుతూ.

నిత్యం నాతోనాకే పోరు.
ఎవరుపట్టించుకొని సమాజంలో..
చల్లని గాలినై శ్వాసించుకుంటున్నాను.
నీటి చమురునై దాహాన్ని తీర్చుకుంటున్నాను.
రక్తపు చుక్కలను నేలరాల్చి..
బుక్కెడు బువ్వను పోగేసుకుంటున్నాను.
గుండెలనిండా దుఃఖాన్ని నింపుకొని..
రోధిస్తున్నపుడు..కన్నీరు నాకు తోడుంటుంది.
నేలరాలిన అశ్రుదారలను అక్కునచేర్చుకొని
పుడమి నన్ను ఓదార్చుతుంది.

నాతో నేను ప్రయనిస్తున్నాను.
నిత్యం కాలంతో యుద్ధంచేస్తూ.
నన్ను నేనే ప్రశ్నించుకుంటున్నాను.
ఓటమి నిత్యం తలుపుతట్టినపుడు.
నాతో నేను గమ్యాన్ని వెతుక్కుంటూ..
సాగుతున్నాను.
విజయం దరిచేరెవరకు.

-అశోక్ గోనె
9441317361.

రైతు సంతోషం

(కథ)

ఒక రాజుగారు తన పుట్టినరోజున పంట పండించిన రైతులకు అందరికీ బహుమతిని ఇవ్వాలనుకొని వారిని పిలిపించాడు. రైతులు ఒక్కొక్కరు వచ్చి వరుసగా నిలబడి ఆ కానుకను అందుకొని రాజును దీవించి వెళుతున్నారు. సోమయ్య అనే రైతు ఆ వరుసలో నిలబడి రాజు వద్దకు వెళ్లగానే అతడు ఏడవ సాగాడు. అప్పుడు రాజు " ఏమోయ్ ! నా ఈ సంతోష సమయంలో నీకు ఏమైంది ? ఎందుకు ఏడుస్తున్నావు?" అని ప్రశ్నించాడు. అప్పుడు సోమయ్య" మహారాజా! నా పొలం ఈ సంవత్సరము అతి తక్కువ పండింది. గత మూడు సంవత్సరాలుగా ఎందువల్లనో నా పంట క్రమేపి తగ్గుతూ వస్తున్నది. నాకు ఉన్నది ఒకే ఒక ఎకరం పొలం. బహుశా వచ్చే సంవత్సరము అది అసలే పండకుండా ఉంటుందేమో! నేను మీ బహుమతికి అర్హుడను కానేమో అని నాకు దుఃఖం వచ్చింది "అని అన్నాడు. అప్పుడు రాజు వెంటనే గ్రామాధికారిని పిలిపించి "ఇతనికి ఉన్న ఆ పొలంతో పాటు నాణ్యమైన మరొక ఎకరం భూమి కూడా ఇప్పించండి "అని ఆదేశించాడు. రైతు ఎంతో సంతోషించి రాజును దీవించి వెళ్ళిపోయాడు.

మరునాడు సోమయ్య రాజ్యదర్శనం కోరాడు. రాజు అతన్ని రమ్మని "ఏమైంది ? నీకు గ్రామాధికారి భూమిని ఇవ్వలేదా!" అని ప్రశ్నించాడు. " లేదు మహారాజా! అతడు భూమిని ఇచ్చాడు. కానీ మా పొలంలో నిన్న నా కొడుకు ఆ పొలం బీటలు వారిందని దాన్ని తవ్వాడు. అక్కడ నాకు నిధి నిక్షేపాలు దొరికాయి. ఆ నిధి నిక్షేపాలు మీకు అప్పగించడానికి వచ్చాను" అని అన్నాడు ఆ రైతు . అప్పుడు రాజు అతని నిజాయితీకి సంతోషించి "ఆ నిధి నిక్షేపాలు కూడా మీవే .నీవు, నీ కొడుకు మీకు ఇచ్చిన పొలంలో పంటలు పండించుకొని మీరే తీసుకోండి. మీ నిజాయితీకి అది బహుమానం "అని అన్నాడు.

ఆ మాటలకు సోమయ్య సంతోషించి" మహారాజా! ఆ నిధి నిక్షేపాలు నేను ఏం చేసుకోను. మీరే పేద రైతులకు వాటిని బహుమతి రూపంలో లేదా సాయం రూపంలో అందించండి. మాకు మీరు ఇచ్చిన ఈ భూమి చాలు. దీనివల్ల పదిమందికి మేము అన్నం పెట్టగలం. మేము శ్రమ చేస్తే మాకు కూడా ఆరోగ్యం కలుగుతుంది. సోమరిగా తింటూ కూర్చుంటే అనారోగ్యంతో పాటు ఇతరులకు సాయం చేయలేదే అన్న బెంగ ఉంటుంది" అని అన్నాడు రైతు.

రైతు మాటలకు రాజు ఎంతో సంతోషించి "నీలాంటి రైతులు ఉన్నంతవరకు నా రాజ్యంలో ఆహారానికి కొరత ఉండదు . నీకు ఏ సాయం కావాలన్నా ఈ రాజు ఉన్నాడని మాత్రం మరచిపోకు" అని అన్నాడు. అప్పుడు రైతు "మహారాజా! మీరు రైతుబాంధవులు .మీరు నిండా నూరేళ్ల జీవించండి" అంటూ దీవించి సంతోషంతో రాజును కీర్తిస్తూ వెళ్లిపోయాడు.

-సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
9908554535

అద్ద రూపాయి

ఆనాడు బడికి పోనని ఎడుస్తే
అర్ధ రూపాయి ఇచ్చి చదువుకు
సాగనంపేది అవ్వ...
అంబటాల్లకు బుక్కెడు సద్దిమూట
కట్టుకుని కైకిలికి వెళ్ళేది అమ్మ....

ఒంటి గంట కొట్టగానే
సర్కార్ బడి బువ్వ తిని
బడి ముందున్న అంగడికెళ్లి
షావుకారుకు అద్ద రూపాయి ఇచ్చి
రెండు కొబ్బరి గోలీలు తీసికొని
దోస్తుగాడు ఒకటి నేనొకటి చప్పరిస్తూ
తరగతిలోకి వెళ్లే వాళ్ళం...

పొద్దు ఊకంగానే బడి బస్తా
ఇంట్లో వేసి గల్లీ పోర గాళ్లతో
మాపటి వరకు ఆటలు ఆడి
పరుగు పరుగునా ఇంటికి వచ్చి
అమ్మ సద్దిగిన్నె వెతుకులాడి
అమ్మ తెచ్చిన మొక్కజొన్న
పల్లికాయ, పెసలు పెన్నంపై
వేగించి అవురా.. అవురామని
తిన్న రోజులు మధురం...
అద్ద రూపాయికై మారాం చేసిన
సందర్భాలు ఎన్నో.....



-మిద్దె సురేష్
9701209355

ఎండమావులు

ఆశించేది పూలవనం
దొరికేది ఎండమావులు
ప్రయత్న లోపం మాత్రం ఉండదు
మట్టిని త్రవ్వటం
గింజను నాటటం
ఎదుగుదలకై తపించటం తప్పదు
మరి అక్షర రైతును కదా!

-యలమర్తి అనూరాధ
9247260206

ఏమి జేతువు లింగ గంగలో కలిసె తెలుగు జూడంగ

తేటగీతులు.
అయ్యరో ప్రపంచ మన మహా కొలువుల
సభల సందడి మొదలాయె సంబరాల
గతము నందెన్నియో జరిగాయి జూడ
యేమి శోధించి సాధించిరిట తెలుగున.

ఒకరినొకరు పొగడుచు యింకొకరు నొకరు
చెక్క ముక్కలతో గుడ్డ ముక్కలలర
చేతురయ్య తీర్మానాలు చివరకేమి
తెలుగుకై పొందితిమి మేలు తిరిపెమైన.

దక్కలేదు తెలుగు నుడి తుక్కుదాయె
ఆంగ్లమన్న మక్కువగ నానంద మాయె
యేమి నొరిగేనిన్ని సభల యిందరుండి
పర నుడులు పర నాడుల బాగు పడెను
తెలుగు జనతకు ప్రభుతకు తెగులు బుట్టె

-రాఘవ మాస్టారు

చూడాలని ఉంది

చూడాలని ఉంది
కానీ సృష్టిలో కనపడగలదా!?
కనపడేవి ఎక్కువ ఈ సృష్టిలో
కనపడనివి ఇంకెన్నో ఈ సృష్టిలో
ఆ కనపడని అద్భుతాల వెనుక శక్తిని
చూడాలని ఉంది.....

చూడాలని ఉంది
కానీ సృష్టిలో కనపడగలదా!?
పువ్వులోని అందమైన పూరెమ్మలని
నవ్వులోని అందమైన నగుమోముని
సృష్టించిన అద్భుతశక్తిని
చూడాలని ఉంది.....

చూడాలని ఉంది
కానీ సృష్టిలో కనపడగలదా!?
ప్రవహించే నీరెప్పుడు పల్లమే ఉండాలని
దహించే దావాగ్ని ఎప్పుడు పైకే ఉండాలని
సృష్టించిన అద్భుతశక్తిని
చూడాలని ఉంది......

చూడాలని ఉంది
కానీ సృష్టిలో కనపడగలదా!?
భూమ్యాకాశ సౌరమండల జిల్లులు
సూర్యచంద్ర నక్షత్ర నానాది వెల్లులు
సృష్టించిన అద్భుతశక్తిని
చూడాలని ఉంది.......

చూడాలని ఉంది
కానీ సృష్టిలో కనపడగలదా!?
ఉగాదిలోనే వేపపువ్వు పూయాలని
వసంతంలోనే కోయిల కూయాలని
సృష్టించిన అద్భుతశక్తిని
చూడాలని ఉంది....

-సాకి
9951172002

కాలానికి వేడుకోలు

కాలమంటె కరిగి పోయేది కాదు
జరిగి పోయేది మాత్రమే.

అనుభవాలు అనుభూతుల తో
నిండిన పుటల పుస్తకమిది.

నిన్న నేడు రేపు మెట్ల నిచ్చెన
మా స్నేహాలను బంధాలను
కలిపి నిలబెడుతున్న
కాలానికి వందనం.

చెలిమి చెలిమెల సాదృశ్యం
కష్ట సుఖాల్లో కలగొలుపు తనాల
తనువులకు అభివందనం.
ఒకరి జీవిత పుటల్లో మరొకరు
ఆనందాన్ని నింపే
అక్షరాలవుతున్న
కాలానికి వందనం.

ఇదిలాగె కొనసాగింప జెయాలని
కాలానికి వేడుకోలు

-బి.ఆంజనీ దేవి
9909862730

సృజనాత్మక శిఖరం ఎం.టి.వాసుదేవన్ నాయర్

మలయాళ సాహిత్య రంగంలో ఎం.టి. వాసుదేవన్ నాయర్ రాసిన తర్వాతి నవల ఎప్పుడు వస్తుందా అని చూసే సాహిత్య అభిమానులు అమితంగా వున్నారు. ఎం.టి. గా ప్రసిద్ధుడయిన రచయిత, చలనచిత్ర దర్శకుడిగా శిఖరాయమానమయిన కృషి చేసాడు. ఆయన రచనలు సమకాలీన మానవ జీవితాన్ని వివరణాగానూ విస్తృతంగానూ చర్చించాయి. సామాజిక రాజకీయ ఆర్థిక స్థితిగతుల లోతుల్లోకి వెళ్లి మనుషులపై వాటి ప్రభావాన్ని అత్యంత కళాత్మకంగా చిత్రించాయి.

ఆయన్ని కేవలం మలయాళీ రచయితగానో ప్రాంతీయ భాషా రచయితగానో వివరించి పరిగణిస్తే అంతకు మించిన తప్పిదం ఇంకోటి లేదు. ఎందుకంటే ఎం.టి. మలయాళం భాషలో రాసినా భారతీయ స్థాయి రచయితే కాదు ఆయన అంతర్జాతీయ స్థాయి రచయిత. భారత దేశ అత్యున్నత సాహిత్య పురస్కారం 'జ్ఞానపీఠ' పురస్కారాన్ని అందుకున్నవాడు. అంతేకాదు మూడుసార్లు కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డులని అందుకున్నవాడాయన. సాహిత్య ప్రపంచం లోనే విలక్షణ మయిన రచనల్ని చేసిన ఎం.టి. సినిమా రంగంలో కూడా అంతే విలక్షణ సినిమాల్ని రూపొందించాడు ఎం.టి.. ఆయనకు సినిమా రంగంలో

ఎం.టి. అప్పటిదాకా మలయాళీ రచయితలు తీసుకున్న ప్రధాన ఇతివృత్తాలకు భిన్నంగా ఎం.టి రచనలు వైవిధ్యంగా నిలిచాయి. ఆయన 1984 లో రాసిన 'రాండమూజం' (SECOND TURN) మరొక పెద్ద మలుపు అనే చెప్పాలి. అందులో ఆయన మహాభారతంలోని భీముని పాత్రను భిన్నమయిన కోణం లో చిత్రించారు. భీముని పాత్రను అత్యంత మానవీయ కోణంలో పరిశోధించి చూపించారు. భీమున్ని చాలా తక్కువగా చూపించడాని నిజానికి భీముడు గొప్ప వాడని ఎం.టి తన రచనలో వివరించాడు.

1950 దశకం తొలినాళ్ళ నుండీ చిన్నకథలను ప్రారంభించిన వాసుదేవన్ నాయర్ 1958లో నాలుకెట్టు (కేరళ సంప్రదాయ గృహం), 1962లో అసురవిత్తు (రాక్షస బీజం), 1964లో మంజు (మంచు), 1969లో కాలం, 1984లో రాండమూజం (రెండవ సారి), విలపయాత్ర, పతిరావుం పకలోలిచెవుం (అర్ధరాత్రి, పగటివెల్తురు), వారణాసి తదితర నవలలను రాసారు. ఇవేకాక నాటికలు, పరిశోధనాత్మక, సాహిత్యాంశాల వ్యాసాలు, యాత్రాచరిత్రలు, ఆత్మకథాత్మక రచనలు రాశారు. సర్పబిందు, నాలుకెట్టు నవలల్లో ఉమ్మడి కుటుంబాల జీవితాల

-వారాల ఆనంద్
9440501281

రాష్ట్రపతి బంగారు పథకంతో పాటు అనేక రాష్ట్ర జాతీయ స్థాయి పురస్కారాల్ని అందుకున్నాయి. 1970వ దశకం లోనే అర్థవంత మయిన సమాంతర సినిమాల పైన మక్కువ పెంచుకున్న ఎం.టి సినిమా రచన పట్ల తన దృష్టి సారించాడు.

వాసుదేవన్ నాయర్ నేటి కేరళ రాష్ట్రంలోని భరతపుజ నది ఒడ్డున

కేరళ సామాజిక వ్యవస్థలో ఆధునికత తీసుకువస్తున్న మార్పుల గురించి వాసుదేవన్ నాయర్ ప్రస్తావించారు. మంచు నవలలోని కథాంశం ఇద్దరు వ్యక్తుల అర్థరహితమైన నిరీక్షణ గురించి ఉంటుంది. నైనిటాలుకు యాత్రికునిగా వచ్చిన యువకునితో ప్రేమానుబంధం కలిగిఉండి అతను తిరిగి ఎప్పుడు వస్తాడోనని యువతి ఆశాక్త, కొండజాతి స్త్రీ, ఆంగ్లేయ

వున్న కొడల్లూర్ గ్రామంలో 1933 జూలై 15న జన్మించారు. ఆ వూరు పాలక్కాడ్ జిల్లాకు చెందినది. ఆయన జన్మించిన నాటికి ఆ ప్రాంతం బ్రిటీష్ ఇండియాలోని మద్రాసు ప్రెసిడెన్సీ మలబారు ప్రాంతంలోనిది. ఆయన చిన్నతనం పున్నయుర్కుళం గ్రామంలో గడిపారు. కుమరనెల్లూరు గ్రామంలో పాఠశాల విద్యను, పాలక్కాడ్ (పాల్ఘాట్) వట్టలంలోని విక్టోరియా కళాశాలలో కళాశాల విద్యను పూర్తిచేసుకున్నారు.

ఎం.టి ఇంట్లో పెద్ద సాహిత్య వాతావరణం లేదు. వార్తా పత్రికలు పోస్టులో వచ్చేవి. త్రిస్సూర్ లో వున్న ఆయన పెద్దన్న ఎం.టి. కోసం పుస్తకాలు తెచ్చేవాడు. ఆయన నేరుగా ఫోర్త్ గ్రేడ్ లో చేరాడు. చిన్నపాటి నుండే పద్యాలు చదవడం. కంఠోపాఠం చేయడం పట్ల ఆసక్తి వుండేది. హై స్కూలు లో చేరింతర్వాత చదవడం విపరీతంగా పెరిగి ఏదయినా రాయాలనిపించేది. స్కూలుకు దగ్గరలో నివాసమున్న కవి అక్కితం

యాత్రికులకు జన్మించి తన తండ్రిని కలవాలని ఆశించే కుర్రాడి నిరీక్షణలు ఇతివృత్తంగా రాశారు.

ఇట్లా సాహిత్య రంగం కృషి చేస్తూనే సినిమా రంగం వైపునకూ దృష్టి పెట్టాడు ఎం.టి. మొదట స్క్రిప్ట్ రచయితగా ఆరంభమయిన ఆయన సినిమా రంగ జీవితం తన సాహిత్య సృజన రంగానికి తోడూ నీడగా నిలిచిందని చెప్పాలి. ఇక 1973 ఆయన రూపొందించిన "నిర్మాల్యం" సినిమా జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రం గా అవార్డును అందుకుంది. యాన రాసిన అనేక స్క్రీన్ ప్లే లు అంతకు ముందు ఆయన రాసిన చిన్న కథలే. అవనీ దాదాపుగా అప్పటి సామాజిక స్థితి గతులపైన అనేక ప్రశ్నల్ని లేవనెత్తేవి. ఆయన రచనలు 'ఇరుట్టింటె ఆత్మవు ('Soul of Darkness'), 'కుట్టి ఎత్తి' ('Little Big Sister'),..ఒప్పోల్ ('Oppo') ('Elder Sister')లాంటి ఆయన రచనలు సమాజం లో వున్న ద్వంద విలువల్ని చూపించాయి.

అచ్యుతన్ నంబూద్రి ఇంట్లో చాలా పుస్తకాలుండేవి. స్కూలుకు సెలవొస్తే చాలు వాళ్ళింట్లోకి వెళ్లి పుస్తకాలు తెచ్చుకుని చదవడం అలవాటు చేసుకున్నాడు. అట్లా అప్పటికే సుప్రసిద్ధులయిన అనేకమంది కవుల రచనల్ని ఎం.టి. చదివాడు. తాను స్వయంగా రాయడం ఆరంభించాడు. కానీ అవేవీ గొప్పగా లేవని అనేక కవితలు రాసి చించేసేవాడు. అది ఒకరకంగా ఆయనకు మంచి రచనలు చేయడానికి గొప్ప అనుభవాన్ని

ఆయన రచనలన్నీ విరివిగా ఇంగ్లీషులోకి వెళ్లి ప్రపంచ వ్యాప్తంగా చేరగలిగితే ఆయనకు నోబెల్ బహుమతి వచ్చే స్థాయి వుంది.

ఇంకా వానప్రస్థం ('Retreat') భాంధవం ('Bond'),పెరుంతచ్చన్ ('Master Craftsman') వీటన్నింటిలో ఆయన మానవ జీవితాల్లోని సంక్లిష్ట తలను గొప్పగా ఆవిష్కరించారు. ఆయన అనేక రచనల్లో సాంకేతిక ఉద్యతి కారణంగా కనుమరుగవుతున్న అనుబంధాల్ని ఆయన తన రచనల్లో చిత్రించారు. అట్లా కథలూ నవలలూ రాసి,

ఇచ్చింది. అప్పటికి పూర్తి గ్రామీణ నేపథ్యం వున్న ఎం.టి పత్రికలు ఉంటాయని అవి రచనల్ని ప్రచురిస్తాయని కూడా తెలీని స్థితి. మద్రాస్ నుంచి 'చిత్రకేరలం' అన్న పత్రికవచ్చేది. పెద్ద పెద్ద రచయితలు అందులో రాసేవాళ్ళు. దానికి ఎం.టి వీ.ఎన్. తెక్కపట్టు అన్న పేరుమీద ఒక

సినిమాలూ రూపొందించిన ఎం.టి "కథలు నవలలు రెండు ప్రత్యేక శైలీ కూర్పు పద్ధతులూ కలవి. అట్లే సినిమా కూడా అది మరింత భిన్నమయిన మాధ్యమం' అంటారు.

ఆయన రచనలన్నీ విరివిగా ఇంగ్లీషులోకి వెళ్లి ప్రపంచ వ్యాప్తంగా

వ్యాసం రాసి పంపాడు. పోట్టేక్కాట్ పేరు చూసి ఆయనా పేరు మార్చి రాసాడు. తర్వాత కరూర్ నిలకంఠ పిల్లే పేరు మీద, తర్వాత మూడో వ్యాసాన్ని తన స్వంత పేరు మీద రాసి పంపించాడు. మూడు మాసాల తర్వాత పత్రిక నుంచి సమాచారం వచ్చింది.

తన మూడు వ్యాసాలూ ప్రచురితమయ్యాయి. పత్రిక కాపీలను కుటిపురం స్టేషన్ కు వచ్చి తీసుకెళ్ళమని, అట్లా ఎం.టి రచనలు అచ్చుకావడం మొదలయింది. అప్పుడు ఇంకా జయకేరలం, కౌముది లాంటి పత్రికలూ వచ్చేవి. తన మొదటి షార్ట్ స్టోరి కౌముది లో

చేరగలిగితే ఆయనకు నోబెల్ బహుమతి వచ్చే స్థాయి వుంది.

కేరళ రాష్ట్రప్రభుత్వం ఇచ్చే దాదాపు అన్ని అవార్డులు వాసుదేవన్ నాయర్ కు లభించాయి.

ఆయన సాహిత్యం తో పాటు సినిమారంగాన్ని కూడా తన రెండవ కన్నుగా చూసాడు. ఆ క్రమంలో ఆయన రాసిన స్క్రిప్టులు తీసిన సినిమాలూ విశేష ప్రశంసల్ని అందుకున్నాయి.

మొదటి రోజుల్లో ఆయన పలు పత్రికల్లో సబ్ ఎడిటర్ గా పని చేసారు. 'మాతృభూమి' నుంచి వెలువడుతున్న మూడు పత్రికలకు సంపాదకుడిగా పని చేసారు. కేరళలో

అచ్చుయింది. వాళ్ళు పది రూపాయల పారితోషికం కూడా ఇచ్చారు. తన కాలేజీలో కొన్ని రోజుల తర్వాత తాను రచయితనని తెలిసి సహాధ్యాయులంతా కలిసి ఎన్నికల్లో నిలబెట్టారు. అంతే కాదు కాలేజీ చివరి రోజుల్లో ఎం.టి రచనల్ని ఒక చోట చేర్చి సంకలనం అచ్చువేశారు. అదే ఎం.టి మొదటి పుస్తకం. అట్లా ఆయన రచయితగా పలువురి దృష్టిని ఆకర్షించాడు.

1958లోనే ఆయన రాసిన మొట్టమొదటి నవల 'నలుకేట్టు'. అప్పటికే మళయాళ సాహిత్య రంగం లో శివశంకర పిల్లాయి, కురూప్ లు ఆరంభించిన సాహిత్య ఒరవడికి కొనసాగింపు గా నిలిచింది. తగజి శివశంకర పిళై తర్వాత అంతటి ఇమాజినేషన్ తో మళయాళ జీవితాల్ని ఆవిష్కరించిన రచయితగా ఎం.టి. ని పరిగణిస్తారు. గత యాభయి ఏళ్లకు పైగా మలయాళీ వచన సాహిత్యం లో ఎం.టి. అత్యున్నత స్థానం లో నిలుపుతారు సాహిత్య విమర్శకులు.

ఆయన రచనలకు అంత ప్రాచుర్యం, ఆయనకు అంతమంది అభిమానులు ఏర్పడడానికి ఆయన రాసిన శైలీ ఒక కారణం. కాగా ఆయన ఎంచుకున్న మలయాళీ జీవితం దాన్ని అత్యంత వాస్తవికంగా ఆయన సృజించిన తీరు ప్రధాన కారణాలు. కేరళ సామాజిక జీవితాల్ని ఆయన తన నవలల్లో నిజాయితీగా చిత్రించారు. ఆయన రచనలకు ప్రధాన ఇతివృత్తం కాన్వాస్ " 'కుడల్లూర్'. అదొక చిన్న గ్రామం. కానీ ఆ గ్రామం మొత్తం కేరళ జన జీవితాలకు ప్రతినిది. అంతే కాదు మొత్తంగా కేరళ వ్యవసాయ జీవితానికి ఆర్థిక స్థితికి అది ప్రతిబింబం. కుడల్లూరు ఫ్యూడల్ సామాజిక నేపథ్యం లో అణచివేత, దోపిడీ, కుల రాజకీయాలకు పెట్టించి పేరు.

అంతేకాదు పురుష స్వామ్యం వేళ్ళూనుకున్న వాతావరణం. ఆ మొత్తాన్ని ఎం.టి. తన రచనల్లో ప్రతిఫలింప జేశారు. అదీ ఆయన సృజాత్మక బలం. 20 వ శతాబ్దపు మొదటి అర్ధ కాలంలో కేరళ లో గల్ఫ్ దేశాలకు ప్రజలు వలసవెళ్ళే స్థితి అధికంగా వుండేది. మిగతా దేశాలకు వెళ్ళినా ప్రధానంగా గల్ఫ్ కేరళ వాసుల ఆశల తీరంలా వుండేది. అప్పటికి ఇంకా ఐ.టి. విప్లవం మొదలవని కాలమది. పర్యసానంగా కేరళ లో పెలుబికిన నిరుద్యోగం పేదరికం వాళ్ళని వలస జీవితానికి వొత్తిడి చేసింది. ఆ వలసల కారణంగా కేరళ సామాజిక కుటుంబ జీవితాల్లో ఏర్పడ్డ ఒంటరితనం, దుఖం, పరాధీనత, నిరాశ, నిస్పృహ లని ఎం.టి తన రచనల్లో ప్రధానంగా చిత్రించాడు.

ఆయన రచనల్లో కనిపించిన పాత్రలు నాలుకెట్టు, అసురవిత్తు, కాలం లాంటివి అప్పటి సామాజిక స్థితికి వ్యతిరేకంగా గలమెత్తిన పాత్రలే. అప్పుడే ఎం.టి. వాసుదేవన్ నాయర్ కు 'కుదల్లూర్' కేరళ మొత్తం మీద జరిగిన అనేక సంఘటనలు ఉద్యమాలకు వేదిక గా కనిపించింది. ముఖ్యంగా మూడు ఉద్యమాలు ఆనాడు పెల్లుబికాయి. ఒకటి దేశ స్వాతంత్ర్య ఉద్యమం, రెండవది సామాజిక విప్లవంకాగా మూడవది సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమం. వాటిని తన రచనల్లో ప్రతిఫలింప జేశారు. ఆయన సృష్టించిన పాత్రలన్నీ దాదాపుగా తాను చూసినవే. ఎప్పుడో చూసిన నిజజీవిత పాత్రలు కాలక్రమంలో మదిలో వుండిపోయి తాను రాస్తున్నప్పుడు అవే పాత్రలుగా కాగితం మీదకు వచ్చేవి అట్లా ఆయా పాత్రలన్నీ సజీవంగా నిలబడి పోయాయి.

70 లలో మొదలయిన 'ఒలవం ధీరం' లాంటి వాస్తవవాద సినిమాల వెనుక ఎం.టి వున్నాడు. అంతే కాదు పీ.ఎస్.మీనన్, పీ.ఏ. బెకర్ ల వెనుకా ఆయనే వున్నాడు.

ఎం.టి వాసుదేవన్ నాయర్ తన మొట్టమొదటి సినిమా "నిర్మాల్యం" 1973 లో ఆరంభించాడు, రామూ కారియత్ 'చెమ్మీన్' 1965 లోనూ, అదూర్ గోపాలక్రిష్ణన్ తన'స్వయంవరం' 1972 లోనూ రాష్ట్రపతి బంగారు పథకాల్ని గెలుచుకున్నాయి. వాటి తర్వాత నిర్మాల్యం ఆ ఘనతను దక్కించు కుంది. నిర్మాల్యం లో భూమికను పోషించిన పీ జే ఆన్తోనీకి జాతీయ ఉత్తమ నటుడి అవార్డు కూడా దక్కింది. రాష్ట్ర స్థాయిలో లెక్కలేనన్ని అవార్డుల్నీ ఈ సినిమా సొంతం చేసుకుంది.

ఎం.టి తన రెండవ సినిమా 'మోహిని ఆట్టం' డాక్యుమెంటరీ కాగా 1978 లో 'బంధనం' తీసాడు. కేరళ లో ఈ బందనం ఉత్తమ చిత్రం అవార్డును గెలుచుకుంది. తర్వాత ఎం.టి. 82 లో మంజు , వారిక్కుజు, 91లో 'కడవు' సినిమాల్ని తీసాడు. అనేక నవలలు 14 కు పైగా కథా సంపుటాలు వెలువరించాడాయన. మొత్తం 30 కి పైగా సినిమాలకు స్క్రిప్ట్ రచన చేసాడాయన.

ఇది నా తెలంగాణ

శాతవాహనుల కాలపు
శౌర్య పరాక్రమభూమి

కాకతీయ రాజుల
కళల కణాచి ఈనెల
విష్ణుకుండిన పలికిన
విశ్వగితి ఈ పుడమి

పువ్వులను పూజించే
పచ్చని సంస్కృతి
అలయి బాలయి అనే
అందమైన సంస్కృతి
బతుకు చిత్రం మార్చే
బంధు సంస్కృతి.

కమ్మని పాటల ఊట
జానపదుల పుదోట
భాగవతపు పోతున్నది
భక్తి నేర్పిన జాడ.

బతుకమ్మలను కొలిచేటి
బంగారు కాంతుల జనా
పీర్ల పండుగతో
చేరదీశే సంస్కృతి

సమ్మక్క సారలమ్మ
సమైక్య సంస్కృతి
వీరులను కీర్తించే
దీరా సంస్కృతి.

ద్విపదను అందించిన
ఆదికవి పాల్కురికి
అచ్చ తెలుగు పలుకుల
అందమైన ఈ నేల.

33 జిల్లాల
ముచ్చటైన తెలంగాణ
విభిన్న మతాల
వేద భూమి ఈనేల
కోటి కాంతుల జానా
నా తెలంగాణ
కోటి రతనాల వీణ.

-దేవులపల్లి రమేష్,
9963701294

జ్ఞాపకాల తోట

భావనలు బంధాలై
బాధలు బంధించిన చోట
కంటికొనకులు
ఊట చెలిమెలైన చోట
అనుబంధాలు అనుభూతులై
కురిసిన జ్ఞాపకాల వాన.

పేగు బంధాలు విరిసిన
పొదరింటిలో కలలు కన్న
నా కనుల జ్ఞాపకం
అది పరిమళించే ప్రేమ సుగంధం.

సంధ్యా సమయం చల్లగాలిలో
వెన్నెల పరిచే వెండి వెలుగులు
కడలి పంపే కెరటాల్లో
నెమరేసిన మధుర స్మృతులు.

ఆపదలో ఆదుకునే ఆపన్నం
అక్కున చేర్చుకునే ఆత్మీయం
నా మనోఫలకం మీద
చెదిరిపోని గీతల గుర్తులు.

హృదయం తోటలో నిరీక్షిస్తూ
జీవితం కలల అంచున
నడిచిన జ్ఞాపకం
నాలో ఒదిగిన నవ్వులనది
తేనె తుట్టెలా నన్ను
చప్పరిస్తున్న జ్ఞాపకం.

తనువులు తడిసి ముద్దయి
అలసిన మనసు సేదతీరిన చోట
స్నేహ సుమాలు విరబూసి
జ్ఞాపకాలు పరిమళించే తోట

-బొల్లారపు
బాబన్న
9440654583

అప్పు పుట్టలే

బిడ్డ పెళ్లి వుందని
ఆ ఇల్లు ఈ ఇల్లు తిరిగి
ఎరిగినవాళ్ళని
తెలిసినవాళ్ళని కలిస్తే
తన దీనత్వాన్ని
హీనత్వాన్ని ధారబోస్తే
అప్పు పుట్టలే
స్నేహితులు సలహాలతో
సెలవిచ్చారు
బంధువులు కలహాలతో
బదులిచ్చారు
ఎక్కడా అప్పు పుట్టలే
అప్పు పుట్టలే
లోకం స్వార్థపుకోరలతో బుసలుకొట్టే
పాము పుట్టలే



-కోటం
చంద్రశేఖర్
9492043348

పుస్తక సమీక్ష

వస్తు వైవిధ్యంతో రూపుదిద్దుకున్న గంగాపురం కవిత్వం...!

మాట్లాడితే..
మండుటెండల్లో
మంచుపువ్వులు రాలినట్టుండాలి
పండు వెన్నెల్లో
ఆటలాడినట్టుండాలని భావించే కవి గంగాపురం శ్రీనివాస్ అలసిన మనసు అలలపై తెరచాప సాగినట్టుగా తమ తొలి కవితా సంపుటిని **"పిడికెడు బువ్వకోసం"** పేరుతో వెలువరించి అందరి దృష్టి నాకర్షించారు. కవిత్వం అంటే ఒక కళ.. దాన్ని ఉపాసించాలి. హృదయభావాలను భావ సౌందర్యంతో అక్షర సొబగులద్ది అభివ్యక్తీకరించడమే కవిత్వం.. సామాజిక దృక్పథంతో సమకాలీన సంఘటనలను.. సమాజంలోని రుగ్మతల నివారణకై కవిగా తమ కలానికి పనిపెట్టాలి. పేదల పక్షాన నిలిచి.. వారి సమస్యల పరిష్కారానికై కవిగా తమ వంతు కృషి చేయాలి. ఈ క్రమంలోనే కవి గంగాపురం శ్రీనివాస్ ఈ కవితా సంపుటిలో పొందుపరిచిన 75 కవితల్లో వైవిధ్యమైన కవితా వస్తువులకు చోటు కల్పించారు. అభివ్యక్తిలో సరళమైన శైలిని పాటించారు.

శ్రీనివాస్ కవిత్వంలో.. ఆయన ఉత్తమ వ్యక్తిత్వాన్ని సున్నిత మనస్తత్వాన్ని అడుగడుగునా చూడగలం..

"శత్రువుపై గురిపెట్టే
బలమైన తుపాకీ లేకున్నా
కదన రంగంలో
ముందుకు నడిపించే
సిరా తుపాకీ నా సొంతం"

అంటూ దన్నుగా వున్న తన పెన్నును ఓ కవితలో చక్కగా ఆవిష్కరించారు. ఇదే కవితలో..

మిషన్ గన్నులోంచి వచ్చే
ధీటైన తూటాలు లేకున్నా
వెన్నులో వణుకు పుట్టించే
అక్షర తూటాలున్నాయని కవి తమ స్వాభిమానాన్ని చాటారు.

నా అక్షరాలు
కొలిమిలోంచి
ఎగజిమ్ముతున్న నిప్పురవ్వలు
మిలమిల మెరిసే నాపరాయిపై
పదును పెట్టిన కరవాలాలు

అంటూ **"నిప్పురవ్వలు"** కవితను తీర్చిదిద్దారు.

నా అక్షరాలు
చెమట చుక్కలనదిని పారించే
కార్మికుల చేతిలోని సమ్మెట్లు
నిద్రపోతున్న జనాలను
తట్టిలేపే సౌరకిరణాలు.. అంటూ కవి తమ కలం యొక్క బలాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేశారు.

చక్కని భావుకతతో రాసిన **"బంగారు పువ్వులు"** కవితలో...

ఆకాశపు తోటలో
రాత్రిపూసిన నక్షత్రాలు
తెల్లారేసరికల్లా లోగిళ్ళలో
జల జల రాలి పడ్డాయంటూ

రాసిన పంక్తులు కవితలో చక్కగా ఒదిగిపోయాయి.

"ఆశ్రమం" కవితలో కవి శ్రీనివాస్ నడుస్తున్న చారిత్రకు అద్దం పట్టారు.

ఆనాటి అమ్మానాన్నల
సంరక్షణలో పెరిగిన నీవే
ఆధునిక పేరుతో వదిలేస్తే..
నీ పుత్రరత్నం నీ చరమాంకం లో
నిన్ను కడుపున
పెట్టుకుంటాడనుకున్నావా? అని ప్రశ్నించారు.

ఇప్పుడెందుకు
వృద్ధాశ్రమ గేటువైపు
దిగాలుతో చూస్తావు
నీదాకా వస్తే కానీ
తెలీడం లేదా?
అమ్మానాన్నల ఆరాటం? అని నిలదీశారు.

పెళ్ళి కాగానే రెక్కలొచ్చిన పక్షుల్లా..

అందరికీ దూరంగా ఒంటరి కాపురం పెట్టే వారికి కనువిప్పు కలిగే విధంగా ఈ కవితను తీర్చిదిద్దారు.

"తీరం చేరాలి" కవితలో 370 జీవోవల్ల ఆత్మహత్యలు చేసుకున్న ఉద్యోగుల చూసి చలించి కవి తమ భావాలను ఆర్ద్రంగా ప్రకటించారు. కొత్త జీవో వచ్చి.. చిచ్చుపెట్టిందని.. జీవితాన్ని ఆగం చేసి ఛిన్నాభిన్న





మవ్వద్దు" అంటూ హితవు పలికారు.

"కదిలే దేవత" కవితలో అమ్మను ఉన్నతంగా చిత్రించారు. రక్తమాం సాలు పంచి పురుడు పోసి పెంచిన నీపై ఏవో నాలుగు పదాలు అల్లి కవిత రాయాలంటే నా కలం కదలడం లేదని రాసిన పంక్తులు బాగున్నాయి.

"దర్జాపోయిన దర్జీ" శీర్షికతో రాసిన కవితలో 'దర్జీ''ని ప్రస్తావించారు. దర్జాగా బతికిన దర్జీ పిడికెడు బువ్వ కోసం పాత బట్టలకు పూత పూస్తూ కార్పోరేటు' కాలుని కాటుకు.. కలివి కోడిలా కనుమరుగవుతున్నడని వాపోయారు. ప్రపంచీకరణ నేపథ్యం లో రెడీమేడ్ దెబ్బడి రెక్కలరిగిన పక్షి..ఎగరలేక విలవిల్లాడుతున్న దర్జీ కష్టాలను ఈ కవితలో కవి ఏకరువు పెట్టారు.

తొలకరి జల్లుల కోసం నిరీక్షించే రైతన్న అనుభూతులు **'వెలుగు రేఖలు'** కవితలో చక్కగా ప్రస్తావించారు. నాలుగు మబ్బులు ఆలింగనం చేసుకున్నప్పుడల్లా రైతుకళ్లలో ఊరే ఆనందాల చెమ్మను కవి శ్రీనివాస్ కవితాత్మకంగా ఆవిష్కరించారు. అలాగే **'గలాట'** కవితలో భూగోళ క్షేత్రం మీద అరక ఆయుధంతో అక్షాంశాలసాలు, రేఖాంశాల ఇరువాలుతో మట్టి పొరలు పెకిలిస్తూ... నిజ నిర్ధారణ రేఖలను గీస్తూ "అన్న"లై ఆకలి విత్తనాలు వేస్తారని చెప్పడం బాగుంది.

రైతు చట్టంలో
రైతులకు మేలెంతనో
రాబందుల గోలెంతనో
కొత్త కొత్తగా పండే పంటలో
బాదాం పలుకులు లేకున్నా సరే
పంటికింద రాళ్ళు తగులకుంటే
చాలుఅంటూ అభిప్రాయపడటంలో కవి యొక్క ఔచిత్యాన్ని గ్రహించగలం..

"తలుపు తీస్తే" కవితలో కవి ప్రకటించిన భావాలు కరోనా సెకండ్ వేవ్ వల్ల ఒక గూరిన నష్టాలను వివరించారు.

వ్యవసాయంవోలే కవన 'సాయం' అంటూ. ఓ కవితను యిందులో పొందుపరిచారు.

నా దగ్గర ఎకరాల కొద్దీ
నల్లరేగడి భూములు లేకున్నా
టన్నుల కొద్దీ
తెల్లటి పొలాలున్నాయని చమత్కరించారు.

దున్నడానికి
నాగళ్ళు, ట్రాక్టర్లు లేకున్నా
అంతరాంతరాల్లో కెళ్లే
పదునుదేలిన కలముంది అంటూ కొనసాగించిన తీరు అందరికీ నచ్చుతుంది.

తొలి చూపులోనే బాగా నచ్చిన
అమ్మాయి బొమ్మ నా చేతిలో
పడగానే
సంబరం అంబరమైందంటూ..

"తొలి చూపు" కవితను రూపుదిద్దారు. పెళ్ళి చూపులను అక్షరాల్లో నిక్షిప్తం చేశారు.

తొలిచూపులోనే నన్ను లాగేసుకుంది
ఎంతైనా నా సొంతం కావాలన్న
ఆరాటం, ఆతృత పోగేసుకుంది
ఆలస్యం అయితే అందదనే భయం
నన్ను కొండ చిలువలా పట్టేసుకుంది అంటూ కొనసాగించారు.

నేటి ఎన్నికల తీరుతెన్నులను ఎండగడుతూ **"ప్రచార తెరలు"** కవితను రూపుదిద్దారు. ప్రచార హోరును.. ప్రచార ఆర్భాటాలను.. హంగులను.. ప్రచారం సందర్భంగా పంచే తాయిలాలను.. మత్తెక్కించే వింత ఘట్టాలను వివరిస్తూ.. ఒక్క రాత్రిలో తీన్మార్.. సీన్మార్ అంటూ చెప్పడం బాగుంది. అందుకున్నోడికి అందినంత ధన రాజకీయాలకు పరాకాష్ట.. ఓట్ల కట్టల లెక్క గట్టి.. కట్ల పాముల పంచ పట్టే.. రాత్రికి రాత్రే.. రాజకీయమే రంగులు మారే! అంటూ వ్యాఖ్యానించారు.

ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యేలా నోట్లతో ఓట్లను కొని సీట్లనెక్కే పెద్దల స్వభావాలపై ధ్వజమెత్తారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఎందుకోసం పోరాడామో.. గుర్తు చేస్తూ.. **'కొలువు దీరని కొలువు!'** కవితను రాశారు. 2014ల.. మన చేన్ల స్వరాజ్య మొక్క మొలిస్తే.. మా బత్కులు బాగైతాయని సంబరపడ్డం.. బంగారు పువ్వులు బాగా పూస్తాయని ఉమ్మెత్త కాయలెక్క ఉబ్బిపోయినం.. కానీ.. నిరుద్యోగుల జీవితాల్లో ఏ మాత్రం మార్పు రాకపోవడం పట్ల.. ఉపాధి అవకాశాలు లేక కొట్టుమిట్టాడుతున్న యువతీ యువకుల బాధతలను ప్రస్తావించారు. ఖాళీల లెక్క తేల్చక ఏండ్లకేండ్లు నాన్చుడు పట్ల కవి తమ ఆవేదనను వ్యక్త పరిచారు. కష్టపడి కట్టుకున్న కలల సౌధం ప్రారంభోత్సవానికి నోచుకోకనే నేలమట్టమైనట్టుందని వాపోయారు.

"లోకోత్తర రామాయణం" కవితలో కవి రామాయణంలోని పాత్రలను ప్రస్తావిస్తూ.. సమకాలీన సంఘటనలను సమన్వయ పరుస్తూ రాసిన తీరు అందరినీ ఇట్టే ఆకట్టుకుంటుంది.

'కలబంధ'లవ్వాలి కవితలో మొక్కల పట్ల చెట్లపట్ల మనం ఎలా ఉండాలో తెలియజెప్పారు. అవసరానికి ఆపన్నహస్తం అందించిన ఆత్మీయ మిత్రుల్ని ఆప్యాయతతో ఆలింగనం చేసుకోకున్నా సరే... మోసపు కత్తులతో దాడి చేయకుంటే.. సరి!! ద్రోహపు విషాన్ని, విద్వేషపు అక్కసును చల్లకుంటే సరి!! అంటూ నర్మగర్భంగా వృక్షాలు మనకు ఆత్మీయ నేస్తాలనీ.. వాటిని అపురూపంగా చూసుకోవాలని హితవు పలికారు.

"మార్గదర్శి' కవితలోనూ వెళ్లే దారిలో పూలు చల్లకున్నా సరే.. గోతులు తీయకుంటే సరి.. అటీటు మొక్కలు నాటకున్నా పెరిగిన చెట్లు నరకవద్దని సూచించారు.

"అఖండ జ్యోతి" కవితలో మహిళ యొక్క ఔన్నత్యాన్ని చక్కగా ఆవి ష్కరించారు. ఆమెకు అణువంత ఆన రానిస్తే.. అవని నిండా అఖండ జ్యో తులు వెలిగించగలదని పేర్కొన్నారు. ఆమె తన శరీరాన్ని వత్తిగా చేసి చెమ టను చమురుగా పోసి శ్రమైక్య జ్యో తులు వెలిగించ గలదని కొనియాడారు.

ఇలా ఈ గ్రంథంలోని అనేక కవితా పంక్తులు ఉదహరించడానికి, ప్రస్తావించడానికి యోగ్యంగా ఉన్నాయి. వస్తు వైవిధ్యంతో రాసిన ఇందలి కవిత్వంలో.. కవి ప్రకటించిన భావాలు చాలా వరకు ఆలోచనాత్మకంగా ఉన్నాయి. దీన హృదయాలకు, పరాధీన జీవితాలకు భరోసా కల్పించాలన్న ఆరాటం కవిలో పుష్కలంగా ఉంది. కవి అభివ్యక్తిలో మరింత కృషి చేయవలసి ఉంది. శిల్పం విషయంలో చతురత ప్రదర్శించాల్సి ఉంది. శైలిలో మరింత వైవిధ్యాన్ని పాటించాల్సి ఉంది. ఈ దిశలో కవి శ్రీనివాస్ అడుగులు వేసి తమ కలానికి మరింత పదును పెట్టుకుంటారని ఆశిద్దాం.. పదబంధ ప్రయోగంలో విలక్షణతను పాటిస్తూ కవిగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుం దాం.

ప్రతులకు: గంగాపురం శ్రీనివాస్
18-1- ఎస్/0002
సీతారాంనగర్, టీచర్స్ కాలనీ
సిద్దిపేట-502 103
సెల్: 9676305949



- దాస్యం సేనాధిపతి
సెల్: 94405 25544

చింత "మానుకో" మనోశాంతిని "పెంచుకో"

హైటెక్ యుగంలో మానవ జీవితం పరుగుల మయమై పోటీ నెలకొన్నది. ఉదయం మేల్కొనప్పటి నుండి రాత్రి పడుకునే వరకు మానవులు ఎన్నో ఒడిదొడుకులు ఎదురుకొంటున్నారు. మారుతున్న కాలానుగుణంగా అన్ని విషయాలలో మానవుడు వేగాన్నిపెంచాడు.

'పోలికత్వం పోటీతత్వం'

అన్ని రంగాలలో సంపూర్ణ పోలికత్వం పోటీతత్వం పెరిగి పోయింది. భౌతిక సంపదపై మోజు పెరిగింది. అందరికంటె ఎక్కువ ఆర్థిక సంపద కలిగివుండాలన్న "వాణిజ్యవాదం" రాజ్యమేలుతుంది. భౌతిక సంపద పట్ల కాంక్ష పెరిగి బౌద్ధిక తాత్వికత తరిగి నైతికతక విలువలు క్షీణించి మానసిక ఆందోళనతోఒత్తిడి మనిషి పాలిటి శాపంగా పరిణమించింది.

'ఒత్తిడి ఆరోగ్య సమస్యలు' 70 శాతం ఆరోగ్య సమస్యలు కేవలం ఒత్తిడి వల్ల వస్తున్నాయని పలు ఆరోగ్యసర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రతి ఒక్కరు కాలంతో పాటు పరుగులు పెడుతున్నారు .నేటి కాలంలో ఒత్తిడి అన్ని వయసుల వారికి సర్వసాధారణమైపోయింది. ఇలాగే ఒత్తిడితో కాలం గడిపే వారికి భవిష్యత్తులో పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఒత్తిడి వల్ల ఎమోషన్స్ పెరిగి యాంగ్సయిటి ' డిప్రెషన్ కు దారితీస్తుంది. ఒత్తిడిని ప్రారంభంలో అదుపు చేయకపోతే ఒత్తిడి ముదిరి డిప్రెషన్కు దారితీస్తుంది దీని వల్ల తలనొప్పి ఆందోళన అలసట చిరాకు, చికాకు,బిపి, మధుమేహం వంటి అనారోగ్య సమస్యలు కలుగు తాయి.

జీవితంలో లక్ష్యాన్ని చేరు కోవాలంటే కాలంతో పాటు పరిగెత్తాల్సిందే పోటీ ప్రపంచంలో జీవన పోరాటం లో విజయం సాధించాలంటే పోటీ పడాల్సి వస్తోంది. ప్రతిభ సామర్థ్యాలను పెంచుకోవడానికి తప్పక పోటీ పడాల్సిందే ఈ క్రమంలోఎదురయ్యే ఒత్తిడిని అదుపులో ఉంచుకోక పోతే అనారోగ్యం చుట్టు ముట్టే ప్రమాదం వుంది. ఒత్తిడిని తట్టు కోవడానికి ఆహారం' జీవన శైలిలో కొన్ని మార్పులు చేసుకోవాలి .

భౌతిక సంపద పట్ల కాంక్ష పెరిగి బౌద్ధిక తాత్వికత తరిగి నైతికతక విలువలు క్షీణించి మానసిక ఆందోళనతోఒత్తిడి మనిషి పాలిటి శాపంగా పరిణమించింది.

మానసిక ఒత్తిడి నితగ్గించుకొనే మార్గాలు

'నిద్ర' మనిషి జీవితంలో ;తప్పక ఉండాలి. ప్రస్తుత జీవన శైలిలో నిద్ర పోవడం క్రమంగా తగ్గుతువుంది . కనీసం మనిషికి రోజుకు 7లేదా 8 గం"నిద్రపోవాలి .నియమబద్ధమైన నిద్ర మంచి ఆహార అలవాట్లు ఉండాలి. వ్యక్తి చింత ఆందోళనల మీద అదుపు కలిగివుండాలి . 'చిరునవ్వు' చిరునవ్వు ప్రతి వ్యక్తి భూషణం అవుతే దూషణలు దూరమై ఆనందం దరి చేరుతుంది. ఆహ్లాదకరమైన ఉల్లాస భరితమైన వాతావరణంలో ఆరోగ్యంగా ఉంటే. మానసిక ఒత్తిడి తగ్గుతుంది.'ఒత్తిడి తగ్గాలంటే' వ్యాయామం తప్పక చేయాలి. కనీసం రోజుకు 30 నిమిషాల పాటు ఉదయం నడక వ్యాయామం చేయాలి. 'యోగ ప్రాణాయామం' శ్వాస మీద ధ్యాస ధ్యానం చేయడంవల్ల మనసు ప్రశాంతంగా ఉండటానికి సహాయపడుతుంది.

'విటమిన్స్' యాంటీ ఆక్సిడెంట్లు విటమిన్ బి2 బి 12 విటమిన్లు మినరల్స్ విటమిన్స్ వుండే ఆహారం పోషకాహారం తీసుకోవాలి . పాలలో ఉండే పదార్థం ప్రశాంతత నిస్తుంది ఇందులో ఉండే బయో యాక్టివ్ వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది .

'ప్రణాళిక వేసుకోవాలి' ఏదైనా ఒక పని చేసేముందు

ఎలా చెయ్యాలి? అన్నది ప్లాన్ వేసుకోవాలి ఎప్పుడు చేయాలి? ఎంత సమయం కేటాయించాలి?

ఇలా చేస్తే ఎలాంటి సమస్యలు ఎదురవుతాయి మొన్నగు విషయాల మీద ప్రణాళిక వేసుకోండి. మీరు పని చేసే చోట ఇబ్బంది పడకుండా చూసు కోవాలి . "వర్క్ ఈజ్ వర్షిప్" అనేది శ్రమ సంస్కృతిగా వర్ధిల్లితే ఒత్తిడి తగ్గి సృజనా శక్తి ఇనుమడిస్తుంది. ఉత్పాదకత పెరుగుతుంది. ప్రణాళిక ప్రకారం వెళ్లితే సమస్యల పరిష్కా రాలకు అవకాశాలు ఎక్కువగా వుంటాయి. 'తీసుకునే ఆహారం' కూడా ఒత్తిడి తగ్గిస్తుంది. మంచి ఆహారం తీసుకుంటే ఆరోగ్య సమస్యలు ఉండవు.కూరగాయలు పప్పు దినుసులు చేప లు మాంసం తీసుకోవాలి . కార్బోహైడ్రేట్స్ ప్రోటీన్స్ ఉన్న ఆహారం తిన్న వారికి ఒత్తిడి తక్కువగా ఉంటుంది.

"పాజిటివ్ దృక్పథం" ఒత్తిడి తగ్గాలంటే ప్రతి వ్యక్తి పాజిటివ్ దృక్పథం ఉత్తమ ఆలోచనా విధానం సమాజసేవ భావన సమర్పణ భావం సహనం సమన్వయం 'సహకారం' దృక్పథం కలిగివుండాలి. సమస్యల పరిష్కారం కోసం ప్రతివ్యక్తి పాజిటివ్ ధృక్పథం అలవరుచు కోవాలి. సమస్యను భూతద్దములో చూసే దోరిణి విడనాడాలి. సమస్యను అన్ని కోణాలనుంచి విశ్లేషిస్తే పరిష్కారం దొరుకుతుంది.

ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుంది . 'సాహితీ సృజన స్నేహితం ఆధ్యాత్మిక సేవా' సకాలములో ఆహారపు అలవాట్లు

మంచి ఆహారం మంచి స్నేహితులు

మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగించే కార్యక్రమాలలో పాల్గొనాలి. సమాజసేవా ,ధార్మిక సేవా ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి.

సజ్జన సాంగత్యం ఆధ్యాత్మిక ధార్మిక గ్రంధ పఠనం. సాంస్కృతిక సాహితీ సృజనాత్మక కార్యక్రమాలలో మనస్సును లగ్నం చెయ్యాలి. ఉత్తమ ఆలోచనలతో ఉత్తమ సమాజ స్థాపనకు పూనుకోవాలి. ఆత్మీయత అభిమానం ఆదరణ మమత అనురాగాలు ప్రేమ వేదికగా భారతీయ కుటుంబ వ్యవస్థ పునరుద్ధరించబడాలి. మనో ప్రశాంతతో మానవ మనుగడకు నూతన మార్గాలను అనుసరించాలి. మనో ప్రశాంతతయజ్ఞములో ప్రతి వ్యక్తి స్వచ్ఛంధభాగస్వామియై సమాజంలో శాంతి స్థాపనకు పునరంకితం కావాలి.

-నేదునూరి
కనకయ్య
9440245771

'బాపూరే' బాపురెడ్డికి బాష్పాంజలి!

'సిరికొండ'లో ప్రభవించిన
సిరిసిల్లా ప్రాంతీయపు
సిరికైతల బాపురెడ్డి
పలు ప్రతిభల పసిడికడ్డి!
'కలెక్టరు'గ-'కమిషనరు'గ
ఉన్నత పదవుల నిలిచీ
పద్యాలను అల్లినా
గేయాలను మలచినా
అలవోకగ పలువచనా-
కవితల్నీ రాసినా
జే.బాపురెడ్డి యిలలో
అజేయంగ నిలిచారు!
ప్రపంచ వ్యాప్తంగా
పర్యటించి కైతలల్లి
అంతర్జాతీయంగా
అధిక ఖ్యాతిగాంచారు!
సాహిత్య అకాడమీల
పలు అవార్డులే గాక
దాశరథి పురస్కారాది
దండి అవార్డులు ఎన్నో
వరియించిన మేటి కవివి!
వర్ధిల్లిన నేటి కవివి!
హఠాత్తుగా కన్నుమూసి
అంతరిక్షమున కెగిసి
ఆర్తిని మిగిలించి మాకు
కీర్తి శేషుడైనావే!
అందుకో మా ఆత్మీయ
అక్షర బాష్పాంజలి!

– డా॥వడ్డేపల్లి కృష్ణ
సెల్: 9246541699

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 764వ రోజు 'వార్తాకవిత- భూకంపం' అనే అంశంపై పలువురుకవులు తమ కవితలను పంచుకున్నారు.'వార్తాకవిత- భూకంపం' అనే అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా... –సంపాదకులు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం
ఏకాంశ కవిత్వం నిర్వహణ:
-డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు, 9441046839

ఆటలు వద్దు

మానవా!
మర్చిపోయావ్
ప్రకృతి ఆరాధన
జనాభా విస్ఫోటనం
వైజ్ఞానికంగా సమస్తం
హస్తగతం కావాలనే
ఆరాటం -స్వార్థం.
ఓపికకు మారుపేరు
పంచభూతాల్లో ఒకటి
నీ జన్మకు కారణమై
నీ ప్రతి గమనంలో తోడై
చేయూత నిచ్చే భూ తల్లి
ప్రకోపమే ఈ విలయం
సైన్స్ ఎంత చెప్పినా
ముందస్తు
ప్రమాద నిర్ధారణ
ఖచ్చితత్వం లేక
ప్రకృతిపై సైన్స్ ఆధిపత్యం
కానరాదు
మనిషి అపార జ్ఞాని
జ్ఞానంతో పరుగులు
అదే మానవుడు
భూమిని
కాలుష్య పొరల్లోకి
నెట్టి తాత్కాలిక సుఖం
కోసం
తన చర్యలతో విధ్వంసానికి
పాల్పడుతున్నారు
పెరుగుట విరుగుట కొరకే
సమతుల్యత అవశ్యం
ప్రకృతి రక్షతి రక్షితః.

-వైద్య శేషారావు

అంతా మిథ్య

జీవితం ఎంత చిత్రమైంది?
మరెంత విచిత్రమైంది?
ఆనందంతో ఉరకలు వేస్తూ
గంతులేసే చిన్నపిల్లలు
పాపం
అభం శుభం తెలియని
పసి హృదయాలు
ఆటలాడి సేదతీర
ఇంట్లోకి అడుగులు.
జీవిత నౌక నడిపేందుకు
ఉద్యోగ ధర్మం పాటించి
ఇంటికొచ్చె కొందరు.
భూమాత బద్దలై
ఆ అభాగ్యులందరినీ
తనలో కలుపుకుంది
పేక మేడల్లా
కుప్పకూలిపోయే
బహుళ అంతస్తుల భవనాలు
ఫెళ ఫెళ ధ్వనులతో
భూమి బద్దలై
తనలోకి లాగేసుకుంది...
కళ్ల ముందే
అంతా జరిగిపోయింది...
ఎంతలో ఎంత విచిత్రమది?
కళ్ళు మూసి కళ్ళు తెరిచేలోపే
ప్రళయం
ప్రకృతి ప్రకోపం
భూమాత విస్ఫోటనం.
భార్యాభర్తలు
పిల్లలు
ఎవరెక్కడో తెలియదు
అంతా మిథ్య!!!.
భగవంతుడాడే వింత నాటకం
ఆయన ఆడించే విచిత్ర నాటకం
మనం నిమిత్త మాత్రులం
వో చిన్న పాత్ర ధారులం
ఆ దేవ దేవుడు
ఎలా ముగింపునిస్తాడో
ఎవరికి తెలుసు?
ఏ నిమిషానికి ఏమి జరుగునో
ఎవరూహించెదరు!.

-శనగపల్లి ఉమామహేశ్వర రావు

ప్రకోపించిన ప్రకృతి

ప్రకృతి ప్రకోపిస్తే
ప్రజలకు దిక్కెవరు!
భూమి కంపించింది
మనషులను తనలో కల్పుకుంది
ఆకాశ హార్మ్యలు నిర్మించుకొని
సంబురపడిన మనుషులను
పేకమేడల్లా కూల్చి
బలితీసుకున్నది భూమాత
అది భూతాపమా ?
ప్రజలకు శాపమా?
మానవ తప్పిదమా?
సమజుగాక తలపట్టుకుంటి
సిరియాలో భూకంపం
వేలమంది బలి
వేలమంది క్షతగాత్రులు
కోట్లాది రూపాయల నష్టం
సాంకేతికంగా అన్నింటా
అభివృద్ధి చెందినామనేవారి
చెంప చెళ్ళుమనిపించే ప్రకృతి
మరణమృదంగం
విలయతాండవం
చూపరులు కన్నీట
కుటుంబాలు
ప్రభువులకు
కోలుకోలేని దెబ్బ
అనుభవం నుండి గుణపాఠం
తీసుకోవాలని తెలిసినా
మాకేం కాదనే దీమాతోనే
వందల అంతస్తుల
గాలిమేడలు ఆర్భాటంగా
నిర్మాణం
హోదాకు గుర్తులు
ప్రకృతి ప్రకోపానికి బలైపోయినా
చేసేది ఏముంది
ఏడుపు తప్ప
వాతావరణ సమతుల్యతను
కాపాడుతునే ఉండాలి
ఇటు ఆకాశానికి
అటు పాతాళానికి
వారధులుగా నిర్మించే
భవనాలను అదుపుచేయాలి
విచ్చలవిడి పేలుళ్లను
నిలిపి వేయాలి
ప్రకృతి ప్రకోపానికి
గురికాకుండాచూడాలి
చేతులు కాలినాక ఆకులు
పట్టుకున్నా లాభం లేదని
తెలుసుకొని మసలుకోవాలి
జనం
సుభిక్షంగా ఉండాలి.

– గుండం మోహన్ రెడ్డి

భూతల విలయం

టర్కీ నివాసుల
ఆక్రందనల సమూహమా!
జనుల జీవితాలపై
ప్రకృతి ప్రతాపమా!.
కసితో ఆడిన
విలయతాండవమా!
తల్లడిల్లే ఆర్తుల
ఆర్తనాదాల సమూహమా!
శిథిలాల మాటున
జీవచ్ఛవాల హాహాకారమా!
మరుభూమిని తలపించే భూతలమా!
ఊహించని పరిణామమా!
కనీవినీ ఎరుగని
ధరాతల ప్రళయమా!.
ఇది ప్రకృతి శాపమా!
మానవుల
సందోహ పాపమా!?.

– రావినూతల జగదీశ్వరి

ప్రకృతి విసిరిన పంజా

నేనున్నానంటూ
ఎక్కడో ఓ చోట
తన ప్రతాపం చూపిస్తూ
పంజా విసురుతూనే ఉంది.
ముందే హెచ్చరించిన
పక్షుల కలకలం
పట్టించుకోని జనం
ఉరుకులు పరుగులతో
కార్లలో షికార్లు.
ఒక్కసారే కుప్పకూలిన
అందమైన భవనాలు
బహుళ అంతస్తులు
జీవిడిచిన వేల ప్రాణాలు
భూమిలో కూరుకుపోయి
దిబ్బలుగా మారిన అందాల నగరం
టర్కీ కాస్త
అతలాకుతలం
అయోమయం
గందరగోళం
చిక్కుల్లో పడిన వైనం!!.
అంతస్తులు వెలిశాక
తట్టుకోలేని బాధ
చెప్పలేని వేదన
మోయలేని భారం
పుడమితల్లి ఆవేదన
తట్టుకోలేని భూదేవి
ఒక్కసారే తల్లడిల్లి
ప్రకంపించి
ప్రతాపం చూపింది
ప్రకృతి పంజా విసిరింది!!.
ఎక్కడ చూసినా మట్టిదిబ్బలు
తేలిన శవాల కుప్పలు
ఏదో రకంగా ప్రకృతి భీభత్సం
వణుకుతున్న ప్రజానీకం!!.
కాళ్ళు చేతులు
విరిగిన వాళ్ళు
తల్లికి దూరమైన చిన్నారులు
తన వాళ్ళను కోల్పోయి
బిక్కుబిక్కుమంటూ
కుంగి కుమిలిపోతున్న
కుటుంబాలు
తిండిలేక
తిప్పలు పడుతూ
దాహానికి నోచుకోక
ఎండిన నోర్లు
ఏడుపులు
పెడబొబ్బలు
ఆపన్న హస్తాలకై
ఎదురుచూపులు!!.
సాయానికి భారతమాత
సై అంటూ చూపిస్తున్నఆదరణ
త్వరగా కోలుకోవాలన్న కోరిక
అంతా శుభం
అల్లకల్లోలానికి దించుదాం తెర
టర్కీకి అందిద్దాం చేయూత
టర్కీయుల్లో ధైర్యాన్ని
నింపుదాం!!.

– డా.చీదెళ్ళ సీతాలక్ష్మి

అసహనం

కంపం
కంపం
భూకంపం
మనిషి కంపం
కోపమొస్తే
మనిషికి కంపం
కంపంతో ఊగిపోవు.
సహన మూర్తి భూమాత
మనిషి గునపాలతో గుచ్చినా
పేలుళ్ళతో గుండెలదరగొట్టినా
సహించే సహనమూర్తి అమ్మ
సహనం అసహనానికి దారి తీస్తే
గుణ పాఠం నేర్పు
తవ్వకాలోక వైపు
ఆకాశహర్మ్యాలోకవైపు
ఫలితం
భూకంపం.
కూలిన ఆశాసౌధాలు
బిల బిలా కూలిన
ఆకాశసౌధాలు
విలవిలలాడిన
వేలాది ప్రాణాలు
ప్రకృతి కోపిస్తే
ఫలితం అంతే!.

–మోటూరి శాంతకుమారి

స్వీయ నిర్లక్ష్యం

ప్రకృతి కన్నెర్రజేసింది
మహోత్పాతం జనించింది
పర్యావరణానికి చేజేతులా
చేటు చేశామనిపించింది
ప్రకృతి
భూకంపానికి స్వాగతం పలికింది
నీటిని
అటవీ సంపదను
భూగర్భ జలాలను
ఎడాపెడా దుర్వినియోగం
చేసింది.
నదుల నీళ్లను
పని కట్టుకుని
కలుషితం చేసింది
పర్యావరణానికి దారుణంగా తూట్లు
ప్రకృతి కకావికలం
అయినా ఇంతకాలం
భూమాత ఓరిమి
ఆ ఓరిమి నశించింది
ఫలితం
భూగర్భం
విచ్ఛిన్నం .
ప్రాణులకు తీవ్ర హాని
ఎందరెందరో మృత్యువాత
ఆవాసాల నేలమట్టం
ఎందరో నిస్సహాయుల
ప్రాణాలు గాల్లో
మానవ జీవితం
కల్లోలభరితం
పరిసరాలకు
ప్రకృతికి
ఎనలేని నష్టం.
ప్రకృతి భీకర ప్రకోపం
భోరుమని విలాపం
క్విడ్ ప్రోకోతో
చేజేతులా
భూకంపానికి బీజం.
ప్రకృతిని ప్రేమిద్దాం
పర్యావరణాన్ని రక్షిద్దాం
అందుకు బేషరతుగా
సన్నద్ధమవుదాం
ప్రకృతిలో మమేకం
భూకంపానికి సరైన నివారణం.



-ఆర్.ప్రవీణ్

మరణశాసనం

ప్రాకృతిక సిద్ధాంతాలతో
ఎన్ని సజీవచరాలో
పుట్టినప్పటి నుండీ
పుడమి చేరే వరకూ.
యుగాలు గడిచినా
తరాలు మారినా
వాటిగుణాన్ని మార్చుకోలేదు
దేని లక్షణం మారలేదు.
వాటినుండే మార్పు చెంది
మనిషనే మృగమొకటి
ధరణిపై పాదం మోపి
ధరాతలంపై దారుణాలు చేస్తోంది.
ప్రాణం పోసిన ప్రకృతికే
ప్రాణహాని చేస్తూ
సకల జీవకోటినీ
సజీవదహనం చేస్తోంది.
గుహల్లోనో
పొదల్లోనో
బతకాల్సిన నరుడిలో
ఆలోచన అనే నిప్పు పుట్టి
అడవిని భస్మం చేస్తూ
పారేనీటి కాళ్ళువిరిచి
అడ్డుకట్టలు కడుతోంది
జన్మనిచ్చిన తల్లి గుండెగదుల్లో
ఖనిజాల వేట
గునపాలు దించుతూ
అందినంతా తోడేస్తూ..
మిన్నునంటే భవనాలతో
శ్వాసను ఆపేస్తోంది..
ఐనా..
అమ్మతనంతో అన్నీ అనుభవిస్తోంది
తను బిడ్డల సంతోషమే తనకు
చాలంటూ
అడ్డంగా నరికినా
నిలువుగా చీల్చినా
కన్నబిడ్డ కొరకు కరిగిపోతోంది..
అంతకంతకూ పెచ్చుమీరే పుత్రులతో
ఇంకా రాబోయే సంతానానికి
నష్టం జరుగుతుందని
పుత్రులను మార్చాలని
గొంతుసవరించింది..
అమ్మ చెప్పేది వినేలోపే
జరగాల్సింది జరిగిపోయింది
ఆలోచన కరువై
అహంకారం అణిగీ
అతలాకుతలమయ్యాడు.
తనుచేసిన తప్పు
వచ్చే తరానికి
గుణపాఠంగా మారుతుందో
అప్పటికీ వినకుంటే
కనిపెంచిన తల్లే
మరణశాసనంతో
ముగిస్తుందో!.



– గుర్రాల వేంకటేశ్వర్లు

ప్రకృతి హేల-ప్రజల గోల

ప్రకృతిమాత
చల్లని తల్లి
ఏలనమ్మా ఇంత ఆగ్రహం!
అల్లులం తల్లీ!
ఆదరించు
అభిమానించు
నిర్బలులం
నిరాదరణ వద్దు!!!.
దయచేసి కాపాడమ్మా
దైవశక్తులకు ఆగ్రహం
సాధారణ జీవులం
పరిస్థితుల ప్రభావానికి
పలుకక ముందుకుసాగు జీవులం!!!
నీ కంపన జగాలకే భయభీతి
కంపన భయానికి
కంపించు పృథ్వి
మేడలు లేవు
మిద్దెలు లేవు
సర్వం నీ గర్భంలో పదిలం
ఆనాడు
సీతమ్మ తల్లిని
అపురూపంగా దాచావు!!!
అది నీ తల్లి ప్రేమ
అమ్మా!
మేం కూడా నీ బిడ్డలమే
భయంకర భీకర
మృత్యు కేళి వద్దమ్మా
టర్కీ అయినా
ఇంకేదైనా హరీ నీ దెబ్బకి !!!
ఆగ్రహమొద్దు
ఆదరణ జూపు
అల్లులం తట్టుకోలేం
నీ ప్రభంజనం
నీ భయంకర అట్టహాసం
కరుణ జూపమ్మా!!!.

-కె.కె.తాయారు

జీవితకంపం

భూకంప మృతులు
ఇరవై వేల మంది
ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా
పన్నెండు వేలకు పైగా తుర్కియే లో
మూడు వేలకు పైగా సిరియా లో
శిధిలాల కింద మరెంతోమంది
ప్రభావితులు యాభై లక్షల పైమాటే.
సహాయం ప్రకటించిన ఎన్నో దేశాలు
భారత భారీ ఆపన్న హస్తం
ప్రపంచంలోనే అతి పెద్దదైన
తుర్కియే లోని
అతాతుర్క ఆనకట్టకు పగుళ్లు.
ఇరవై నాలుగు గంటల్లో
మూడు వందలకు పైగా ప్రకంపనలు
కలిచివేసిన
భూకంప బాధిత దృశ్యాలు
ఆప్తులు కనిపించక
ఆందోళనలో చిన్నా పెద్దలు
వెదికి రక్షించడంలో
సహాయ బృందాలు
బాధితులు లక్షలు దాటి
కోట్లలోకి ప్రయాణం
ఆస్తినష్టం
ఇప్పుడే అంచనా వేయలేం
మరణించిన వారికి
ప్రాణమైతే పోయలేం
మరణపుటంచుల్లో
ఉన్నవారు బతకాలని
మనస్ఫూర్తిగా కోరుకుందాం.

-నాగిరెడ్డి అరుణ జ్యోతి

విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి : మంత్రి హరీశ్ రావు

సిద్దిపేట,ఫిబ్రవరి 15: సిద్దిపేట రాముని పట్లవద్ద పెద్దకోడూర్ కి చెందిన ఇబ్రహీంనగర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రమాదంలో స్వల్ప గాయాలు కాగ విషయం తెలుసుకున్న మంత్రి హరీష్ రావు తక్షణమే సిద్దిపేట వైద్య కళాశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని, సిటీ స్కాన్ , ఎక్స్ రే తీసి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూడలన్నారు. పూర్తి స్థాయిలో కోలుకునే వరకు వైద్యుల పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దని నేను ఉన్నాను.. అండగా ఉంటానని భరోసా నిచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఆటోను ఢీకొన్న కారు- ఇద్దరు మృతి

మెదక్, ఫిబ్రవరి 15: (నేటినిజం ప్రతినిధి):ఆటోను కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా, మరో ఇద్దరు చిన్నారులకు గాయాలైన విషాద ఘటన తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేటలో చోటుచేసుకుంది. ఆటోను కారు ఢీకొనడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతిచెందడంతో పాటు మరో ఇద్దరు చిన్నారులు గాయపడ్డారు. జిల్లాలోని ఇబ్రహీంనగర్ లో ఈ రోడ్డుప్రమాదం జరిగింది. ఈ ప్రమాద ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

'మంచు గులాబీ' వాస్తవాలకు ప్రతిరూపం

'మంచు గులాబీ' నవలను ఆవిష్కరిస్తున్న కళా జనార్ధనమూర్తి, అయాచితం శ్రీధర్ తదితరులు.

'మంచు గులాబీ' నవలలోని పాత్రలు, సంఘటనలు, వాస్తవాలకు దగ్గరగా ఉన్నాయని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ అన్నారు. త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికపై గానసభ నిర్వహణలో జరుగుతున్న ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.వీ.రమణాచారి జన్మదిన వేడుకల సప్తాహంలో భాగంగా శుక్రవారం పి. ఇందియాదేవి రచించిన 'మంచు గులాబీ' నవల ఆవిష్కరణలో మాట్లాడారు. సమాజాన్ని అర్థం చేసుకున్నవారే ఇలాంటి రచనలు చేయగలరని కొనియాడారు. రమణాచారి జన్మదినాన్ని పురస్కరించుకుని సంగీత, నృత్యం, జానపద కళలు, సాహిత్య భరితంగా వారం రోజులపాటు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్థనమూర్తి,డాక్టర్ కేవీ రావు, గాయని లలిత పాల్గొన్నారు.

ఈనెల 13న జి.వి.ఆర్.కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శ్రీ త్యాగరాయ గానసభ ప్రధానమందిరంలో నిర్వహించబడిన డా॥కె.వి.రమణ 71వ జన్మదినోత్సవ వేడుకలలో పత్రికారంగంనుండి డా॥కె.వి.రమణ ఎక్సలెన్సీ అవార్డును అందుకుంటున్న పొత్తూరి సుబ్బారావు. చిత్రంలో వి.శైలజ, వి.వి.రాఘవరెడ్డి, ఎస్.రామచంద్రరావు, లయన్ డా॥చిల్లారాజశేఖరరెడ్డి(సభాధ్యక్షులు), సి.రామకృష్ణ (ముఖ్యఅతిథి), గుదిబండి వెంకటరెడ్డి, కొండపాక కృష్ణమాచార్యులు, కె.విజయచంద్రిక, డా॥రామరాజు శ్రీనివాసరావు

ఆహ్వానం
అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా
ఫిబ్రవరి 21,2023

ఉదయం
తెలుగుతల్లి విగ్రహానికి పుష్పాభిషేకం
ఉ.10.00 గం.లకు, అన్నమయ్య పార్కు ప్రాంగణం

సాయంత్రం
అన్నమయ్య కళావేదిక, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం, బృందావన్ గార్డెన్స్, గుంటూరు
సా.06.00 గం.లకు

అధ్యక్షత: సరస వచోనిధి **డా.ఎం.లలితకుమారి**
ముఖ్య అతిథి: డా.పాపినేని శివశంకర్ కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కార గ్రహీత
ఆత్మీయ అతిథి: చిటిపోతు మస్తానయ్య దేవాలయ పాలకమండలి అధ్యక్షులు
పద్య గానం: ఈవూరి వెంకటరెడ్డి పద్య కవి, గాయకుడు
గాదేపల్లి మల్లికార్జునుడు కవి, గాయకుడు
ఆత్మీయ సత్కారం: డా. పి.వి.సుబ్బారావు సాహితీ విమర్శకులు
ఈవూరి వెంకటరెడ్డి పద్య కవి, గాయకుడు
నాట్య ప్రదర్శన: వడ్లమన్నాటి నాగజ్యోతి 10వ తరగతి విద్యార్థిని

పోటీల్లో గెలుపొందిన కళాశాల విద్యార్థినులకు బహుమతి ప్రదానం

ఎస్.ఎం. సుభాని (ప్రధాన కార్యదర్శి) | సోమేపల్లి వెంకటసుబ్బయ్య (అధ్యక్షుడు)

గుంటూరు జిల్లా రచయితల సంఘం

ఆకట్టుకున్న నిర్విరామ గానవిభావరి

గాయనీ లలితారావు నిర్వహించిన నిర్విరామ గానవిభావరి ఆకట్టుకుంది. త్యాగరాయగానసభలో ఆదివారం ఉదయం నుంచీ రాత్రి వరకు సాయి లలిత మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లలితారావు పన్నెండు గంటలపాటు పలు సినిమాలలోని పాటలను మధురంగా ఆలపించారు. గోపీకృష్ణ, సుదర్శన్, సంపత్‌కుమార్ తదితరులు యుగళగీతాలలో సహకరించారు. అనంతరం జరిగిన సభలో గాయకుడు త్రినాథరావు కిన్నెర రఘురామ్, గానసభ అధ్యక్షుడు కళా జనార్థనమూర్తి, ఆరాధన కృష్ణయ్య, బండి శ్రీనివాస్ పాల్గొని లలితారావును అభినందించారు.

తెలంగాణా రాష్ట్రప్రభుత్వ
భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో
రాజావాసిరెడ్డి ఫౌండేషన్
తెలుగు గజల్ చరిత్రలో ప్రప్రథమంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న
గజల్ క్వీన్ రాజావాసిరెడ్డి మల్లీశ్వరి రచించిన
"తెలుగు గజల్ గానం"
18 ఫిబ్రవరి, 2023, సా. 5.30 గం. లకు
రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాలులో జరిగే
ఈ కార్యక్రమానికి గజల్ కవులు, గజల్ అభిమానులు, సాహిత్యాభిమానులు, మిత్రులందరికీ సాదర ఆహ్వానం
మనసును నెమలీకలా స్పృశిస్తూ శ్రుతి శుభగంగా, అద్భుతంగా, మరువలేని విధంగా గజల్ గానం చేసే ప్రముఖ గాయకులు వీరే
శ్రీమతి లక్ష్మీభవాని | శ్రీమతి రుక్మిణి | శ్రీమతి జయశ్రీ గంగూలి | శ్రీమతి శాంతి నిర్మల | శ్రీ ఆనంద్ తలారి
తొలిపలుకులు
కళారత్న శ్రీ డా.బిక్కి కృష్ణ
సుప్రసిద్ధ కవి, విమర్శకులు, గజల్ సౌందర్యం - సమీక్షణం రచయిత
తెలుగు గజళ్ళ సంపుటి కైరవి ఆవిష్కరణ
ఆవిష్కర్త
శ్రీ డా. వి.డి. రాజగోపాల్
ప్రముఖ కవి, కథా రచయిత, డైరెక్టర్ (రిటైర్డ్) గనులు మరియు భూగర్భ శాఖ, హైదరాబాద్.
అభినందనలు
శ్రీ సూరారం శంకర్
ప్రముఖ గజల్ కవి
సమన్వయకర్త
శ్రీమతి రాధాకుసుమ
కవిసమ్మేళనాల నిర్వాహకురాలు
మలి పలుకులు
శ్రీమతి రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి

అన్నమయ్య కీర్తనల్లో భావం అర్థవంతంగా ఉంటుంది

అన్నమయ్య కీర్తనల్లో భావం అర్థవంతంగా ఉంటుందని సీబీఐ కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతి శర్మ అన్నారు. త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి జన్మదిన సప్తాహం వేడుకల్లో భాగంగా ఆదివారం బ్రాహ్మణ సంక్షేమభవన్ ఆధ్వర్యంలో అన్నమయ్య కీర్తనల గోష్టిగానం శ్రీ వేంకటేశ్వర నాట్యమండలి వారిచే పద్యనాటకంలో శివపార్వతి కల్యాణం ప్రదర్శన జరగాయి. ఈ సందర్భంగా సభా కార్యక్రమంలో నాగమారుతీశర్మ మాట్లాడుతూ సులభశైలిలో ప్రతివారూ పాడుకునే విధంగా అన్నమయ్య కీర్తనలు ఉంటాయన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి అధ్యక్షత వహించిన సభలో బ్రాహ్మణ సంక్షేమ భవన్ అధ్యక్షుడు గిరిప్రసాద్, సెన్సార్‌బోర్డు సభ్యులు టి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ చేసిన సీఎం జగన్

అమరావతి, ఫిబ్రవరి 15:కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి భూమిపూజ చేశారు. ప్రభుత్వ సహకారంతో వైయస్ఆర్ జిల్లా జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లెలో జేఎస్‌డబ్ల్యూ సంస్థ నిర్మిస్తున్న స్టీల్‌ప్లాంట్‌కు

సీఎం వైయస్ జగన్ భూమిపూజ చేశారు. అనంతరం ప్లాంట్ నిర్మాణ నమూనాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఎం వైయస్ జగన్ వెంట జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్, మంత్రులు ఆదిమూలపు సురేష్, అంజాద్ భాషా, గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

కణిక

సాహిత్యం, సామాజిక సేవ, విద్యారంగ వేదిక నిర్వహిస్తున్న

'బుధవారం బాద్షా' పోటీ ఫలితాలు

అడ్మిన్: **రమాదేవి కులకర్ణి** 8008531677



నిర్వహణ: **శ్రీమతి సత్య నీలిమ వలిపే**
ఈ సమూహంలో చేరదలచినవారు 8985613123కి మెసేజ్ చేయవచ్చు.

(ప్రథమ)

ప్రియ ప్రియతమా

నాకై వేచిన నీకు
నా హృదయం అంకితం చేయనా
నీ ఇష్టాలే నా ఇష్టాలుగా
నీ అలకలో బుజ్జగిస్తూ
కొత్త కొత్తగా ఈ లోకాన్నే చూడనా.
జ్ఞాపకాల పొదరిల్లులో
స్వార్థం మరచి నీ ప్రేమ
తలపులతో అణువణువూ
నిండిన నా హృదయములో
నీవు లేని జీవితాన్ని
ఊహించలేనేమో అనేంతగా
నిను చేరాలనే ఆశతో
వేచి వున్నానిలా.
ప్రేమతో ప్రేమగా చెప్పవా
నువ్వే నా ప్రాణమని
ప్రేమతో ప్రేమగ చెప్పవా
నా కోసమే వెచ్చివున్నావని
ప్రేమతో ప్రేమగ చెప్పవా
నీవు లేక నేను లేనని
ప్రేమతో ప్రేమగ చెప్పవా
నీ మనసంతా నేనే అని
నీకై వేచి ఉన్నా.....

–పి.విశాలాక్షి....

(ద్వితీయ)

నీకై నేనొస్తుంటే

ఎందుకో తెలియదు నీవంటే ఇష్టం
నిను చూడకుండా ఉండటం కష్టం
నీకోసమే తపిస్తుంది నా హృదయం
ప్రేమంటే ఇదేనేమో మరి.
అన్నీ మరిచిపోయాను నినుచూసి
నీవే ప్రపంచమని తెలిసి
నన్నునేను మైమరచిపోతా నినుకలిసి
ప్రేమంటే ఇదేనేమో మరి.
ఎందుకో చెలీ ...
కనులు మూసినాతెరచినా నీవే
నా ధ్యాసా శ్వాసా నీవే
నా గుండె చప్పుడు నీవే
ప్రేమంటే ఇదేనేమో మరి.
అందరినీ విడిచి అన్నీ మరచీ
ఇదే ప్రపంచమని యెంచి
బాధ్యతల సైతం విస్మరించి
నా హృదయంలో కట్టానునీకో గుడిని
ప్రేమంటే ఇదేనేమో మరి.
కానీ ప్రియా..
నీవేప్రాణినీ నీవే లోకమని తలిచీ
అందరికీ దూరంగా నీకై నేనొస్తుంటే
కన్నోళ్లు యాదికొచ్చి
నీకన్నా వారే ఎక్కువనిపించింది
వారికి ఋణపడిఉన్నాననిపించింది
ప్రేమంటే ప్రియురాలే కాదని
జన్మనిచ్చిన వారికికూడాపంచాలని
వారే లేకుంటే ఇంతవాళ్ళమయ్యేమా

–మండికారి బాలాజీ

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.